లంక, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.జిల్లా కలెక్టర్ నాగరాణి... 5

నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

జాతీయ రహదారి 65 డైనేజీ సమస్యను పరిష్కరించాలని ధర్నా

➢ మిగతా 3వ పేజీలో..

సూర్యాపేట | బుధవారం | 24-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 150 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు..

- కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు
- 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
- వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
- పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
- బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు
- బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు

న్యూఢిల్లీ,జూలై23(నిజం చెపుతాం న్యూస్)

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్సెరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు.

బడ్జెట్‌లో తెలంగాణపై

వివక్ష..కక్ష

- తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్
- పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా
- తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ
- విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం
- తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం
- పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం
- కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి
- బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్,జూలై23(నిజం చెపుతాం న్యూస్)

కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తామని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్‌ఆర్‌ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారు.

బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు.

అన్నమో రామచంద్ర అంటూ వేడుకుంటున్న గిరిజనులు 3

కేంద్ర బడ్జెట్‌లో ఎపికి ఆదరణ

ప్రధాని మోడీ,నిర్మలకు బాబు కృతజ్ఞతలు

అమరావతి,జూలై23(నిజం చెపుతాం న్యూస్)

కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి నిధులు కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ప్రజల తరఫున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం ఏపీ పునర్నిర్మాణానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్ ను సమర్పించినందుకు కేంద్రాన్ని అభినందించారు. ఏపీ మళ్లీ గాడిలో పడుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ను గట్టెక్కించేలా బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం' అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు.

ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

- సభలో సంతాప సిఎం రేవంత్ సంతాప తీర్మానం
- ఇలాంటి తీర్మానం ప్రవేశ పెట్టాల్సి రావడం బాధాకరం
- కెటిఆర్, పలువురు మంత్రులు తదితరుల సంతాపం

హైదరాబాద్,జూలై23 (నిజం చెపుతాం న్యూస్)

దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు. లాస్య నందిత తండ్రి సాయన్న తనకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు. చాలా సంవత్సరాలు మేం కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వారసత్వాన్ని, బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజాజీవితంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరఫున చిత్తశుద్ధితో పోరాడతారని భావించాం. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు చెప్పారు. ఆ కుటుంబానికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రజల హృదయాల్లో సాయన్న, లాస్య నందిత శాశ్వతంగా నిలిచిపోతారు.

బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పెదవి విరుపు

- కాపీ పేస్ట్ బడ్జెట్ అంటూ విమర్శలు
- కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టబోయారు
- కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గే తదితరుల విమర్శలు

న్యూఢిల్లీ,జూలై23 నిజం చెపుతాం న్యూస్)

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ఇది కుర్చీని కాపాడుకునే బడ్జెట్ అని దుయ్యబట్టారు. ఈబడ్జెట్ తన మిత్రపక్షాలను సంతోషపెట్టేలా ఉందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలను పణంగా పెట్టి.. బడ్జెట్‌లో తమ మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. తన స్నేహితులను సంతోషపెట్టడం కోసమే ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారని.. దీని నుంచి అదానీ, అంబానీ ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఎప్పట్లాగే ఈసారి కూడా సామాన్య భారతీయుడికి ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పారు. ఇదొక కాపీ పేస్ట్ బడ్జెట్ అని.. కాంగ్రెస్ మేనిఫెస్టో, గత బడ్జెట్‌లను కాపీ కొట్టారని ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ తరహాలోనే.. దీనిని ఓ కాపీ పేస్ట్ బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మోదీ ప్రభుత్వ కాపీక్యాట్ బడ్జెట్.. కాంగ్రెస్ న్యాయ అజెండాను కూడా సరిగ్గా కాపీ చేయలేకపోయిందని ఖర్గే వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కూటమి భాగస్వాములను మోసం చేసేందుకు, ఎన్డీఏ మనుగడ సాగిచేందుకు మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో అరకొర డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఇది దేశ ప్రగతికి ఉద్దేశించిన బడ్జెట్ కాదని.. మోదీ ప్రభుత్వాన్ని కాపాడే బడ్జెట్ అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా ఇదొక కాపీక్యాట్ బ్జడెట్ అని పేర్కొన్నారు.

యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

సూర్యాపేట్ జూలై 23 నిజం చెపుతా%శీ% న్యూస్ :::

సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం దశమ వార్షికోత్సవం సందర్భముగా యోగా శిక్షకులు గురువు చాడ పాపిరెడ్డి కి సన్మానం

యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణా కేంద్రం శిక్షకులు,యోగా గురూజీ చాడ పాపిరెడ్డి తెలిపారు.సూర్యాపేట లో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణా కేంద్రం స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా శిక్షణ పొందుతున్న సాధకులు గురువు చాడ పాపిరెడ్డీ నీ ఘనంగా సన్మానించారు.కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ 2006 నుండి 2008 వరకు యోగా నేర్చుకొని 2014 జూలై 23 న సూర్యాపేట లో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణా కేంద్రం స్థాపించి యోగా ద్వారా ఇప్పటి వరకు ఎంతో మందికి ఆరోగ్యపరంగా 10 సంవత్సరాలు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మా సంస్థ ద్వారా యోగా నేర్చుకున్న సాధకులు సుదర్శన్ రెడ్డి సుధాకర్ మమతలు రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో యోగ పోటీలో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొంది సూర్యాపేటను జాతీయస్థాయిలో నిలిపినట్లు తెలిపారు. యోగ శిక్షణ కేంద్రానికి రాలేని వారికి ఆన్లైన్ గూగుల్ మీట్ యాప్ ద్వారా ఇంటి దగ్గర ఉండి యోగా నేర్చుకునే విధంగా శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు యోగ నేర్చుకొని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. కొన్ని వ్యాధులకు మందుల ద్వారా కాకుండా యోగా ద్వారా కూడా నయం చేయవచ్చు అన్నారు. సాధకుల యొక్క సహకారంతో పట్టణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ సంస్థ ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సాధకులు పాల్గొన్నారు.

సద్దుల చెరువు అలుగును ఆక్రమించడంతోనే ఇండ్లు నీట మునుగుతున్నాయ్..

సూర్యాపేట్ జూలై 23 నిజం చెపుతా%శీ% న్యూస్:::

450 మీటర్ల బాక్స్ డ్రైనేజీతో అధిక వరద నివారణకు చర్యలు

ఖాళీ స్థలాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు యజమానులు తక్షణమే శుభ్రం చేసుకోవాలి

ఖాళీ స్థలాలను శుభ్రం చేసుకుంటే మీ భూములు సురక్షితంగా ఉంటాయి ప్రజలకు సమస్యలు ఉండవు

మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో చాలాచోట్ల ఖాళీ స్థలాలు ఉన్నాయని వాటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఖాళీ స్థలాల యజమానులు ముందుకు వచ్చి తమ భూములను శుభ్రం చేసుకోవాలని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. సద్దుల చెరువు నుంచి వచ్చే అలుగును కొందరు ఆక్రమించారని ప్రస్తుతం వారిని ఏమి అనే పరిస్థితి లేదని అన్నారు. అలుగు ఆక్రమించడంతో వరద నీరు ఇండ్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధిక వరద వచ్చినప్పుడు తమ ఇండ్లన్నీ మునుగుతున్నాయని స్థానికులు చెప్పడంతో పరిశీలించడం జరిగిందని ఈ విషయమై ఏం చేస్తే బాగుంటుందోనని అధికారులతో మాట్లాడి దాదాపు 450 మీటర్లు బాక్స్ డ్రైనేజీ కడితే అధిక వరద నుంచి రక్షణ పొందే అవకాశం ఉంటుందన్నారు.

బాక్స్ డ్రైనేజీ పనులు జరిపెందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే వెంచర్లు చేసిన వాళ్లు నాలాను పక్కకు తిప్పడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. సూర్యాపేటలో పరిశీలిస్తే చాలా చోట్ల ఖాళీ స్థలాలు దర్శనమిస్తున్నాయని కంప చెట్లు మొలిచి నీరు నిలిచి దోమలు పెరగడంతో ప్రజలు నానా ఆవస్తలు పడుతున్నారని అన్నారు.

సూర్యాపేట పట్టణ ప్రజలు ఖాళీ స్థలాలకు వియల్టి కట్టుకుంటే మీయొక్క భూమికి హక్కు వస్తుందని అలాగే ఖాళీ స్థలాల్లో చెట్లు తొలగించి శుభ్రం చేసుకుంటే దోమల నుంచి కూడా నివారణ చేసుకోవచ్చన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ను అడగగా ఖాళీ స్థలాలు ఎవరి పేరు పైన ఉన్నాయో సమాచారం లేదని చెప్పారని ఖాళీ స్థలాల యజమానులు వెంటనే మీ స్థలాలను శుభ్రం చేసుకుంటే బాగుంటుందన్నారు. అధికారులకు కొన్ని టెక్నికల్ సమస్యలు ఉన్నాయని ఖాళీ స్థలాలు ఉన్నాయి తప్ప యజమానులు, హద్దులు తమకు తెలియదని చెప్పడంతో నోటీసులు ఇచ్చి చేస్తే వారి భూములు కూడా సురక్షితంగా ఉంటాయని చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో తక్కువ ధరతో పికాస్ట్ కూడా వచ్చాయని కాబట్టి మీ యొక్క భూములకు కాంపౌండ్ వాళ్ళు పెట్టుకుని శుభ్రం చేసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవని ఖాళీ స్థలాల యజమానులు తక్షణమే స్పందించి తమ ప్లాట్లను శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రాఘవపురం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్రషర్ మిల్లును సీజ్ చేయాలి

సూర్యాపేట్ జులై 23 నిజం చెపుతాం న్యూస్ :

కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

– సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ మోతే మండల కమిటీ.

మోతే మండలం రఘవపురం గ్రామ శివారులో రైతుల పంటపోలాలనూ నాశనం చేస్తు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్రషర్ మిల్లును సీజ్ చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మోతే ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న క్రమంలో అక్కడికి వచ్చిన కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.లిఖ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య, మండల నాయకులు చెరుకు ఎల్లయ్య లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేయడం వలన పక్కన ఉన్న పంట పొలాల్లో కంకర పడి రైతుల పంటలు నాశనం అవుతున్నాయని అన్నారం. అదే విధంగా సాయత్రం 4 గంటల నుండే బ్లాస్టింగ్ చేయడం వలన పక్కన రైతులు భయభ్రాంతులకు గురై పొలాలు వదిలి ఇంటికి వెళ్ళాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ విషయంపై క్రషర్ మిల్లు యాజమాన్యాన్ని అడిగితే రైతులను బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇదే విషయం పై కొంతమంది ప్రజావాణి లో ఫిర్యాదు చేస్తే విచారణకు వచ్చిన అధికారులు రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా క్రషర్ మిల్లు యాజమాన్యానికి మద్దతుగా ప్రెస్ మీట్ పెట్టడం ఎంత సరియైనదో చెప్పాలని ప్రశ్నించారు.తక్షణమే క్రషర్ మిల్లు పై విచారణ జరిపించి,దానిని సీజ్ చేసి,రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నిమ్మరబోయిన గణేష్, అల్లాసు వెంకన్న, వడకల మహేష్,డొనేటి మాల్సూర్, మండవ మహేష్, పొల్దాసు వీరేశ్, నిమ్మారబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్య జనని ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శిక్షణ

కోదాడ, జూలై 23 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడలో ఆర్య జనని ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు కాశీనాథం ఫంక్షన్ హాల్ లో మంగళవారం శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,శిశువు గర్భంలో ఉన్నప్పుడు తల్లి మంచి పోషకాహారం తీసుకున్నప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా మంచి గ్రంథాలు, మంచి పుస్తకాల పట్టణం వల్ల శిశువు ఆరోగ్యంతో మంచి తెలివితేటలతో జన్మిస్తారని తెలిపారు .గర్భిణీ స్త్రీలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. సంకల్ప ఆసుపత్రి డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు జీవనశైలి విధానం ఒత్తిడిని తగ్గించుకునే ప్రక్రియలు జ్ఞానం ఎక్సర్సైజులు దినచర్య ప్రణాళిక ఆహారపు నియమాల గురించి ఆమె ప్రసంగించారు .సంకల్ప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రవికుమార్, ఆర్యవైశ్య మహిళా కిడ్స్ పబ్బా గీతా దేవి టీమ్స్ ఆధ్వర్యంలో 600 మంది గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .అనంతరం దాతలను ట్రస్ట్ వారు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ట్రస్ట్ వారు గర్భిణీ స్త్రీలకు డ్రై ఫ్రూట్స్ తో తయారుచేసిన కిట్లను అందరికీ పంపిణీ చేశారు. సుమారు 400 మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. కోదాడ మండల ఆశా వర్కర్లు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ కమిషనర్ రమాదేవి,ముఖ్య అతిథులు మత్ స్వామి వినిశ్చలానంద మహారాజ్, ఆర్య జనని ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి అనుపమ, శశిధర్ రెడ్డి ,డాక్టర్ జ్యోతిర్మయి ,సంకల్ప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ వర్మ, ఆగేరు శారద, బొడ్ల భాగ్యలక్ష్మి, కన్యాకుమారి, లావణ్య, ఆర్య సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా

తెలంగాణా పై కేంద్రం వివక్ష – ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారు

తెలంగాణా కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 23(నిజం చెపుతాం)

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీ నిధులు కేటాయించలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణా పై దయ చూపలేదన్నారు.తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రంతో కొట్లాడి తెలంగాణాకు నిధులు తేవాలని కోరారు. లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీలు అసలు ఏమి పట్టించుకుంటున్నారు తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.

8 ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే.. బడ్జెట్ లో తెలంగాణకు బిజెపి ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ గుండు సున్నా -

టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం జులై 23(నిజంచెపుతాం):కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నీళ్లు, నిధులు,నియామకాల విషయంలో అన్యాయాలపై తెలంగాణ సమాజం పోరాడిందని.తెలంగాణ ఏర్పడిన తర్వాత దురదృష్టవశాత్తు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తెలంగాణకు నీళ్లు, నిధులు,ప్రాజెక్టుల కేటాయింపులలో తీరని అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు బట్టు జగన్ యాదవ్. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి సహాయం చేసి ఆదుకోవాల్సిన కేంద్రం తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారని విమర్శించారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపిస్తే,ప్రజలకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ గుండు సున్నేనా ..? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చి,మిగతా రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సమంజసం కాదన్నారు.

మరీ ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల బడ్జెట్లో తీవ్ర వివక్ష కనిపించిందన్నారు.దేశమంటే కొన్ని రాష్ట్రాల అభివృద్ధి మాత్రమే కాదని,అన్ని రాష్ట్రాలు అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని మర్చిపోవద్దని సూచించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేకంగా రూపాయి కూడా కేటాయించకపోవడం విడ్డూరమన్నారు.ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు ఏ మొహం పెట్టుకొని సమాధానం చెబుతారని ప్రశ్నించారు.తెలంగాణ పట్ల మోడీ ప్రభుత్వ వివక్ష ఎంత ఉందో ప్రజలు ఈ సందర్భంగా గమనించాలని సూచించారు. బిజెపి ఎంపీలను ప్రజలు నిలదీయాలని సూచించారు.

తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా,కొత్త రైల్వే లైన్లు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,ఊసే లేదన్నారు.తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అంటే.. స్వశక్తితోనేనని పేర్కొన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ,ఇతర సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తూ,అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్న తెలంగాణను చూసి మోడీ ప్రభుత్వానికి కంటగింపుగా మారిందని జగన్ యాదవ్ విమర్శించారు.

లయన్స్ ఐ హాస్పిటల్ లో పేషెంట్స్ కి ఉచిత వైద్యం-డాక్టర్ రాజు

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 23(నిజం చెపుతాం). ఈరోజు, లయన్ డాక్టర్ రాజు గారు మిర్యాలగూడలోని లయన్స్ ఐ హాస్పిటల్‌లో 15 మంది పేషెంట్లకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సేవలు అధిక పేదరికం లేదా వైద్య సదుపాయాల కొరత కారణంగా చికిత్స పొందడంలో ఇబ్బంది పడుతున్న వారికి ఎంతో సహాయపడతాయి. లయన్స్ ఐ హాస్పిటల్ వైద్య సేవలను సమాజంలోని అవసరమైనవారికి అందించడంలో ఎంతో గొప్ప పాత్ర పోషిస్తుంది. లయన్ డాక్టర్ రాజు గారు చేస్తున్న సేవలు మరెంతో మందికి జీవన శైలి మెరుగుపర్చడంలో సహాయపడతాయని మేము ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమం ద్వారా వారు పలువురికి ఆరోగ్య సంరక్షణ అందించి, వారి జీవితాలను మరింత ఆరోగ్యవంతంగా, సుఖకరంగా మార్చడంలో విజయవంతం అయ్యారు.

తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?

మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్

అడవిదేవులపల్లి:జూలై 23(నిజం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ప్రాంతం పై వివక్ష చూపించడం పట్ల మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఆయన పత్రికలకు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. మూసి రివర్ డెవలప్మెంట్ కొరకు నిధులు అడిగితే అవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో ఎక్కడ కూడా తెలంగాణ పదం ఉపయోగించకుండా వివక్షతకు దారి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకి లక్షల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తే మా రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు ఏం పాపం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష చూపటం ఆందోళన కలిగించే విషయమని మా ప్రభుత్వం ఎంతసేపు కేంద్రంతో సన్నిహితంగా ఉండాలని చూస్తున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తో మేము స్నేహంగా ఉండాలని చూస్తున్న ఆయన మా తెలంగాణ రాష్ట్రాన్ని దూరం పెట్టడం మా రాష్ట్రాన్ని అవమానపరిచినట్లుగా భావిస్తున్నామని మా నిరసన వ్యక్తం చేస్తామని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంతో సఖ్యతగా ఉండాలని చూసినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు రుణమాఫీ దేశానికే అదర్శం

నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి

సంస్థాన్ నారాయణపురం జులై 23 (నిజం చెపుతాం):కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శమని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి అన్నారు.రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ఆదేశాల మేరకు రైతులకు 2 రెండు లక్షల రుణమాఫీకి సీఎం శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిగా నిలిచిపోయారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత 1 ఒక లక్ష రుణాలను మాఫీ చేసిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు.రైతు శ్రేయస్సుయే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని ధీమా వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,కృతజ్ఞతలు తెలిపారు.

నేను నా మిర్యాలగూడ లో భాగంగాప్లాస్టిక్ రహిత మిర్యాలగూడ నే మన లక్ష్యం -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 23 (నిజం చెపుతాం)

ఆగస్టు ఫస్ట్ నుంచి మిర్యాలగూడలో ప్లాస్టిక్ కవర్లను నిషేధం చేస్తూ నిర్ణయం తీసుకున్నాము. ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు కలుగుతాయి. ప్లాస్టిక్ కవర్లు భూమిలో విచ్ఛిన్నం కాకుండా ఉండటం వలన మట్టి నాణ్యత తగ్గిపోతుంది. ఇవి జంతువులు తిన్నపుడు, వాటికి ఆరోగ్య సమస్యలు వస్తాయి. వాటిని కాల్చినపుడు, వాయువుల వలన వాయు కాలుష్యం కలుగుతుంది.

వాటి కారణంగా మానవ ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి చాలా హానికరమవుతుంది. అందువలన, వ్యాపారస్తులు తమ దగ్గర ఉన్న ప్లాస్టిక్ కవర్లను తొలగించాలి మరియు కొత్త వాటిని ఆర్డర్ పెట్టకూడదు. ఈ నిర్ణయానికి ప్రజలు మరియు వ్యాపారస్తులు సహకరించాలని మిమ్ములను కోరుతున్నాను.

మా 119 నియోజకవర్గం ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఎవరికైనా ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. మిర్యాలగూడను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరుతున్నాను. ఫస్ట్ తారీకు నుంచి 15 తారీకు వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మిర్యాలగూడను ప్లాస్టిక్ రహితంగా చేయాలని నా లక్ష్యం.

మీరు అందరూ ఈ కార్యక్రమానికి సహకరిస్తారని ఆశిస్తున్నాను. అని

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

పెన్ పహాడ్ జూలై 23 నిజం చెప్తాం:

ఉద్యోగులకు బదిలీలు సహజమని పెన్ పహాడ్ డిప్యూటీ తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే బదిలీపై వెళ్లిన వారిని మంగళవారం సన్మానించి మాట్లాడారు ఉద్యోగులు ఎక్కడ పని చేసిన ప్రజల మన్ననలు పొందాలన్నారు విధుల్లో సమయపాలన ముఖ్యమని ప్రతి ఒక్కరూ విధులపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. పెన్ పహాడ్ తాసిల్దారుగా పనిచేసిన మందడి మహేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ అయ్యారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్య బదిలీపై హుజూర్నగర్ సీనియర్ అసిస్టెంట్ గా వెళ్ళినారు, చెన్న కృష్ణారెడ్డి కోదాడ సివిల్ సప్లై ఆర్ ఐ గా బదిలీ అయినారు, వీరిని పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో సర్వేర్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్లు పుష్ప, నజీర్, అజీర్, సునీత, రికార్డ్ అసిస్టెంట్ సైదులు, సైదమ్మ, సైదులు ,సైదులు, అటెండర్లు యేసు, కురవయ్య ,శేఖర్, పిచ్చమ్మ, చైన్ మెన్ గురువయ్య, పాల్గొన్నారు. నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్గా రంజిత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గా రాధా, ఆర్ ఐ అజీజ్ నిషా నూతనముగా రానున్నారు...

గత ప్రభుత్వ తప్పిదాల వల్లనే భూ సమస్యలు..

ఆత్మహత్యాయత్నాలతో సమస్యలకు పరిష్కారం రాదులిలిలిలి

సూర్యాపేట్ జూలై 23 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

పటేల్, పట్వారి వ్యవస్థ ఉంటే భూ సమస్యలు ఉండేవి కాదు

బాధితుల పక్షాన ఎప్పుడూ అండగా నేను నిలబడతా

విలేకరుల సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు

గత ప్రభుత్వాలు అవలంభించిన విధానాలు తప్పిదాల వల్లనే నేడు అనేకమంది రైతులు సామాన్య ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్ హౌస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన రైతు మేడం ముత్తయ్య కు వారసత్వంగా వచ్చిన భూమిని ఇతరులు కబ్జా చేయడం బాధాకరమన్నారు. రైతుకు వచ్చిన భూ సమస్య విషయంలో అప్పటి రెవెన్యూ అధికారులదే పూర్తి తప్పిదమన్నారు. బాధితుల నుంచి వివరాలు తెలుసుకునేందుకు తాను ఈరోజు గ్రామానికి వెళ్లానని వారితో మాట్లాడానని చెప్పారు. ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని గత పాలకులు అధికారులు ఎన్నో పొరపాట్లు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు పట్టాదారులను కాదని అనర్హులకు పట్టాలు చేశారని అన్నారు. ధరణిని పూర్తి ప్రక్షాళన చేయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. గతంలో పటేల్ పట్వారి వ్యవస్థ గ్రామాల్లో ఉన్నప్పుడు ఈలాంటి భూ సమస్యలు లేవని ఆ వ్యవస్థ రద్దు కావడంతో దానికి తోడు ధరణి రావడంతో అనేక భూ సమస్యలు పెరిగాయన్నారు. ఆత్మహత్యాయత్నాలు సమస్యలకు పరిష్కారాలు కావన్నారు. అన్యాయం ఎక్కడ ఉంటే అక్కడ నేనుంటానని సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బాధితుల పక్షాన తాను ఎల్లప్పుడూ అండగా నిలబడుత అన్నారు.

బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట జులై 23 నిజం చెపుతా%శీ% న్యూస్ :::

పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ విమర్శించారు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు.

అన్నమో రామచంద్ర అంటూ వేడుకుంటున్న గిరిజనులు



ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మా బ్రతుకులు ఇంతేనా.....లి

మా బ్రతుకులు మార్చేవారు ఎవరూ లేరు అంటున్న గిరిజన తండావాసులు

సంస్థాన్ నారాయణపురం,ఐదు దోనాల తండా,జులై 23 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంలోని ఐదు దోనాల తండా ఒక ప్రత్యేక చరిత్ర కలిగిన తండా.ఎత్తైన కొండల మధ్య పారే సెలయేరుల మధ్య పచ్చని పంటలతో కళకళలాడుతూ గిరిజన తండా పార్లమెంట్ వ్యవస్థ ఏర్పడిన నుండి ప్రజా ప్రతినిధులు ఎన్నికల వాగ్దానాల కోసం వాళ్ళ ఓట్లను వినియోగించుకోవడమే తప్ప వాళ్లకు ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదు.వారి యొక్క జీవన విధానం కేవలం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుంది.వారికి ప్రపంచ నాగరికత తెలియదు అటువంటి గిరిజన వాసాలకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగినట్లయితే రోడ్డు సౌకర్యాలు లేవు మరియు గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి దాదాపు 25 కిలోమీటర్ల దూరం వెళ్లవలసిందే హాస్పిటల్ కానీ రేషన్ షాప్ కానీ ఏవి వాళ్లకు ఉండవు.వారి యొక్క జీవన విధానం చాలా గడ్డుకాలంగా గడుస్తుంది అక్కడ పండించేటువంటి రైతులు పత్తి వరి జొన్న వాటిపై ఆధారపడి జీవిస్తున్నారు.ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన వారి యొక్క తలరాతను మార్చలేదు ఇప్పటికైనా దయచేసి వారి యొక్క జీవితాలను ప్రభుత్వం గుర్తించి అసైన్మెంట్ భూములను పట్టా చేయవలసిందిగా గిరిజన ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు ఫోన్లకు దూరంగా ఉండాలి-మారం శ్రీనివాస్

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 23(నిజం చెపుతాం). విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేయునది ఫోనులు చూడటం, అవసరం లేకున్నా గంటల తరబడి ఫోన్లు మాట్లాడటం అవసరం లేకున్నా టైం వేస్ట్ చేసుకోవడం చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ నీ భవిష్యత్తు కోసం మీ తల్లిదండ్రుల మనసు బాధ పెట్టకుండా నీ బాగు కొరకు నీ కోసం ఇవన్నీ బందు పెట్టండి. మీ జీవితం ఒక్క సెకండ్, ఒకరోజు, ఒక నెల, సంవత్సరం ఎంత విలువైనదో తెలుసుకొని మీరు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల కోసం మరియు నూతన వ్యాపారాలు తెలుసుకోని పెట్టుకోవడం, ప్రతిరోజు మీ పనిలో భాగంగా కావచ్చు అందుకే మీ విజయం కోసం ప్రతిక్షణం కష్టపడండి కష్టపడతారని తెలియజేస్తున్నాను..?? మీ మారం శ్రీనివాస్..

పేద ప్రజలకు మీ వైద్య సేవలు అందించండి... కలిసి మిర్యాలగూడను అభివృద్ధి చేసుకుందాం -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి జులై 23 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో ఐఎంఏ మిర్యాలగూడ వారు నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ డాక్టర్స్ సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ శ్రీ,, బత్తుల లక్ష్మారెడ్డి . మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో విష జ్వరాలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పై డాక్టర్స్ యొక్క బాధ్యత అధికంగా ఉంది.. కావున అనారోగ్యంతో వచ్చిన పేసెంట్ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సామాజిక బాధ్యతతో వారికి సమహకరించాలని ప్రతిఒక్క డాక్టర్ నీ కోరడం జరుగుతుంది .. అలాగే టెస్ట్ లు అవసరమైన వరకు తప్ప అధికంగా రాసి ప్రజలకు ఆర్థిక భారాన్ని పెంచకూడదు అని అన్నారు.. ఆరోగ్య కరమైన మిర్యాలగూడ నీ తీర్చి దిద్దాలి అంటే మీ సహాయ సహకారాలు మాకు చాలా అవసరం కావున గ్రామీణ ప్రాంతాలలో మీ అందరి తరుపున ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మీ సేవలను అందించడంతో పాటు.. విష జ్వరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కోరారు... . ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ ఓ గారు, ఐఎంఏ మిర్యాలగూడ అధ్యక్షులు, డాక్టర్స్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న ఆటో డ్రైవర్ కు ఆర్థిక సహాయం చేసిన ఆటో డ్రైవర్స్ యూనియన్

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 23(నిజం చెపుతాం).

మిర్యాలగూడ నియోజకవర్గం శెట్టిపాలెం గ్రామం ఆటో డ్రైవర్ పగడాల ఎల్లయ్య గారు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీ బస్సు మహాలక్ష్మి పథకం అమలైనప్పటి నుంచి ఆటోలు నడవక ఆటో డ్రైవర్ల కుటుంబాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయమై ఎల్లయ్య గారు బాగా మనస్తాపం చెంది అనారోగ్యానికి గురై నారు వారిని వారి కుటుంబ సభ్యులు నిమ్స్ హాస్పటల్ లో చేర్పించారు శెట్టిపాలెం ఆటో యూనియన్ వారు నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి ఎల్లయ్య గారి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి ఎల్లయ్య గారికి తమ వంతు బాధ్యతగా తమ తోటి ఆటో డ్రైవర్ కి ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచినారు అట్టి ఆర్థిక సహాయాన్ని వారి శ్రీమతి గారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంలో ఉపాధ్యక్షులు అయ్యూబ్ గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఈ ఫ్రీ బస్సు మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ఇంతే అమల్లో ఉంచితే ఆటో డ్రైవర్లు తమ యొక్క ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని ఫ్రీ బస్సు మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు నష్టపోతున్నారని మరియు చాలామంది మనస్థాపానికి గురై చనిపోయారు మరియు ఆత్మహత్యలు చేసుకున్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 మంది ఆటో డ్రైవర్లు ఆత్మ బలిదానాలు చేసుకున్నారు కాబట్టి ప్రభుత్వం తమ సమస్యలపై వెంటనే దృష్టి సారించి నెలకు 15 వేల రూపాయల నష్టపరిహార భృతి కింద ఆటో డ్రైవర్లకు అందించాలని మరియు సంవత్సరానికి 12000 ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టో హామీల వాగ్దానం చేసినటువంటి హామీని మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు హామీని అమలు చేయాలని ఈనెల 24న మొదలయ్యే బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సమస్యలపై కచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావించి బిల్లుని ప్రవేశపెట్టాలని చెప్పి వారు ఈ సందర్భంగా కోరడం జరిగింది మరియు తెలంగాణ ఆటోమోటా ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య గారి పిలుపుమేరకుఈనెల 25న తలపెట్టినటువంటి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి భారీగా తరలివచ్చి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు మరియు ఫ్రీ బస్ మహాలక్ష్మి పథకం అమలైనప్పటి నుంచి నేటి వరకు గడ్డు పరిస్థితుల్లో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లు తమ తోటి ఆటో డ్రైవర్ కి ఆపదలో ఆర్థిక సాయం అందించి ఆదుకోవడం హర్షనీయమని కోరారు మరియు ఆర్థిక సహాయాన్ని అందించినటువంటి ఆటో డ్రైవర్ల అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు గొట్ట వెంకన్న వల్లపు దాసి అనిల్ మట్టయ్య రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి జులై 23(నిజం చెపుతాం)

ఈ రోజు సాయంత్రం సాయిలెంట్ కంపెనీ యందు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ గారు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం, కార్మికుల సమస్యలను ఉద్దేశించి ప్రాముఖ్యతనిచ్చి, కార్మికుల సంక్షేమం కోసం సంఘం తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ కార్యదర్శి రవీ కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో కార్మికుల హక్కులను రక్షించడం మరియు వారికి న్యాయసమానత కల్పించడం కోసం సంఘం నిరంతరం శ్రమిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో నాగేంద్ర, నాగయ్య, లింగయ్య, మరియ్య తదితర ముఖ్య కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. కార్మిక నాయకులు సంఘం పాత్ర మరియు కార్మికుల సంక్షేమం కోసం చేసిన కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా, సంఘం సభ్యులు మరియు కార్యకర్తలు కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం కలిసి పనిచేయడానికి కట్టుబడినట్లు తెలిపారు. ఈ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు కార్మికుల ఉత్సాహాన్ని పెంచాయి మరియు వారి హక్కులను కాపాడడానికి సంఘం యత్నాలు మరింత బలంగా నిలిచాయని పేర్కొన్నారు.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్డే సెలబ్రేషన్స్ ఆహ్వానం

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 23 (నిజం చెపుతాం)

రేపు అనగా 24-07-2024 (బుధవారం) నాడు ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు.. రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు %ఉ% బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్రీ. కే. టి రామారావు 48 వ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారి ఆధ్వర్యములో కేక్ కటింగ్ కార్యక్రమం కలదులి.

కావున బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు, కేటీఆర్ గారి అభిమానులు సకాలములో రెడ్డి కాలనీ, బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ కి రాగలరు అని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుంచి ఆహ్వానించబడింది.

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి ఐదు వేల పెన్షన్ ఇవ్వాలి

చౌగానీ సీతారాములు జిల్లా ప్రధాన కార్యదర్శి

మిర్యాలగూడ ప్రతినిధి జులై 23 (నిజం చెపుతాం)

కల్లగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలోఇచ్చిన హామీలు అమలు చేయాలని, గీత కార్మికులకు 50 ఏళ్లు నిండిన ప్రతి కల్లుగీత కార్మికుడికి ఎలాంటి షరతులు లేకుండా చేయూత పథకం ద్వారా ఐదు వేల రూపాయలు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మిర్యాలగూడ మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మయ్య అధ్యక్షతన మిర్యాలగూడలోని యూటీఎఫ్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడవ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని వాటితో పాటు కల్లుగీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుందన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులతో భూములకు ధరలు పెరగడంతో తాటి ఈత చెట్లను నరికి వేస్తున్నారని, రోజు రోజుకు వనాలు తరిగిపోతున్నాయన్నారు. లిక్కర్ బెల్టు షాపుల వలన కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని చెప్పారు. 1991 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కల్లుగీత పారిశ్రామిక ఆర్థిక సంస్థ ఏర్పాటు అయిందన్నారు. గీత కార్మికులకు రుణాలు ఇవ్వడం మేరా తాటి ఉత్పత్తుల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం దీని ద్వారా గీతా కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యంమన్నారు. కానీ సరైన బడ్జెట్ లేనందున ఆ లక్ష్యం నెరవేరడం లేదని, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో ఆధునీకరణ చేయాలన్నారు. వృత్తిలో ఉపాధి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, వృత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదానికి గురై చనిపోయిన కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు పది లక్షల ఎక్స్గ్రేషియా నెల రోజులు లోపు ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు నిబంధన ఎత్తివేయాలని, బెల్టు షాపులను పూర్తిగా నిషేధించాలన్నారు. కల్లులోని పోషకాలను ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి జాజుల అంజయ్య మండల నాయకులు లింగయ్య, బోడ వెంకన్న, పురుషోత్తం, నరహరి, లక్ష్మయ్య, మదర్, లక్ష్మయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి 65 డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ధర్నా

మిర్యాలగూడ ప్రతినిధి జులై 23 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ డివిజన్ దామచర్ల మండలంలో మంగళవారం దామరచర్ల మండల సిఐటియు కార్యదర్శి బి.దయానంద్ ఆధ్వర్యంలో అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారి 65 వద్ద రోడ్డు డ్రైనేజీ సమస్యలపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిలిఇటీవల కురిసిన వర్షాలకు భారీ ఎత్తున మట్టి కొట్టుకొని వచ్చి దామచర్ల ప్రధాన సెంటర్లో జాతీయ రహదారిపై మేట పెట్టిందని దీనివలన అనేకమంది స్థానిక ప్రజలతో పాటుగా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతూ జారీ కింద పడి ప్రమాదాల జరుగుతున్నాయని ఎన్ హెచ్ ఏ అధికారులకి, ప్రభుత్వ ఉన్నతాధికారులకు అలాగే ప్రజాపాలకు అనేక సార్లు వినతి పత్రాల ద్వారా సమస్యలను తెలియజేసిన నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారులినల్లగొండ జిల్లాకే తలమానికమైన దామచర్ల మండలంలో అనేక ప్రముఖ పేరున్న పరిశ్రమలైన ఇండియా సిమెంట్ కర్మాగారం, యాదాద్రి పవర్ ప్లాంట్ ఉన్నా అభివృద్ధిలో మాత్రం శూన్యమని తెలియజేస్తున్నారులిఈ మధ్యకాలంలో వై టి పి ఎస్ పరిశ్రమ పరిసర ప్రాంత గ్రామాల అభివృద్ధి పనులకు 100 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆ నిధులు ఎటు పక్కదారి పట్టాయోనని స్థానికులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారులిఈ సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించకపోతే ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ప్రజా ఉద్యమాలకు దిగుతామని సిపిఎం పార్టీకి చెందిన సిఐటియు దామచర్ల మండల కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులిఇట్టి కార్యక్రమంలో దామరచర్ల మండల సిపిఎం కార్యకర్తలతో పాటుగా బి ఎల్ అర్ అభిమానులు స్థానిక గ్రామ ప్రజలుపెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగిందిలి

కన్న తల్లిదండ్రులను మోసం చేసిన ప్రధానోపాధ్యాయురాలు.

స్కూల్ కి వచ్చే పిల్లలకు మోసం తో కూడిన విద్య నే నేర్పుతుందా.

తుర్కపల్లి, జులై 23(నిజం చెపుతాం) :

కన్నా కూతురే తల్లిదండ్రులని మోసం చేసిన హృదయ విధారకమైన సంఘటన హైదరాబాద్ కు చెందిన పత్తి మల్లయ్య శివమ్మ వృద్ధ దంపతులు లకు వాసలామర్రి గ్రామంలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న తమ కుమార్తె పత్తి బాలమణి మోసం చేసిన ఘటన చోటుచేసుకుంది.ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన పత్తి మల్లయ్య శివమ్మ వృద్ధ దంపతులు మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కని పెంచిన కన్నా కూతుర్ని చదివించినా అనంతరం ఉపాధ్యాయురాలుగా వాసాలమర్రిలో వీధిలు నిర్వహిస్తుంది. రెండు సంవత్సరాల క్రితం మేము మా కూతురితో కలిసి తిరుపతికి వెళుతున్న సమయంలో మా దగ్గర దాచుకున్న 30 తులాల బంగారాన్ని ఆమె లాఖరులో దాచిపెట్టి తిరుపతికి వెళ్ళాము, తిరిగి వచ్చిన తరువాత తమ బంగారం తమకు ఇవ్వమని అడుగుతే ఇవ్వకుండా కన్న తల్లిదండ్రులైన మమ్మల్ని నానా బాధలకు గురి చేస్తుందని అన్నారు.కన్న తల్లిదండ్రులను మోసం చేసిన ఆమె స్కూల్ కి వచ్చే పిల్లలకు మోసం తో కూడిన విద్య నే నేర్పుతుందా అని అన్నారు.బంగారం ఇవ్వమని అడిగినచో మాకు ఇవ్వకుండా బాధలు పెట్టడంతో మేము మా కూతురుపై తేదీ: 18-6-2024 రోజున మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాము. పోలీస్ స్టేషన్లో నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు కనీ పెంచిన కూతురే మోసం చేయడంతో మేము దిక్కు తోచని స్థితిలో ఉన్నామని నేను రైల్వేలో చిన్నపాటి ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యాను ఆ వచ్చే పెన్షన్ బతుకుతున్నాము. నా కూతురు నాకు బంగారం ఇవ్వకుండా బాధలకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని నలుగురు పెద్దల సమక్షంలో అడిగినా కూడా ఆమె మా బంగారం మాకు ఇవ్వడం లేదు ఉన్నత అధికారులు మా వృద్ధ దంపతుల గోడును విని మా కూతురి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.మాకు ఇలాంటి కూతురు పుట్టిందని బాధపడుతున్నామని,ఇలాంటి బాధ వేరే వాళ్లకు రావద్దని ఆ దేవుని కోరుకుంటున్నామని మనోవేదనతో ఆవేదనను వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు .

గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

ఆలేరు జులై 23 (నిజం చెపుతాం)

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఖండించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రతి గడప వద్దకు వెళ్లి నిత్యవసర సరుకులు పంచడం,యాదగిరిగుట్ట పైకి ఆటోలను అనుమతించడం మరియు ఆలేరు అండర్ పాస్ పనులు జరగడం,ఏకకాలంలో రైతులకు రుణమాఫీ జరగడాన్ని చూసి ఓర్వలేక తన ఉనికి ఎక్కడ కోల్పోతుందోననీ స్థానిక ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటనీ,పదేళ్లలో జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంటే చూసి మతిస్థిమితం కోల్పోయారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి,తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి,సింగిల్ విండో డైరెక్టర్ కట్టగుమ్మల సాగర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్,ఎగ్గిడి శ్రీశైలం,ఎమ్మెస్ విజయ్ కుమార్,వల్లెపు ఉప్పలయ్య,పోరల్ల సతీష్,మల్లెల శ్రీకాంత్,అంగిడి ఆంజనేయులు,దడిగె అనిల్,చిన్నం రాజు,భార్గవ్,రామస్వామి,జహంగీర్ ,విక్రమ్, శ్రావణ్ ,బీజన భాస్కర్, మెరుగు శ్రీధర్,రాపోలు ప్రకాష్,రామస్వామి,కొన్నే మల్లేష్,అఖిల్,కిరణ్,మార్క్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఎక్స్ పో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ...

మోటకొండూరు: జూలై 23(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో ఎక్స్ పో వాల్ పోస్టర్ ను ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు బీమిడి మాధవరెడ్డి, మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్సై ఎస్ పాండు,ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు లోడే చంద్రశేఖర్ తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో అండ్ వీడియో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26, 27, 28వ తేదీల్లో ఎల్బీనగర్ లోని కే.బి.ఆర్ కన్వెన్షన్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫోటోగ్రఫీలో నూతన ఆవిష్కరణలను అదేవిధంగా వాటి వాడకాన్ని ఎక్స్పో ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అప్పల రెడ్డి, జిల్లా ఫోటోగ్రాఫర్స్ ప్రధాన కార్యదర్శి రెడ్డిగాడి రాము,మండల ప్రధాన కార్యదర్శి మానెగల్ల విక్రమ్ ముదిరాజ్, ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు భూమండ్ల శివ కుమార్, బొజ్జ శంకర్,వడ్డెబోయిన శ్రీనివాస్,మానేగళ్ళ శశి, ఆడెపు సూర్య కుమార్, మామిడాల చింటూ, మాటూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ టోల్గేట్ వే బ్రిడ్జి పై కేసు నమోదు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 23(నిజం చెపుతాం)

బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న కాంటాలో అవకతవకలు జరుగుతున్నాయని తెలంగాణ స్టేట్ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా మెట్రాలజీ అధికారి వెంకటేశ్వర్లు కాంటాను తనిఖీ చేసి అవకతవకలు జరుగుతున్నాయని గుర్తించి కేసు నమోదు చేసినట్లు అధికారి తెలిపారు. తదుపరి పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఈ కాంటాలో సుమారు నాలుగు టన్నుల మేరకు ఎక్కువగా చూపిస్తూ లారీ యజమానులను తీవ్రంగా నష్టపరిచిందని ఆవేదన చెందారు. ఇటీవల నిబంధనల ప్రకారం ఇసుక రీచ్ ల నుండి లారీల లోడుతో వెళ్తున్న ఓ 12 లారీలను శుక్రవారం బీబీనగర్ టోల్గేట్ వద్ద అధికారులు తనిఖీలు నిర్వహించి ఈ కాంటాపై తూకం వేయగా..ఈ కాంటాలో అవకతవకలూ ఉన్నాయి ఈ కాంటాలో తూకం వద్దు అంటూ డ్రైవర్లు యజమానులు అధికారులతో మొరపెట్టుకున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తిస్తే డ్రైవర్లను యజమానులపై కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తూ.. అదే కాంటాపై తూకం వేసి లారీలపై కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ కాంటాపై గతంలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని మొరపెట్టుకున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తనిఖీలలో భాగంగా అదే కాంటాపై తూకం వేయడంతో లారీ యజమానులు అధిక పెనాల్టీలు చెల్లించి తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇకనైనా అధికారులు లారీ యజమానులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ అడ్డా కాసుల మహేష్ గౌడ్,సంతోష్ యాదవ్, ముక్కర్ల స్వామి రమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 23(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలో వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయం ముందు 35 వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ రామంజుల్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూలై 0వ తేది నుండి 20వ తేది వరకు పట్టణంలోని 35 వార్డులలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలనిన్నారు. అర్బన్ కాలనీలోని డ్రైనేజీ సిసి రోడ్లు నీటి సమస్యలను పరిష్కరించాలని ఇందోర్ స్టేడియంలో పిచ్చి మొక్కలను తొలగించి గేటు ఏర్పాటు చేయాలని బంజారాహిల్స్ లో సిసి రోడ్లు లైట్లు వెయ్యాలని హనుమాన్ వాడలో పెద్ద మోరి దగ్గర కల్వర్టు నిర్మాణం చేయాలని అన్నారు.ఎల్లమ్మ గుడి వద్ద హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. పట్టణంలో ఉన్న కోతులు కుక్కల బెడదను నివారించాలని అన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇండ్ల సమస్యలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,సిపిఎం పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య,వల్దాస్ అంజయ్య,వనం రాజు, కల్లూరి నాగమణి, ఎనబోయిన లింగం, అప్పల రాములు, పల్లెపాటి జయమ్మ, రియాజ్,తరుణ్,జావేద్, భూలక్ష్మి,లలిత పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజ సమస్యలు పరిష్కరించాలి

సిపిఎంఆలేరు మండల కార్యదర్శి దూ పటి వెంకటేష్ డిమాండ్

ఆలేరు జులై 23 (నిజం చెపుతాం)

గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు పెద్ద ఎత్తున పేరుకపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శర్భనపురం, తూర్పుగూడెం, గోలనుకొండగ్రామాలలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలను సందర్శించి,గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించడమైనది,గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ధ్యం పడకవేసింది,మురుగు కాలువ లలో చెత్త,చెదారం పేరుకుపోయి దోమలు,ఈగలకు ఆవసాలుగా మురికి కాలువలు నిండిపోయినాయని,ప్రజల ఆరోగ్యం గాలికి వదిలిన ప్రత్యేక అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలలో పారిశుద్ధ్యం, మురికి కాలువల నిర్మాణం ,అలాగే గ్రామాలలో అంతర్గత రహదారుల్లో గుంతలు పూడ్చి నీరు నిలువ లేకుండా చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో రోజురోజుకు కోతుల,కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షకాలంతో దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని,గ్రామాలలో తరచుగా గడ్డి మందు,దోమల నివారణ మందు పిచికారి చేయాలని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,కారే రాజు,బుగ్గ ఎర్రయ్య,నరేందర్,లక్ష్మి,చంద్ర కళ,సంగి రాజు,అందే అంజయ్య,యాదమ్మ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగారం పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

మునుగోడు జులై 23(నిజం చెపుతాం): మునుగోడు మండలం సింగారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలకు పైగా పనిచేసి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు ధనభార్గవి, ఉపాధ్యాయులు కృపమ్మ, రవీందర్ రెడ్డి, నాగేశ్వరరావు, విజయభాస్కర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయుడు నరేందర్ ల ఆధ్వర్యంలో గ్రామస్థులు, విద్యార్థులు మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేశారు. ఈ విద్యా సంవత్సరం నుండే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులను ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోక శ్రీలత, గుంటుక సతమ్మ, గ్రామస్థులు కుంభం చెన్నారెడ్డి, పోగుల ప్రకాష్, జిల్ల వెంకన్న, ఉప్పునూతల చిన వెంకన్న, ఇండ్ల నాగరాజు, పిట్టల రఘు, గజ్జెల నరేందర్, జంగం చంద్రశేఖర్, రావుల నర్సింహ, సరికొండ సైదులు, ఉప్పునూతల లింగస్వామి, ఉప్పునూతల నగేష్, దస్తగిరి, యంపల్ల వెంకన్న, అంగన్వాడీ టీచర్ యశోద, మహిబు, ఆశ వర్కర్ సుగుణ, గ్రామపంచాయతీ సిబ్బంది...

దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు ఆరుబయట, ఇంటిపైన నిద్రించవద్దు

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలి

గ్రామాల్లో యువత రాత్రిళ్ళు గస్తీ నిర్వహించాలి

అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొవాలి

సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

మోటకొండూరు మండల ఎస్.ఐ పాండు

మోటకొండూరు: జూలై 23(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో మోటకొండూర్ మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్.ఐ పాండు మోటకొండూరు మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దొంగతనాలు ఎక్కువగా ఒంటరిగా ఉన్న నివాస ఇండ్లలో జరుగుతున్నాయి కాబట్టి ఇండ్లలో ఒంటరిగా నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని అలాగే విలువైన ఆభరణాలు ధరించి ఆరుబయట గాని ఇంటి పైన గాని నిద్రించవద్దు అన్నారు. ప్రజలంతా తమ విలువైన వస్తువులను జాగ్రత్తపరుచుకోవాలని సూచించారు అలాగే గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు నిఘా విషయంలో ఒక సీసీ కెమెరా 10 మంది పోలీసులతో సమానమని అని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతలు ముందుకు రావాలన్నారు సీసీ కెమెరాలు ఇప్పటికే ఉన్న గ్రామాల్లో దాతలు సీసీ కెమెరాలు లేని గ్రామాలకు సహకరించాలని ఈ సహకారంతో మండలంలో సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామన్నారు, అలాగే గ్రామాల్లో ప్రజలు యువత తమ వంతు బాధ్యతగా రాత్రి వేళలో తమ విధుల్లో గస్తీ నిర్వహించాలని రాత్రి వేళలో తమ గల్లీలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పోలీసు వారు ఏర్పాటు చేసిన మండల అధికారిక వాట్సాప్ గ్రూపులలో వీడియోల రూపంలో సమాచారం అందిస్తూ మాకు సహకరించాలని అన్నారు.

ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన బిజెపి కార్యకర్తలు

మునుగోడు జులై 23 (నిజం చెబుతాం): మునుగోడు మండలంలోని బిజెపి ఓ బిసి మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మునుగోడు మండల ఎం ఆర్ ఓకి వినతి పత్రం బిజెపి ఓ బిసి మోర్చా మండల అధ్యక్షులు బైకాని లింగస్వామి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య మాట్లాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ బిసి డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధు సూధన్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు మెగుదాల లింగస్వామి గౌడ్,అక్కెనపల్లి సతీష్,మండల పార్టీ ఉపాధ్యక్షులు చోలేటి బ్రహ్మ చారి,కర్నాటి లింగయ్య,మేరెడ్డి వెంకట్ రెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి స్వామి,సీనియర్ నాయకులు పంతంగి గోపాల్, దాం విష్ణు,నరేందర్,దేశిడి వెంకన్న.ఈద రాము,రాజభాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి జులై 23(నిజం చెపుతాం). తీజ్ పండుగ వేడుకలు దామరచర్ల మండలం పెద్ద తండాలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, సిద్ధు యువ సేన ఆధ్వర్యంలో గిరిజన ఆడపడుచులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఎల్ ఆర్, తీజ్ పండుగ సాంప్రదాయాల మహత్యాన్ని, మహిళల సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గిరిజన ఆడపడుచులకు అందిస్తున్న సహాయానికి మరియు వారి అభివృద్ధికి సిద్ధు యువసేన చేస్తున్న కృషిని అభినందించారు. స్థానిక నేతలు, సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు ఈ వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు సామాజిక స్పృహను పెంపొందించి, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలవని బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

నాగేంద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మజ్దూర్ సంగ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి జులై 23(నిజం చెపుతాం). నల్గొండ జిల్లా మిర్యాలగూడలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమం చాలా ఉత్సాహభరితంగా సాగింది. మిర్యాలగూడలోని నాగేంద్ర ఆటో యూనియన్ ప్రాంగణంలో బి ఎం ఎస్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆటో కార్మికులకు యూనియన్ సభ్యత్వం ఐడి కార్డ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో ఆటో ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణా బి టి ఎం ఎం ఉపాధ్యక్షులు ఎండి. హబీబ్ గారు పాల్గొన్నారు. అలాగే, బి ఎం ఎస్ నాయకులు మందడి మధుసూదన్ రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు భీమ్లా నాయక్ గారు మరియు ఇతర బి ఎం ఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆటో కార్మికుల్లో పెద్ద ఎత్తున ఉత్సాహాన్ని, సమైక్యతను పెంపొందించింది.

మోటకొండూరు మండల కేంద్రములో ఘనంగా ఎంపీ చామలా కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 23(నిజం చెపుతాం)

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు

మంగళవారం రోజుమోటకొండూరు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గిరాబోయిన మల్కయ్య,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనంతుల ఎల్లా రెడ్డి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేగు చంద్రశేఖర్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు భువనగిరి ఎల్లయ్య,యూత్ జిల్లా నాయకులు జంపాలా నాగచందర్,కాంబోజు నాగరాజు,భూమండ్ల బంగారి,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్,సినియర్ నాయకులు బీరకాయల యదగిరి,గాజుల వెంకటేష్ గౌడ్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంబోజు పరశు రాములు,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బల్ద రాజు,వంగ శివ కుమార్,కొత్తపేట మహేష్, కొరటికంటి మహేష్,మేడికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దశరథ రెడ్డి,సీసా రాములు, భూమండ శ్రీశైలం, కట్కూరి రఘు,రేగు ఇస్తారి కాంబొజు రమేష్,గడ్డం మహేష్ పాల్గొన్నారు.

మునుగోడు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో దశదినకర్మ

మునుగోడు జులై 23 (నిజం చెబుతాం): మునుగోడు మండలంలోని లక్ష్మీదేవి గూడానికి చెందిన 11వ వార్డు మాజీ సభ్యులు పాలకూరి అశోక్ గౌడ్ తండ్రి పాలకూరి యాదయ్య గౌడ్ దశదినకర్మ మునుగోడు లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాలిదశ ఉద్యమ నాయకులు మేడి అశోక్, బక్క భాస్కర్, కొంపెల్లి నరసింహ, కొంపెల్లి వెంకన్న, పందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

గ్రామీణ కళాకారులకు యాదాద్రి దేవాలయంలో జరిగే ఉత్సవాలకు అనుమతించాలి

చెక్క వెంకటేష్ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 23(నిజం చెపుతాం)

గ్రామీణ కళాకారులు కళావృత్తులపై ఆధారపడిన నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి విస్తృత సమితి సభ్యుల సమావేశం భువనగిరిలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో భుషపాక నరసింహ గారి అధ్యక్షతన జరిగింది. తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ ప్రసంగిస్తూ యాదాద్రి దేవాలయంలో ప్రతిరోజు సాంస్కృతిక కలా రూపాలలో జిల్లాలోని పలు గ్రామాలలో యుండ బడిన కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ గారు కోలాట బృందాలు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు వివిధ వాణిజ్య బ్యాంకులలో కళాకారులకు ఉపాధి రుణాలు ఇవ్వాలని అర్హులైన కళాకారులకు 5వేల రూపాయలు పెన్షన్స్ మంజూరు చేయాలని ఇంటి నివేశన స్థలాలు కొత్త ఇండ్లు మంజూరు చెయ్యాలి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి నిరుపేద కళాకారులకు రుణాలు ఇవ్వాలనిచెక్క వెంకటేష్ కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ప్రజానాట్య మండలి నాయకులు పోతు ప్రవీణ్ పిట్టల శంకర్ కట్ల యాదగిరి రాజప్పసోమ నరసయ్య రాములు చౌదరి జోగి స్వామి సరిత భాగ్యమ్మ నరసమ్మ అండాలు మహేంద్ర ఉమా కిష్టమ్మ వసంత తదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు

మాడుగుల పల్లి మండలం జులై 23 (నిజం చెప్తా)

మాడుగుల పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయంతో మాడుగులపల్లి గ్రామానికి చెందిన బాధితులకు 75 000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న మరియు ఆరూరి నరేష్ కోడూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

మా భూములని రక్షించాలి

. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు బాధిత రైతుల వినతి

సంస్థాన్ నారాయణపురం:జులై 23 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం సాగు భూముల్లో పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయకుండా మీరే రక్షించాలని కోరుతూ మంగళవారం బాధిత రైతులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్లో సుమారుగా 130 మంది రైతులను భూములను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.రెవెన్యూ మఅధికారులు మాత్రం కేవలం 15 మంది మాత్రమే కబ్జాలో ఉన్నట్టు తప్పుడు రిపోర్టులు ఇచ్చినట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.70 ఏళ్లుగా ఇదే భూములను నమ్ముకుని జీవిస్తున్న మా భూముల్లో పోలీసు శిక్షణ శిబిరం ఏర్పాటయితే తీవ్ర నష్టం వాటిల్లుతుందని సాంబశివరావు ముందు ఆవేదన వెళ్లిపోచుకున్నారు.పోలీసు శిక్షణ శిబిరాన్ని మరోచోటికి మార్పించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పోలీసు శిక్షణ శిబిరాన్ని మరోచోటకు మార్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు బచ్చనగోని గాలయ్య,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,సహాయ కార్యదర్శి సిలివేరు అంజయ్య,బాధిత రైతులు సిలువేరు వీరేశం,సిలువేరు అంజయ్య,మెగావత్ నరసింహ,బానోతు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

పుట్టపాకలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

సంస్థాన్ నారాయణపురం జులై 23 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక అమరవీరుల 25 వ వర్ధంతి సందర్భంగా,పుట్టపాకలో ఎస్ఎఫ్ఐ –డివైఎఫ్ఐ,మర్రి నర్సిరెడ్డి స్మారక ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరం ను రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకుడు బొంతల చంద్రారెడ్డి,ఎంఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత నర్సిరెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు పుల్లారావు డాక్టర్ కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. పుట్టపాక లో ప్రతి సంవత్సరము రక్తదాన శిబిరాలు,వినాయక ఉచిత విగ్రహాల పంపిణీ,స్కూల్ పిల్లలకి పుస్తకాల పంపిణీ, ఆగస్టు15 సందర్భంగా స్కూల్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం,మహిళలకు ముగ్గుల పోటీలు వంటి అనేక స్వచ్ఛంధ సేవలు చేస్తున్న ఎంఎన్ఆర్ ట్రస్ట్ ను ఈ సందర్భంగా కొనియాడారు.ఈ వైద్య శిబిరంలో యశోద హాస్పిటల్స్ కు చెందిన డాక్టర్లు గుండెకు, గైనిక్,ఆర్థోపెడిక్,జనరల్ ఫిజిషియన,కంటికి సంబంధించిన సేవలను అందించారు.ఈ శిబిరంలో 265 మంది పుట్టపాక ప్రజలు వివిధ రకాల సేవలను వినియోగించుకున్నారు.ఈ వైద్య శిబిరంలో,సిఐటియు సి జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి,రైతు సంఘం సీనియర్ నాయకుడు సుర్కంటి శ్రీనివాసరెడ్డి,గ్రామ పెద్దలు దొంతగాని పెద్దులు,సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్ రెడ్డి, ఎంఎన్ఆర్ ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి,నాయకులు ఐతరాజు గాలయ్య,వర్కాల చంద్రశేఖర్,దొంతగాని అమరేందర్, నడికుడి నరసింహ,కొత్త శ్రీకాంత్,పిట్ట రామచంద్రం, వంగూరి సాయి కిరణ్,శివసెట్టి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన తంగళ్ళపల్లి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 23(నిజం చెపుతాం)

జిల్లా కేంద్రంలోని స్థానిక భువనగిరి పట్టణంలో 2017 సంవత్సరం నుండి ప్రభుత్వం మంజూరు చేసిన అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒక ప్రైవేట్ భవనంలో కోన సాగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో తల్లిదండ్రులు లేని పిల్లలకు, అనాథ, డ్రాప్ అవుట్, స్కూల్ మధ్యలో మానేసిన విద్యార్థులకు ప్రతి జిల్లాలో సెమీ హర్బన్ పాఠశాలనుఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యా బోధనతో పాటు హాస్టల్ వసతులు కల్పిస్తున్నారు. ప్రతి పాఠశాలలో వంద మంది విద్యార్థులకు విద్యా బోధన అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. అయితే ఇటీవల భువనగిరి సెమీ హర్బన్ పాఠశాలలో మౌలిక వసతులపై ఫిర్యాదులు చేయడం జరిగింది.ఈ సందర్భంగా తంగేళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించి 40 రోజులు పైగా గడిచిన విద్యార్థులకు కోడి గుడ్డు పెట్టడం లేదని, విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదని,ప్లే గ్రౌండ్, లేకపోవడం,విద్యార్థులకు చిన్న చిన్న గదులలో, విద్యా బోధన,అందులోనే హాస్టల్ కొనసాగడంతో, విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు విద్యార్థులకు,మేను ప్రకారం భోజనం అందే విధంగా చూడాలని, విద్యార్థులకు అనువైన పాఠశాలలో మౌలిక వసతులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.వర్షాకాలంలో సిజనల్ వ్యాధులు సోకకుండా దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల నాయకుడు కడారి వెంకటేష్,వినోద్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలు ఇంట్లో తాళాలు పగలగొట్టి చొత్తు చోరీ-మిర్యాలగూడ రూరల్ పోలీస్

మిర్యాలగూడ ప్రతినిధి జులై 23 (నిజం చెపుతాం)

పిర్యాదిదారుడు అగు ఛేపూరి రవీంద్ర తండ్రి జానకీరాములు, వ: 39 సం.లు, కులం: వడ్ల, వృత్తి: వ్యాపారం గ్రామం అవంతిపురం గ్రామం, మిర్యాలగూడ మండలం. తేదీ 22-07-2024 రోజున మధ్యాహ్నం సమయంలో తన కూతురుని హైదరాబాదులోని కాలేజీలో దింపడానికి వెళ్లగా, అతని భార్య చేపూరి అశ్విని మరియు అతని కుమారుడు మణికంఠలు తమ ఇంటికి మరియు రైస్ మిల్ కు తాళం వేసి మిర్యాలగూడలోని వారికి గల మణికంఠ ఫ్యామిలీ దాబా వద్దకు వెళ్ళి, తిరిగి రాత్రి 10.30 గంటలకు వారు ఇద్దరు తిరిగి ఇంటికి రాగా వారి ఇంటి తాళం పగలగొట్టి ఉన్నదానిని గమనించి, వారు ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టబడి ఉండి, ఇంటి లోపలి సామాన్లు చిందర వందరగా పడిఉండడాన్ని గమనించి బీరువా లోపల చూడగా బీరువా లాకర్ లోపల గల రూ.1,00,000/- మరియు 4 తులాల బంగారు ఆభరణాలు మరియు 10 తులాల వెండి కనపడలేదు, ఎవరో గుర్తు తెలియని దొంగలు పిర్యాదిదారుని ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి పిర్యాదిదారుని ఇంటిలోకి తాళం పగలగొట్టి వెళ్ళి దొంగతనం చేసినారు. వాటి విలువ సుమారు రూ:1,81,000/- వరకు ఉంటుంది. కాబట్టి పిర్యాదిదారుడు పోలీసు స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు పరిచి పరిశోదన ప్రారంభించనైనది అని ఎస్ఐ మిర్యాలగూడ రూరల్ తెలిపారు

నిర్మలమైన బడ్జెట్...!

కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి సముచిత స్థానం

ఫలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కృషి

మోడీజీ 3.0 బడ్జెట్ లో నిరుపేదలు, రైతులు, పారిశ్రామికరంగం, మహిళాభ్యున్నతికి పెద్ద పీట

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ నిర్మలంగా ఉంది

పార్వతీపురం నియోజకవర్గం టిడిపి పొలిటికల్ మేనేజర్ వంగల దాలి నాయుడు

పార్వతీపురం జూలై 23, (నిజం చెపుతాం ప్రతినిధి) : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ నిర్మలంగా ఉందని పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పొలిటికల్ మేనేజర్ వంగల దాలి నాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీజీ 3.0 బడ్జెట్ నిరుపేదలు, రైతులు, పారిశ్రామిక రంగం, మహిళాభ్యున్నతికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి సముచిత స్థానం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల కృషి ఫలించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన చట్టంలో ఉన్న హామీల అమలు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్లు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు తదితర వరాలు ఆంధ్ర రాష్ట్రాభి వృద్ధికి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీ పూర్తిగా తొలగింపు క్యాన్సర్ రోగులకు పూర్తి ఊరటం ఇస్తుందన్నారు. మొబైల్ పరికరాలపై, బంగారం, వెండి ధరలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు వల్ల ధరలు తగ్గుముఖం పడతాయన్నారు. మెడికల్ ఉత్పత్తులపై రేట్లు తగ్గింపు సంతోష దాయకమన్నారు భూముల రిజిస్ట్రీ, రైతుల రిజిస్ట్రీ కార్యక్రమం ఆరు కోట్ల మంది రైతుల భూముల డీజిటలైజేషన్, వ్యవసాయ రంగానికి డిజిటల్ టెక్నాలజీ అనుసంధానం చేయటం, వ్యవసాయ రంగంలో స్టార్టప్స్ కు ప్రోత్సాహం, కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయి క్లస్టర్ అభివృద్ధి అందుబాటులోకి తేవడం, నూనె గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సహాయం చేయటం, వ్యవసాయ పరిశోధన రంగానికి ప్రాధాన్యత ఇవ్వటం, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1.5 లక్షల కోట్లు కేటాయించడం, నాబార్డ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులకు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముద్ర రుణాలు రూ. 10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంపు నిరుద్యోగులకు జీవితాన్ని ఇస్తుందన్నారు. విశాఖ చెన్నై కారిడార్ లో కొప్పర్తికి నిధులు మంజూరు అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించడం ఆనందదాయకమన్నారు. సాధ్యమైనంత త్వరగా పోలవరాన్ని పూర్తిచేసేలా హామీ ఇవ్వడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సామాన్యులకు వివిధ వస్తువుల ధరలను అందుబాటులోకి వచ్చేలా బడ్జెట్లో ప్రభావితం చేసే విధానాలను ప్రకటించడం నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రతిభకు తార్కాణం అన్నారు. 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించడం పారిశ్రామి అభివృద్ధికి ఊతం ఇవ్వడమే అవుతుందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలపై పన్ను తగ్గింపు ద్వారా పర్యావరణానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ బడ్జెట్ దేశ, రాష్ట్ర ప్రజలకు మేలు కలిగించేదిలా ఉందన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యుత్తమ నేత్ర వైద్య సేవలు

నేత్ర వైద్య చికిత్సలు వినియోగించుకొని కంటి చూపును కాపాడుకోండి..... ఆసుపత్రి ఆర్. ఎమ్. ఓ డాక్టర్ శ్యామల

పార్వతీపురం జూల్కై 23, (నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్రం లో ఇటీవల జరిగిన ఆరోగ్య సురక్ష మరియు కంటి వెలుగు కార్య క్రమం లో బాగంగా గ్రామాలలో గతంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంలలో నేత్ర పరీక్షలు చేసి కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) గుర్తించిన వారికి మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగంలో రోజూ వారి నేత్ర పరీక్షలలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రి లో శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నేత్ర వైద్య నిపుణులు డా వెంకటేష్ నిర్వహిస్తున్నట్లు మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు పూర్తి అయి ఇంటికి వెళుతున్న రోగులకు ఆసుపత్రి నేత్ర వైద్య నిపణురాలు మరియు ఆర్. ఎమ్. ఓ డాక్టర్ శ్యామల పలు సూచనలు,జాగ్రతలు వివరించారు.జిల్లా ఆసుపత్రిలో మా లాంటి పేదలకు కంటిరెప్పలు చూపును తెప్పించే బాధ్యత గా తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థకు రోగులు ధన్యవాదాలు తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా ను. మాజీమంత్రి శ్రీరంగనాధరాజు.

పోడూరు జులై 23,నిజం న్యూస్ ప్రతినిధి. కార్యకర్తలకు పూర్తిగా అండగా ఉంటానని మాజీమంత్రి, జిల్లా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం పోడూరు ఆచంట,మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు పూర్తి అండగా ఉంటానని తెలిపారు. ప్రజల కండగా ఉండి వారి సమస్యలపై పోరాటం జరిపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం అన్నారు.ఈ కార్యక్రమానికి పోడూరు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు,ఆచంట, పోడూరు మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.పోడూరు ఆచంట మండల కన్వీనర్ పిల్లి నాగన్న,జక్కం శెట్టి చంటి,సుంకర సీతారాం, గుబ్బల ఉషాబ్రహ్మం, పోతుమూడి రామచంద్రరావు, చెట్టి బత్తుల సువర్ణ రాజు, లక్ష్మీ చంద్రిక,చిట్టి గుళ్ల పూర్ణిమ, రామన వీర్రాజు, జక్కం శెట్టి శ్రీరాములు,గణేశుల శాసవేణి, కోట సరోజిని తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎం.ఎచ్.పి.ఎస్. సభ్యత్వలినమోదు, సేవల పై నాయకులకు రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ దిశా నిర్దేశం.

ఆదోని జూలై 23 (నిజం చెబుతాం) మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారుఖ్ షుబ్లీ ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి అయిన నూర్ అహ్మద్ తన కార్యాలయంలో ఎంఎచ్ పిఎస్ ఆదోని అధ్యక్షులు హసన్, ఉపాధ్యక్షలు ఆబిద్, లీగల్ అడ్వైజర్ చాంద్ బాషా లకు సభ్యత్వ నమోదు ఇస్తూ మైనారిటీల సమస్యల పరిష్కారానికి, కులమతాలకతీతంగా సామాన్య ప్రజలకు ఎంఎచ్ పిఎస్ సేవలు అందించే విషయమై దిశానిర్దేశం చేయటం జరిగినది. నాయకులకు సభ్యత్వ నమోదు పుస్తకాలు ఇవ్వటం జరిగినది. మరో పక్క ఐదేళ్ల పాటు ప్రజలకు ముఖం చాటేస్తూ పరదాల చాటున పర్యటనలు చేసిన మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన రెడ్డి నేడు ప్రజాస్వామ్యం గురించి బీద అరుపులు అరవటం హాస్యాస్పదం. ప్రతిపక్షంలో ఉంటూ పోలీసు అధికారులను దబాయిస్తున్న జగన్ రెడ్డిని చూస్తుంటే అధికారంలో ఉన్న ఐదేళ్ల పాలనలో పోలీసులను తమ అక్రమాలకు మద్ధతు పలకాలని ఎంతగా వేదించి ఉంటాడో, ఇతర శాఖల అధికారులను ఏ స్థాయిలో రాచిరంపాన పెట్టాడో తెలుస్తోంది. గొడ్డలి, కోడికత్తి ఆరోపణల చరిత్ర కలిగిన వైయస్ ఆర్ సిపి పార్టి నాయకుల చేతిలో కర్రలుగల ప్రకార్డులు ఉన్నా కూడా ప్రమాదమేనని పోలీసులు భావించి అసెంబ్లీలో అవాంఛనీయ సంఘటనలు అరికట్టేందుకు వాటిని లాక్కుని ఉండవచ్చు. ఈ విషయం పై జగన్ రెడ్డి నిప్పు తొక్కిన పిల్లి వలే చిందులేయటం ఒక వింత. ఇతర రాష్ట్రాల సమస్యల పై నోరు మెదపని జగన్ రెడ్డి నేడు తన కోసం ఇతర రాష్ట్రాల పార్టీల నాయకులు మాట్లాడాలని కోరటం అయనలో గల నియంతృత్వ ధోరణికి నిదర్శనం ఇప్పటికైనా మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి తన ఒంటెద్దు పోకడలు మాని ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి.చేశారు. నాయకులు వసీమ్ సాహెబ్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరిన ఎంఎల్ఏ పార్థసారథి

ఆదోని జూలై 23 (నిజం చెబుతాం)

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీటి కొళాయి పథకం పూర్తి స్థాయిలో అమలుకు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో శుద్ధమైన త్రాగునీటి సరఫరా కొరకు 77 కోట్లు నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి మంగళవారం శాసనసభ సమావేశాల విరామ సమయంలో ఆయన్ను కలిసి నియోజకవర్గ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వాటి అమలుకు నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు జె జెఎం సంబంధించిన టెండర్లను పిలవాల్సిన నివేదికను సమర్పించారు. అసెంబ్లీ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి అధికంగా ఉందని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి కొళాయి పథకాన్ని అమలు చేయలేక పోయారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మండల పరిధిలోని సుమారు 25 గ్రామాల్లో ఇంటింటి కొళాయి పథకం ప్రారంభానికి నోచుకోలేదని, ఆ గ్రామాల్లో నీటి సరఫరా కోసం రూ 77 కోట్ల రూపాయల అంచనాలను గత ప్రభుత్వం లో అధికారులు తయారు చేసినప్పటికి అప్పటి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు నీటినిఅందించలేకపోయారని. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నీళ్లు అందించేందుకు కృషి చేయాలని అలాగే.పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గల గ్రామీణ రోడ్ల ఏర్పాటు, మరమ్మతులకు రూ 13 కోట్లు మంజూరు చేయాలని మండల పరిధిలోని గ్రామ పంచాయతీ రోడ్ల ఏర్పాటుకు వాటి ఆవశ్యకతను వివరించామని వాటితో పాటు మండలంలో నీటి సరఫరా కొరకు 250 బోర్ వెల్స్ వేయించుట గురించి కూడా ప్రస్తావించారు. అలాగే మండల పరిధిలోని బసాపురం గ్రామంలో ఉన్న జగనన్న కాలనీలో సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మాణం కొరకు రూ రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు దానికి మంత్రి పవన్ కళ్యాణ్అందుకుసానుకూలంగా స్పందించినట్లు తెలిపారు

లంక, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.జిల్లా కలెక్టర్ నాగరాణి...

పోడూరు జులై 23,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం కోడేరు వద్ద గోదావరి ఉధృతిని , ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా అధికారులకు మంగళవారం జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు.ప్రజలు అప్రమత్తం ఉండాలని సూచించారు.మంగళవారం నాయకులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మనకు వర్షాలు లేకపోయినా, ఎగువన కురుస్తున్న వర్షాలు మనకు వరద రూపంలో ప్రమాదం వచ్చే అవకాశాలు ఉన్నాయని. యధాస్థితికి వచ్చేవరకు లంక, లోతట్టు గ్రామాల వాసులు పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని జిల్లా కలెక్టరు కోరారు. పునరావాస కేంద్రానికి వచ్చిన ఏ ఒక్కరూ ఇబ్బందులకు కలగకుండా వారికి వసతి ఏర్పాటుతోపాటు అల్పాహారం, టీ, భోజన సౌకర్యం, వైద్య సహాయం అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పుకార్లు వదంతులు నమ్మవద్దని, అధికారులు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోని లంకవాసులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరదలు రేపు తగ్గే అవకాశం ఉందని, అంటు వ్యాధులు ప్రబలకుండా, వైద్య సేవలు, శానిటేషన్ పై దృష్టి పెట్టాలని అధికారులకు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఫ్లడ్ ప్రత్యేక అధికారి బి.పిచ్చయ్య, తహాశీల్దారు ఐ.పి.శెట్టి, యంపిడివో పి.నరసింహా ప్రసాదు, మండలంలోని వివిధ శాఖలు అధికారులు, వైద్యాధికారులు, వివిధ శాఖలు సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల వద్ద శుభ్రం

పార్వతీపురం, జూలై 23(నిజం చెపుతాం ప్రతినిధి)

పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వాటర్ ట్యాంకుల చుట్టుప్రక్కల మంగళవారం శుభ్రం చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్య పక్షోత్సవాలలో భాగంగా 5,6,15,16,23,24 వార్డుల్లో ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

గ్యాంగ్ వర్క్స్ వార్డుల పరిధిలో ఉన్న మున్సిపల్ ఆఫీస్ వెనుకవైపు, జగన్నాధపురం, కొత్తవలస, బెలగాం వాటర్ ట్యాంకుల చుట్టు ప్రక్కల ప్రదేశాలను శుభ్రం చేయడం, పూడిక తీత పనులు, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ తదితర పనులు ఇందులో భాగంగా చేపట్టామని ఆయన వివరించారు. స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిఇ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ రామారావు, మేస్త్రీలు గోపాల్,సాయి, శానిటేషన్ సెక్రెటరీ అచ్చుత్ పాల్గొన్నారు.

విశ్వనరుడికి వినమ్రశ్రద్ధాంజలి..

నేడు విశ్వనరుడు జాషువా వర్ధంతి

వినుకొండ జూలై 23 (నిజం చెపుతాం) ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా (సెప్టెంబర్ 28, 1895 – జూలై 24, 1971) సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించినందు వలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువా ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. జాషువా 1895 సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించారు. తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారు. తండ్రి యాదవులు,తల్లి మాదిగ,తండ్రి పాస్టర్ గా పనిచేసేవాడు. ఈ ఒక్క విషయం చాలు, మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కోడానికి. బాల్యం వినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగింది. చదువుకోడానికి బడిలో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు, తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే జాషువా ఊరుకొనేవాడు కాదు, తిరగబడేవాడు అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసుకున్నాడు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పనిచేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పనిచేసాడు. ఒకసారి వినుకొండలో జరిగిన ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదివాడు. తక్కువ కులం వాడిని సభలోకి ఎందుకు రానిచ్చారంటూ కొందరు ఆయనను అవమానించారు. ఆయనకు జరిగిన అవమానాలకు ఇది ఒక మచ్చు మాత్రమే. అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, క్రైస్తవుడై ఉండి, హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను నిరసించారు. ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964లో ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో సభ్యత్వం లభించింది. 1971 జూలై 24న గుంటూరులో గుర్రం జాషువా మరణించాడు. జాషువా తన జీవితకాలంలో ఎన్నో బిరుదులు, పురస్కారాలు అందుకున్నాడు. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి జాషువా కాలికి గండపెండేరం తొడిగి ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను అన్నాడు. అది తనకు లభించిన అత్యున్నత పురస్కారంగా జాషువా భావించాడు. ఎన్నో బిరుదులు, సత్కారాలు అందుకున్నాడాయన. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ, నవయుగ కవిచక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడు. 1964లో క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం 1964లో ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా నియమితుడయ్యాడు. 1970లో ఆంధ్ర విశ్వవిద్యాలయము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది.

1970లో భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది. విశ్వనరుడు జాషువా వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం 8 గంటలకు నివాళులు అర్పించుటకు వినుకొండ పట్టణంలో ప్రజలు, యువకులు, కవులు, ప్రజా పౌర సంఘ నాయకులు హాజరుకావాలని అఖిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీచందోలు నాగవాణి తెలియజేశారు.

అభినవ దుర్యోధనుడు కట్టెంపూడి జయప్రకాష్ పార్థివదేహానికి నివాళులు

వినుకొండ రూరల్ జూలై 23 (నిజం చెపుతాం) వినుకొండ పట్టణానికి చెందిన కళాకారుడు అభినవ దుర్యోధనుడు కట్టెంపూడి జయప్రకాష్ ఇక లేరు సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. వినుకొండ పట్టణ నివాసి కట్టెంపూడి జయప్రకాష్ (71) పరమపదించారు. ఈయన డిగ్రీ వరకు చదువుకొని వినుకొండ సీనియర్ న్యాయవాది అల్లు శివరామయ్య వద్ద ప్లీడర్ గుమస్తాగా చాలా కాలం వినుకొండ సివిల్ జడ్జి కోర్టులో పని చేశారు. ప్లీడర్ గుమస్తాగా పనిచేస్తూనే వీరు సాహిత్య రంగంపై మిక్కిలి మక్కువతో చిన్న చిన్న నాటికలు రచించడం ఆ నాటికలకు దర్శకత్వం వహించడం వీరి కళాభిరుచి. నటనలో ప్రావీణ్యం పెంపొందింపజేసుకుని వినుకొండ పరిసర ప్రాంతాల్లో అభినవ దుర్యోధన అనే హాస్య ఏకపాత్రాభినయాన్ని ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి అనేక మందిని తను హాస్య చతురతతో రంజింప ఆనందింపజేశారు. అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ అభిమానాన్ని సొంతం చేసుకున్నారు. ఇటీవల కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన ప్రముఖ భాగవతార్ వీరగంధం సుబ్బారావు తో సాన్నిహిత్యం కలిగి ఉన్నారు. ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు రచయిత ఆత్రేయ గార్లతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతూ సంబంధాలను కొనసాగించేవారు. వీరి అకాల మరణానికి పట్టణానికి చెందిన కళాకారులు, సాహితీ వ్యక్తులు, బంధుమిత్రులు కట్టెంపూడి జయప్రకాష్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సీనియర్ దర్శకులు కట్టెంపూడి జయప్రకాష్ పార్థివదేహానికి వినుకొండ ఏరియా డాన్స్ డైరెక్టర్ అసోసియేషన్ గుర్రం జాషువా కళానికేతన్ సభ్యులు అధ్యక్షులు డైరెక్టర్ అమృతపుడి సాల్మన్ రాజు, మాజీ అధ్యక్షులు పి ఐ కుమార్, ట్రెజరీ మల్లవరపు కోటేశ్వరరావు, డైరెక్టర్ కోటి ఢిల్లీ సభ్యులు పెద్దింటి కోటేశ్వరరావు డైరెక్టర్ మంద వెంకట్రావు పౌరాణికం కత్తి జాన్ వినుకొండ కాంపౌండ్ కట్టెంపూడి నాగేశ్వరరావు నివాళులర్పించారు.

కేంద్ర బడ్జెట్ తో రైటంగానికి ఒరిగింది ఏమీ లేదు

కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి ప్రతినిధి జులై 23 నిజం చెపుతాం

పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం లేదని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఏడాది పాటు ఆందోళన చేసిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీల ప్రస్తావన ఈ బడ్జెట్ లో లేకపోవడం దేశంలో ఉన్న రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆరోపించారు.వ్యవసాయ రంగానికి నిధులుపెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధులు కేటాయింపు సరిగా లేదన్నారు. బడా కార్పొరేట్ శక్తులకు ఈ బడ్జెట్ లో రాయితీలు కల్పించారని ఆరోపించారు.రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర గురించి ప్రస్తావన లేదన్నారు.

పెట్టుబడిదారుల స్వర్గధామంగా దేశంలో నరేంద్ర మోడీ విధానాలు

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద ప్రజల బడ్జెట్ కానే కాదు

రాష్ట్ర ప్రభుత్వం ఈ సమయంలో ప్రత్యేక హోదా కోసం పోరాడాలి

విశాఖ ఉక్కును ప్రైవేటీకరించబోమని కేంద్రం చెప్పడం లేదు

వినుకొండ జూలై 23 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ఈ సమయంలో ప్రత్యేక హోదా కోసం పోరాడాలని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయం జరగలేదని, నూటికి 80 శాతం గా ఉన్న పేద ప్రజల బడ్జెట్ కాదని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు ఏమాత్రం పనికి వచ్చే బడ్జెట్ కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం నాడు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ రోజు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రాష్ట్రంలోని పేద ప్రజలకు, కార్మికులకు, కష్టజీవులకు మధ్యతరగతి వేతన జీవులకు ఏమాత్రం ఆనందం కలిగించే విషయం బడ్జెట్ లో లేదని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి చేసిన పది లక్షల కోట్ల రూపాయల అప్పులకు సంవత్సరానికి 50 వేల కోట్లు వడ్డీ కిందే కట్టవలసి వస్తుందని ఆ వడ్డీ మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తే బాగుండేదని అన్నారు. విభజన హామీల చట్ట ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధుల లేమి కొంత వూరట కలిగించినా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రత్యేక ప్యాకేజీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని సంతృప్తి పరచాలని ప్రయత్నం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన విశాఖ ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించకపోవడం అనుమానించవలసిన పరిస్థితి ఉందని అన్నారు. ఈనాటికీ నరేంద్ర మోడీ, అమిత్షాలు గాని విశాఖ ఉక్కును ప్రైవేటీకరించబోమని చెప్పడం లేదని అమరావతికి 15 వేల కోట్లు కేటాయించడం కొంత హర్షించదగిన విషయమే అయినప్పటికీ విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు స్పష్టంగా పేర్కొనలేదని ఆయన విమర్శించారు. నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని రాష్ట్ర అభివృద్ధికి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు కేంద్రం రాష్ట్రానికి తగిన నిధులు కేటాయించలేదని, పెట్టుబడిదారుల స్వర్గధామంగా దేశంలో నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్ ఏ మాత్రం పనికిరాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర అభివృద్ధికి కావలసిన నిధులను, పోలవరం ప్రాజెక్టుకు నిర్వాసితులకు ఇవ్వవలసిన నిధులను వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేయాలని ఆయన కోరారు.

విద్యానగర్ 45 వ వార్డులో వీధి కుక్కల పట్టివేత

సూర్యాపేట జూలై 23 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటున్న వార్డు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ ఉచితంగా ఆన్ లైన్ నమోదుతో పాటు మహిళలకు కుట్టు శిక్షణ, మగ్గం వర్క్ లను ఉచితంగా నేర్పిస్తున్న కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్విద్యానగర్ 45 వ వార్డులో వీధి కుక్కల బెడద ఎక్కువగా వుండడంతో వార్డు ప్రజలు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ కు ఫిర్యాదులు చేశారు. వార్డులో బయట తిరిగే పిల్లలు, వ్రద్దులపై కుక్కలు దాడి చేసి కరుస్తున్నాయని పలువురు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ ని కలిసి తమ సమస్యను తెలియజేశారు. వీధి కుక్కల సమస్యపై ప్రజల ఫిర్యాదును మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ దృష్టి కి వార్డు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ తీసుకుని వెళ్లారు. కుక్కలను పట్టి తీసుకుని వెళ్లాలని కోరడంతో మంగళవారం నాడు మున్సిపాలిటీ సిబ్బంది వాహనంతో వచ్చి 45 వ వార్డులో పలు వీధులలో తిరుగుతున్న కుక్కలను పట్టి సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ మాట్లాడుతూ ప్రజలు వీధి కుక్కలకు ఆహారం వేయవద్దని, పెంపుడు కుక్కలను వీధులలోకి వదిలిపెట్టవద్దని అన్నారు. వార్డులో ఏ సమస్య వున్నా మున్సిపల్ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తున్న కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ కు వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు. వార్డును పరిశుభ్రంగా వుంచడంతో పాటు, దోమల నివారణకు దోమల మందు చల్లిస్తున్నారని అభినందనలు తెలిపారు. వార్డు ప్రజలకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేయడంతో పాటు ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా ఉచితంగా ఆన్ లైన్ నందు నమోదు చేస్తున్న వార్డు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్ దంపతులకు వార్డు ప్రజలు ధన్యవాదములు తెలిపారు. వార్డులో మహిళలకు ఉచితంగా కుట్టు మిషను శిక్షణ మరియు మగ్గం వర్క్ శిక్షణను అందిస్తున్నారని అభినందనలు అన్నారు.

బిఆర్ఎస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పిన ప్రజలు

సూర్యాపేట జులై 23 నిజం చెపుతాం న్యూస్ :::

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

బిఆర్ఎస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక సీటు కూడా రాకుండా ప్రజలే తగిన బుద్ధి చెప్పారని మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం మార్నింగ్ వాకులో భాగంగా 27 వ వార్డ్ లో మాట్లాడుతూ నేను మూడు పర్యాయాలు ఓడిపోయిన గాని ప్రజల మధ్యనే ప్రజల పరిష్కారం కోసమే నేను పని చేస్తున్నానని ఇన్ని సంవత్సరాలు గెలిచిన జగదీష్ రెడ్డి ఇంతవరకు ప్రజలకు ఏం చేశావని అన్నారు. సూర్యాపేటలో నీ కార్యకర్తలే నీ నాయకులే భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. మెడికల్ కాలేజ్ ఏరియా హాస్పిటల్ లో నీకు సంబంధించిన సూపర్డెంటూ నీ పెట్టి ఎంత పెద్ద అవినీతి చేశావో ప్రజలకు తెలుసు అని అన్నారు. ఈరోజు నేను ఏరియా హాస్పిటల్ పోతే మెడికల్ కాలేజీ ఏరియా హాస్పిటల్ ఎంత అవినీతిమయమైందో అని నువ్వు రాష్ట్రాన్నికి కాకుండా సూర్యాపేట జిల్లాకు ఏం చేశావు చెప్పాలని సూర్యాపేటలో అభివృద్ధి చేసిన అన్నావు కదా ఎక్కడ అభివృద్ధి చేశావు నువ్వు బహిరంగ చర్చకు సిద్ధమేనా అని అన్నారు. మీ ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ జై జగదీశ్ అన్న అని ఒక అధికారి రాజకీయ నాయకుల్లా ఉన్నారు తప్ప, మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎస్పీ , కలెక్టర్ రాజకీయాలకి అతీతంగా పనిచేస్తున్నారని అన్నారు. త్వరలోనే మీ అక్రమ పనులన్నీ బయటపెడతామని పార్లమెంట్ ఎన్నికల్లో సూర్యాపేట నుంచి కాంగ్రెస్ కు ఎక్కువ ఓట్లు వస్తే నేను రాజీనామా చేస్తానన్నావు కానీ 70 వేల ఓట్ల మెజార్టీ సూర్యాపేట నుంచి వచ్చిందని కానీ నువ్వు ఇంతవరకు రాజీనామా చేయలేదని చెప్పారు. సూర్యాపేటలో ఎటువంటి కాంటాక్ట్ పనులు చేయాలన్న కేవలం ఒక మనిషిని పెట్టుకొని కమిషన్లు వసూలు చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. సూర్యాపేటకు విద్యుత్ శాఖ మంత్రిగా ఉండి కొత్త సబ్ స్టేషన్ ఏమైనా తెచ్చావా, విద్యాశాఖ మంత్రిగా ఉండి ఒక పాఠశాలను తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 30 వేల కోట్ల ఖర్చు చేసినామని అలాగే రైతుల రుణమాఫీ కోసం ఏడు వేల కోట్లు ఖర్చు చేశామని ఈరోజు రైతు కళ్ళల్లో ఆనందం చూసిన ప్రభుత్వం ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంమే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీనివాస్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ వెంకటేశ్వర్లు, రాపర్తి శ్రీనివాస్, గందూరి రమేష్, చింతమల్ల రమేష్, గోదాల రంగారెడ్డి, అనంతుల యాదగిరి, సిరివెళ్ల శబరి, బైరు దుర్గయ్య, చెంచల శ్రీనివాస్, రావుల రాంబాబు, సాయి నేత, నిఖిల్ నాయుడు, వాసు, సైదులు, కెక్కిరేణి శ్రీనివాస్, రహీం, సతీష్,

గుండాగాని నరేందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి కామెంట్స్

సూర్యాపేట జూలై 23 నిజం చెపుతాం న్యూస్ ::::

-జగదీష్ రెడ్డి దమ్ముంటే బహిరంగ చర్చకు రా

-కాంగ్రెస్ పార్టీని విమర్శించడానికి సిగ్గుందా జగదీష్ రెడ్డి

-గత 10 సంవత్సరాలలో శివారు ప్రాంతాలను పట్టించుకోలేదు

-పార్లమెంట్ ఎన్నికల్లో పొడిపోయినందుకు మొఖం లేక హైదరాబాద్ పారిపోయావ్

-సూర్యాపేట నియోజకవర్గం గురించి మాట్లాడు రాష్ట్రం గురించి కాదు

-నువ్వు ఇంకా అధికారంలోనే ఉన్నా అనుకుంటున్నావ్

-నువ్వు నీ అనుచరులు చేసిన అవినీతి,భూ కబ్జాలు వెలికితీస్తా

-గత 10 సంవత్సరాలుగా సూర్యాపేట నియోజకవర్గాన్ని అవినీతి మాయం చేసినవ్

-ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని నీ గుప్పిట్లో పెట్టుకొని నీ చెంచాలకు ప్రభుత్వ సొమ్ము దారదత్తం చేసినవ్-ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అవాక్కులు చవాకులు పేలడం సిగ్గుచేటు.-రాష్ట్రం గురించి ప్లస్ ముందు మాట్లాడడం కాదు.

-మొదట సూర్యాపేట నియోజకవర్గం గురించి మాట్లాడాలి.-గత 15 ఏళ్లలో సూర్యాపేటలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలి.-ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు తిరిగావు.-అధికారం కోల్పోయాక హైదరాబాద్ వెళ్ళిపోయావు... సూర్యాపేట నియోజకవర్గంలో ఏ ఒక్కరోజైనా ఒక్క గ్రామానికి అయినా వెళ్ళావా.-సూర్యాపేట అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం అని సవాల్.-మూడు పర్యాయాలు ఓటమి చెందిన నిత్యం ప్రజల తోటి ఉంటున్నాను.-ఒక్కసారి అధికారం కోల్పోతేనే హైదరాబాద్ కి వెళ్లి పోయావు.

-కొంతమంది నాయకులను కోటరీగా ఏర్పాటు చేసుకొని భూకబ్జాలు చేసిన చరిత్ర జగదీశ్ రెడ్డిది.-అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో దండుకున్నది ప్రజలు గమనిస్తున్నారు.

తుంగతుర్తిలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి ప్రతినిధి జులై 23 నిజం చెపుతాం

భువనగిరి పార్లమెంట్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో కేక్ కట్ చేసి అందరికీ పంచుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కేతిరెడ్డి విజయేందర్ రెడ్డి ,కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, జలంధర్ గౌడ్, అక్కినపల్లి రాములు ఎస్సీ సెల్ పట్టణ నాయకులు బొంకురి రమేష్ , బొంకూరు జలంధర్ బొంకూరి నాగయ్య, బొంకూరి రంజిత్, చింతకుంట్ల పరమేశ్ ,చీకటి వెంకన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీళ్లిచ్చి రైతులను కాపాడాలి

మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి జులై 23 నిజం చెపుతాం

ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి నీళ్లు విడుదల చేసి వర్షాభావ పరిస్థితుల నుంచి రైతులను కాపాడాలని తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో అనుకున్న స్థాయిలో వర్షాలు పడకపోవడంతో రైతుల ఎస్సారెస్పీ కాలువ నీళ్లపైన ఆధారపడవలసి వస్తుందని, కాలేశ్వరం వద్ద ఏర్పాటుచేసిన బాహుబలి మోటార్ల ద్వారా నీరు లిఫ్ట్ చేసి ఎస్సారెస్పీ ప్రాజెక్టును నింపి అక్కడనుండి విడుదల చేసి తుంగతుర్తి ప్రాంత పంటలకు నిరంధించి రైతన్నను ఆదుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ నీటి విడుదల జాప్యం చేస్తే రైతులు ఒక సీజన్ పంట నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు అనుకున్న స్థాయిలో పడకపోవడంతో బోరు బావుల నీటిమట్టం తగ్గిపోవడంతో సాగు కష్టంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఎస్సారెస్పీ నీటి విడుదల చేయించి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, దశరథ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల చెరువు అలుగును ఆక్రమించడంతోనే ఇండ్లు నీట మునుగుతున్నాయ్

450 మీటర్ల బాక్స్ డ్రైనేజీతో అధిక వరద నివారణకు చర్యలు

ఖాళీ స్థలాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు యజమానులు తక్షణమే శుభ్రం చేసుకోవాలి

ఖాళీ స్థలాలను శుభ్రం చేసుకుంటే మీ భూములు సురక్షితంగా ఉంటాయి ప్రజలకు సమస్యలు ఉండవు

మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట జిల్లా జూలై 23 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

సూర్యాపేట జిల్లా కేంద్రంలో చాలాచోట్ల ఖాళీ స్థలాలు ఉన్నాయని వాటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఖాళీ స్థలాల యజమానులు ముందుకు వచ్చి తమ భూములను శుభ్రం చేసుకోవాలని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. సద్దుల చెరువు నుంచి వచ్చే అలుగును కొందరు ఆక్రమించారని ప్రస్తుతం వారిని ఏమి అనే పరిస్థితి లేదని అన్నారు. అలుగు ఆక్రమించడంతో వరద నీరు ఇండ్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధిక వరద వచ్చినప్పుడు తమ ఇండ్లన్నీ మునుగుతున్నాయని స్థానికులు చెప్పడంతో పరిశీలించడం జరిగిందని ఈ విషయమై ఏం చేస్తే బాగుంటుందోనని అధికారులతో మాట్లాడి దాదాపు 450 మీటర్లు బాక్స్ డ్రైనేజీ కడితే అధిక వరద నుంచి రక్షణ పొందే అవకాశం ఉంటుందన్నారు. బాక్స్ డ్రైనేజీ పనులు జరిపెందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే వెంచర్లు చేసిన వాళ్లు నాలాను పక్కకు తిప్పడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. సూర్యాపేటలో పరిశీలిస్తే చాలా చోట్ల ఖాళీ స్థలాలు దర్శనమిస్తున్నాయని కంప చెట్లు మొలిచి నీరు నిలిచి దోమలు పెరగడంతో ప్రజలు నానా ఆవస్తలు పడుతున్నారని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ఖాళీ స్థలాలకు వియల్టి కట్టుకుంటే మీయొక్క భూమికి హక్కు వస్తుందని అలాగే ఖాళీ స్థలాల్లో చెట్లు తొలగించి శుభ్రం చేసుకుంటే దోమల నుంచి కూడా నివారణ చేసుకోవచ్చన్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ను అడగగా ఖాళీ స్థలాలు ఎవరి పేరు పైన ఉన్నాయో సమాచారం లేదని చెప్పారని ఖాళీ స్థలాల యజమానులు వెంటనే మీ స్థలాలను శుభ్రం చేసుకుంటే బాగుంటుందన్నారు. అధికారులకు కొన్ని టెక్నికల్ సమస్యలు ఉన్నాయని ఖాళీ స్థలాలు ఉన్నాయి తప్ప యజమానులు, హద్దులు తమకు తెలియదని చెప్పడంతో నోటీసులు ఇచ్చి చేస్తే వారి భూములు కూడా సురక్షితంగా ఉంటాయని చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో తక్కువ ధరతో పికాస్ట్ కూడా వచ్చాయని కాబట్టి మీ యొక్క భూములకు కాంపౌండ్ వాళ్ళు పెట్టుకుని శుభ్రం చేసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవని ఖాళీ స్థలాల యజమానులు తక్షణమే స్పందించి తమ ప్లాట్లను శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No.

గర్భిణీలా పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో జులై 23(నిజం చెబుదాం ప్రతినిధి) ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు మంగళవారం పట్టణంలోని జిల్లా ప్రసూతి పిల్లల ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీలు బాలింతలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. మాతా, శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. శస్త్ర చికిత్సలను తగ్గించి, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోధన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సునీల్ కుమార్, ప్రసూతి ఆసుపత్రి హెచ్ ఓ డి డా. సరోజ, వైద్యులు ప్రదీప్, వాసు, విన్ని, నర్సింగ్ పర్యవేక్షకురాలు ధనలక్ష్మి, కార్యాలయ పర్యవేక్షకుడు నవీన్, నర్సింగ్, తహసీల్దార్ రాజు, అధికారులు రాంబాయియమ్మ, జన, తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆషాడ మాస మెహందీ వేడుకలు

చందుర్తి జులై 23(నిజం న్యూస్): చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఆషాడ మాసం సందర్భంగా మంగళవారం గోరింటాకు (మెహందీ) వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు గోరింటాకుతో చేతులు అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు కరెస్పాండెంట్ రాజూరి సద్గుణా చారి, రాజూరి స్వాతి, ఉపాధ్యాయులు మల్లీశ్వరి, వనజ, ప్రతిభ, మానస, మహన్య, మౌనిక, మాధవి, సంధ్య, రేణుక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

33 లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేత

వేములవాడ,జులై 23,(నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ వేములవాడ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ పట్టణానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి స్వయంగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అందక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల ప్రత్యేక చొరవతో సీఎం ఆర్.ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని, వారి ఆదేశాల మేరకు నేరుగా లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి చెక్కులు అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చెక్కుల మంజూరికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు విప్ ఆది శ్రీనివాస్ లకు పట్టణ కాంగ్రెస్ పార్టీ తో పాటు లబ్ధిదారుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాల తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, అన్నారం శ్రీనివాస్,తుమ్ మధు, వంగల శ్రీనివాస్,ముప్పిడి శ్రీధర్, వస్తాదు కృష్ణ,ముప్పిడి శ్రీనివాస్,నాగుల విష్ణు, సుగూరి లక్ష్మి,తోట రాజు, కొండ శేఖర్,నాగుల రవీందర్, దుర్గం పరశురాం గౌడ్, బైరి సతీష్ (పండు),దాడి మల్లేశం,వినయ్,నాగుల విష్ణు, అక్కనపెల్లి నరేష్ ,తోటలహరి,నాగుల మహేష్,అక్కి దినేష్, పోతుగంటి వెంకన్న, తౌటు సాయి బొడ్డు దేవయ్య,తిరుపతి తదితరులు ఉన్నారు.

కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మరొక్కసారి గుండు సున్నా : కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23, (నిజం న్యూస్)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మరోసారి తీరని అన్యాయం జరిగిందని తన ఆవేదన వ్యక్తం చేసిన కార్పొరేటర్ %ఉ% జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో నైనా తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేస్తారేమో నని , తెలంగాణ పారిశ్రామిక రంగానికి , తెలంగాణలోని పేదలకు తెలంగాణలోని ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి పెద్ద పీట వేస్తారేమోనని ఆశించాములిఅని అన్నారు,కానీ దురదృష్టం ఇవాళ 48 లక్షల ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికీ అందులో పెద్ద ఎత్తున కొన్ని రాష్ట్రాలకు పెద్దపీట వేసినప్పటికీ తెలంగాణ ప్రస్తావన మాత్రం లేకపోవడం అనేది నిజంగా కూడా చాలా బాధాకరం, శోచనీయం,తెలంగాణలో నలుగురు బిజెపి ఎంపీలు గతంలో ఉంటే ఇవాళ తెలంగాణ ప్రజలు ఆ సంఖ్యను రెట్టింపు చేసినారు 8 మందిని గెలిపించారు అయినా కూడా ఎనిమిది రూపాయలు కూడా తెలంగాణకు ఇవ్వకపోవడం చాలా బాధాకరం తెలంగాణ ప్రజలను విస్మయపరిచిన అంశం,బడ్జెట్లోని అంశాలను చూస్తే ఇది కేంద్ర బడ్జెట్ ఆ లేక కొన్ని రాష్ట్రాలకు సంబంధించిన బడ్జెట్ ఆ అనిపిస్తున్నది,కేవలం రెండు రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించడం మిగతా 26 రాష్ట్రాలను చిన్నచూపు చూడడం అనేది నిజంగా బాధాకరం అని అన్నారు, ఆంధ్రప్రదేశ్ పున ర్విభజన చట్టమని ఆంధ్రప్రదేశ్ హామీలు మనకు కేంద్ర ప్రభుత్వం ఆనాడు 2014 నుంచి అందులో చాలా అంశాలు గతంలో కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గత పది ఏండ్లు లో ఒకసారి కాదు పలుమార్లు పోయి అభ్యర్థించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోమని కూడా కోరినం. ములుగులో గిరిజన యూనివర్సిటీ కేటాయించాలి మనకు పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, కానీ పేరుకేదో యూనివర్సిటీ ఇచ్చినట్టు గతంలో ప్రకటించారు. కానీ ఇప్పటివరకు డబ్బులు కేటాయించలేదు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెడతాము అన్నారు స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా అన్నారు దానికి మోక్షం లభించలేదు ,ఈ బడ్జెట్ లో కూడా గుండు సున్నా చూపించారు కాజీపేటలో రైలు కోచ్ ఫ్యాక్టరీ అన్నారు అది కూడా గుండు సున్నా అది కూడా ఇవ్వాలా రైలు కోచ్ ఫ్యాక్టరీ పోయి ఒక వ్యాగన్ రిపేర్ షాప్ పెడతామని చెప్పడం బాధాకరం.తొమ్మిదేళ్లుగా కేసీఆర్ గారు ఆరోజు ప్రధానమంత్రి గారిని కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి మా రాష్ట్రానికి కొత్త విద్యా సంస్థలు ఇవ్వండి, %× × వీ% ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఇవ్వండి , నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఇవ్వండి, నవోదయ కేంద్రీయ విద్యాలయాల ఇవ్వండి అని పలుమార్లు కోరడం జరిగింది. ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్కటి కూడా ఇవ్వకపోగా ఈరోజు బడ్జెట్లో కూడా చేయలేదు. ఇలా ఎన్నో అంశాలు తెలంగాణ నుంచి హైదరాబాదు – ముంబై, హైదరాబాద్ నుంచి విజయవాడ ఇలా ఆరు ప్రముఖ పారిశ్రామిక కారిడార్ లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది , మెగా పవర్లూమ్ క్లస్టర్ ,హ్యాండ్లూమ్ క్లస్టర్లు, కావాలని ఎన్నోసార్లు అడగడం జరిగింది దాని పైన కూడా ఎటువంటి స్పందన లేదు. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో చాలామంది రాష్ట్ర మంత్రులు చాలా సార్లు ఢిల్లీకి పోయి అక్కడ చాలా మంది కేంద్ర మంత్రుల్ని అడగడం జరిగింది కానీ వీళ్ళు చెప్పింది వాళ్ళు ఒక్కటంటే ఒక్కటి కూడా వీళ్ళు చెప్పింది వాళ్ళు వినిపించుకున్నట్టు కనబడడం లేదు .మొత్తంగా చెప్పాలంటే తెలంగాణ కు బడ్జెట్లో మళ్లొకసారి దక్కింది పెద్ద గుండు సున్న అందుకే స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష ,ప్రాంతీయ శక్తులు బలంగా ఉంటే ప్రాంతీయ పార్టీల నాయకత్వం బలంగా ఉంటే నే రేపటి సంకీర్ణ యుగంలో కూడా మనం శాసించే పరిస్థితి ఉంటుందని కొనియాడారు. శాసించి సాధించుకోవాలి తప్ప, యాచించి సాధించుకుంటే ఏది కూడా రాదు అని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా భవిష్యత్తులో గుర్తుపెట్టుకోవాల్సింది ఏంటంటే మన రాష్ట్ర హక్కులు మనం కాపాడుకోవాలంటే , మనకు నిధులు రావాలంటే ఈ సంకీర్ణశకంలో తప్పకుండా కేసీఆర్ గారు లాంటి బలమైన నాయకుడు బలమైన బిఆర్ఎస్ లాంటి పార్టీ ల ను ఎంత మద్దతు ఇచ్చి ఎంత సంఖ్యాపరంగా బలోపితం చేస్తే అంత రాష్ట్రానికి లాభమని మరొక్కసారి గుర్తు చేస్తూ ఈ బడ్జెట్ లో కూడా తెలంగాణ రాష్ట్రానికి గుండుచున్న ఇచ్చారని తెలియజేస్తూ తెలంగాణ ప్రజలు గమనిస్తారని తెలియజేస్తూ భవిష్యత్తులో తగు రీతులు వాళ్ళు నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

చిలుక నగర్ లో స్వతంత్ర సమరయోధులు లోకమాన్య తిలక్ చంద్రశేఖర్ ఆజాద్, జయంతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23,(నిజం న్యూస్)మంగళవారం ఇద్దరు మన స్వాతంత్ర్య సమరయోధులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలను చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశ ప్రజల బానిసత్వం నుండి విముక్తి కోసం తమ ప్రాణాలను భరతమాత పాదాల వద్ద అర్పించిన గొప్ప దేశభక్తులు అయినా వారి జయంతి సందర్భంగా వారికి పుష్పాంజలి అర్పిస్తూ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రారంభించిన మొదటి వ్యక్తి "స్వరాజ్యం నా జన్మ హక్కు" దాని సాధించి తీరుతా అని ఎంతో మంది ఆనాటి స్వతంత్ర పోరాటంలో యువకులకు మార్గదర్శి స్వతంత్ర పోరాట యోధులకు ప్రేరణ మన "బాల గంగాధర్ తిలక్ " అని ఈయన గణేష్ ఉత్సవాలను ప్రారంభించి దేశ ప్రజలలో చైతన్యం రగిలించి స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేశారు... పత్రికలను స్థాపించి ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని తిలక్ ఉపన్యాసలు దేశ ప్రజల్లో ప్రేరణ కలిగించే విధంగా ఉండేవి. ఈయన ప్రసంగలను బ్రిటిష్ ప్రభుత్వం నిలిపివేసి తిలక్ ను ఎన్నో సార్లు జైలుకు తరలించారని గోనె శ్రీకాంత్ అన్నారు. ఇంకొకరు ఆజాద్ నా పేరుబిస్వాతంత్ర్యం ఇంటిపేరు చిరునామా చెరసాల అని కేవలం 14 సంవత్సరాల వయస్సు లోనే స్వతంత్ర పోరాటంలో అడుగు పెట్టిన చిరుతపులి బ్రిటిష్ తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరుగెతించిన బెబ్బులి "చంద్రశేఖర్ ఆజాద్" కేవలం దేశంకోసం 25 సంవత్సరాలు జీవించి తాన ప్రాణాలను ధర్మకోసం, దేశసేవకు అంకితం చేసిన గొప్ప మహానీయుడు ఆజాద్ అందుకే దేశంకోసం పరాయి పాలనలో నీచమైన దుర్బలమైన బ్రతుకులకు వేలుగులు నింపడంకోసం తమ జీవితాలను త్యాగం చేసి అర్పించిన ప్రతి ఒక్కరూ మన దృష్టిలో బ్రతికే ఉన్నట్లుగా భావించాలని గోనె శ్రీకాంత్ అన్నారు. నేటి యువత ఆ మహానీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడావాలని వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, పలుగుల యాదగిరి, సతీష్ శర్మ, కంచర్ల భరత్ రెడ్డి, పుప్పాల వేంకటేష్, స్వామి యాదవ్, ఆడెపు అంజయ్య, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, అశ్వన్ కుమార్, రామరాజు యాదవ్, ఆరగంటి రాజేష్, ఆలే నరేందర్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మ, కృష్ణ ముదిరాజ్, ఎక్కలదేవి నర్సింహ్మలు, పోసబోయిన సుధాకర్, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, రాచకొండ శివకుమార్, నక్కబొయిన కేశవులు తదితరులు పాల్గొన్నారు,

1184 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన కార్యక్రమం

వేములవాడ,జులై 23,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1184 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద అన్నార్తులకు, పేదలకు మరియూ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, చల్లా సత్తయ్య, నంది సాయికుమార్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో గల్ఫ్ సంక్షేమానికి,రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

– ముఖ్యమంత్రిని కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,జులై 23,(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుండి మొదలైన నేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం, వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(%ఱణూ%) కు నిధులు కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ తో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు. దీనిపై వారు సానుకూలంగా స్పందిస్తూ తగినన్ని నిధులను కేటాయిస్తానని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల మహా ధర్నాను జయప్రదం చేయండి

– ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సూదిని రంగారెడ్డి...

మాడ్గుల జులై 23 (నిజం చెపుతాం): హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 26న జరిగే భవన నిర్మాణ కార్మికుల మహా ధర్నాను రంగారెడ్డి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా ధర్నాను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి సూదిని రంగారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భవన నిర్మాణ కార్మికులకు వేలిముద్రలతో సంబంధం లేకుండ బీమ కార్డులు మంజూరు చేయాలని,ఇండ్ల స్థలాల మంజూరుతో పాటు పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని,45 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలపై హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద శుక్రవారం జరిగే మహా ధర్నాకు రంగారెడ్డి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

30 ఏళ్లుగా బీటీ రోడ్డుకు నోచుకొని శనిగల గుట్ట తండా రోడ్డు

మాడ్గుల జులై 23 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామపంచాయతీలోని శనిగల గుట్ట తండాకు గత 30 సంవత్సరాల నుండి బిటి రోడ్డుకు నోచుకోకపోవడం బాధాకరమని నీతారాంనగర్ తండాకు చెందిన రాత్లావత్ దేవీలాల్ నాయక్ తో పాటు తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల ఎడతెరిపి లేకుండ కురుస్తున్న ముసురు వర్షాలకు కలకొండ నుండి శనిలగుట్ట తండ వయా సీతారాం నగర్ తండా వరకు రోడంత బురద మాయమై కాలినడకతో వచ్చే బాటసారులకు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తండావాసులు పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేసి పట్టించుకునే పాపన పోలేదని తండావాసులు పేర్కొన్నారు.ఈ విషయంపై ప్రస్తుత ప్రభుత్వం స్పందించి కలకొండ నుండి శనిగల గుట్ట తండా వయా సీతారాంనగర్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మించి తండావాసుల బాధలు తీర్చాలని తండావాసులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

రాజన్న ఆలయ ఉద్యోగుల బదిలీలు ఆపండి

వేములవాడ,జులై 23,(నిజం చెపుతాం) అసెంబ్లీలో రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాంచందు నాయక్, బిర్ల ఐలయ్య ను కలసి వేడుకొలు.రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు నేతృత్వంలో ఈ రోజు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాంచందు నాయక్ , బీర్ల ఐలయ్య ను కలసి రాజన్న కండువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఆలయ ఉద్యోగుల బదిలీ చేయొద్దని ప్రభుత్వం ఆలయ ఉద్యోగుల బదిలీ విషయం లో పునర్ ఆలోచించాలని కోరారు.వీరి వెంట రాజన్న ఆలయ ఉద్యోగులు పర్యవేక్షకులు నటరాజు, నాగుల మహేష్,గుండి నరసింహ మూర్తి ,సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ,సురేష్,గడ్డం రాజేందర్,నక్క తిరుపతి ఉన్నారు.

కాలనీలోని పలు క్వార్టర్ లను తనిఖీ చేసిన జీఎం చింతల శ్రీనివాస్

రామగుండం జూలై 23, నిజం న్యూస్. నగర అభివృద్ధి పనులలో భాగంగా.. రామగుండం ఏరియా- 1 లోని కొన్ని క్వార్టర్ పోవు చున్నందున ,అట్టి క్వార్టర్ లను యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించి ,63 క్వార్టర్లను కౌన్సిలింగ్ నిర్వహించేందుకు సిద్ధం చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన క్వార్టర్లలో.. చేపట్టిన %శ్రీ% మరమతులను, ఏర్పాట్లను ఆర్జీ -వన్ ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ,కాలనీలోని పలు క్వార్టర్లను స్వయంగా క్వార్టర్ల అలాట్మెంట్ కమిటీ బృందంతో.. కలసి తనిఖీ చేయడం జరిగింది.ఉద్యోగులు క్వార్టర్లను కౌన్సిలింగ్ ఎందుకన్నా, అనంతరం వారికి కేటాయించిన క్వార్టర్లలకు తుది మెరుగులను పూర్తి స్థాయిలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, జిఎం తెలిపారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు స్పెషల్ క్వార్టర్ కౌన్సిలింగ్ కు తప్పనిసరిగా హాజరు కావాలని, జిఎం తెలియజేయడం జరిగింది. జి ఎం వెంట ఏజీఎం పర్సనల్ సిహెచ్ లక్ష్మీనారాయణ, సర్వే అధికారి ప్రభాకర్, డీజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్ ,సివిల్ డివైస్ సి వరప్రసాద్, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ జీ -1 ఏరియాలో నలుగురికి కారుణ్య ఉద్యోగ నియామకాల పత్రాలు అందజేత

రామగుండం జూలై 23, నిజం న్యూస్. ఆర్ జీవన్ జిఎం కార్యాలయంలో.. మెడికల్ ఇన్ వాలిడేషన్ మరియు చనిపోయిన ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల డిపెండెన్స్, నలుగురికి కారుణ్య నియామకాల ఉద్యోగ ఉత్తర్వులు ఆర్జీ -వన్ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా.. అందజేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్ జీ -వన్ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సింగరేణి సి అండ్ ఎం డి, ఎన్ బలరాం, ఐ ఆర్ ఎస్ చొరవతో, త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిందని అన్నారు. మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న వారు వెంటనే అన్ఫిట్ కావడం, ఆ వెంటనే వారి కుటుంబము లోని సభ్యులు డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించడం, త్వరితగతిన అవుతుందని అన్నారు. ఇందులో ముగ్గురు మహిళలు ,1 పురుషులు ఉన్నారు. వీరి ఆర్ జీ -వన్ ఏరియాలో పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. జాయిన్ కాబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా.. పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా.. పని ప్రత్యేక దైవముగా భావించి, తమ విధులకు హాజరు కావాలని అదేవిధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ సిహెచ్ లక్ష్మీనారాయణ, సీఎం ఓఐ అధికార ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, మరియు సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి సమస్యలపై సి ఎం డి ని కలసిన ఐ ఎన్ టీ యూ సీ నాయకులు జనక్ ప్రసాద్



రామగుండం జూలై 23, నిజం న్యూస్.సింగరేణి సంస్థలో190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్స్ కి వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వాలని,అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 35% లాభాల వాటా గా వెంటనే ప్రకటించాలని సింగరేణి సీ ఎమ్ డీ బలరాం నాయక్ ఐఆర్ఎస్ ని కలిసి కోరిన ఐ ఎన్ టీ యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.తేదీ 23-07-2024 హైదరాబాద్ లోని సింగరేణి భవన్ యందు సింగరేణి సంస్థ సీ ఎమ్ డీ బలరాం నాయక్ ఐ ఆర్ ఎస్ ని కలిసి పలు సమస్యల పై చర్చించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.ముఖ్యంగా సంస్థ లో.. కొత్తగా ఉద్యోగం పొంది 2023 డిసెంబర్ 31 నాటికి 190/240 పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్స్ క ఇంకా జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వలేదని, వారికి వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెట్టర్లు ఇవ్వాలని అంతే కాకుండా 2023-2024 ఆర్థిక సంవత్సరం ముగిసీ నెలలు కావస్తున్నా ఇంకా లాభాల వాట ప్రకటించలేదని, వెంటనే లాభాల వాటా 35 శాతం ప్రకటించి వాటిని ఆగస్ట్ నెలలో కార్మికులకు చెల్లించాలని కోరారు.

భూపాలపల్లి జిల్లాలో బైక్ ను ఢీకొన్న ఆర్డీవో వాహనం

- ఇద్దరి పరిస్థితి విషమం

భూపాలపల్లి జిల్లా:జులై 23జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరకాల %-% భూపాల పల్లి జాతీయ రహదారి కొంపల్లి క్రాస్ వద్ద మంగళ వారం రోడ్డు ప్రమాదం జరిగింది. గాంధీనగర్ వైపు నుండి భూపాలపల్లి వైపు వస్తున్న భూపాలపల్లి ఆర్డీవో వాహనం ద్విచక్ర వాహనా న్ని వేగంగా ఢీకొట్టింది. ఇన్ సెట్ లో డీ కొట్టిన ఆర్ డి ఓ వాహనం.దీంతో ద్విచక్ర వాహనంపై వున్న పిల్లోనిపల్లికి చెందిన పర్శ సంపత్, కొంపల్లికి చెందిన సడాలా ఎల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషంగా ఉంది. క్షతగాత్రులను భూపాలపల్లి జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గణపురం ఎస్సై సాంబమూర్తి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

కొత్త రేషన్ కార్డ్స్ ఆసరా పింఛన్లు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ చేయాలి

- ఎమ్మార్వో కార్యాలయ సూపర్నెంట్ కు వినతి పత్రం అందజేత.

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.

కురవి,నిజంచెపుతాం,జూలై,23:గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డ్స్,ఆసరా పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు,మంజూరి చేయకుండా తాత్పర్యం చేసిందని వెంటనే నూతన ప్రభుత్వం అర్హులైన వారికి మంజూరీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ తో పార్టీ కార్యాలయము నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించి,కార్యాలయ సూపర్నెంట్ కు వినతి పత్రం అందజేసిన్నారు.ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...గత 8 ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డులు అర్హులైన వారికి మంజూరు చేయకుండా ఉండడం వలన అనేక సంక్షేమ పథకాలు ఆయా కుటుంబాలకు అందకుండా పోతున్నాయన్నారు.పేదలకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకపోవడం వలన అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని ధరణి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు..ధరణి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు పై త్వరితగతిన ప్రభుత్వం దృష్టి సారించాలని,గత ప్రభుత్వంలా కాకుండా సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నూతన ప్రభుత్వానికి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్,మండల కార్యదర్శి కరణం రాజన్న,బుర్ర సమ్మయ్య,తురక రమేష్,బుడమ వెంకన్న,దూదికట్ల సారయ్య,కొరియాల వీరన్న,బూర్గుల కృష్ణ,పద్మావతి, జానకి,కందుల మల్లమ్మ,బాదావత్ రాధా తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు వాజేడు మండల వాసి

- ఆగస్టు మరియు సెప్టెంబర్ యూరప్ దేశం మాల్టా లో జరిగె పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక.

- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు.

వాజేడు(ములుగు) జూలై/23 క్రీడలంటే చిన్నతనం నుంచి ఆసక్తి, పట్టు విడువని ధైర్యం, ఓ వైపు చదువుకుంటునే , కూలీ పనులకు వెళ్తూ, తనలో దాగి నా ఉన్న ప్రతిభకు పదును పెట్టాడు, ఎక్కడ కూడా కుంగిపోకుండా, పట్టుదల ఉంటే ఏమైనా సాధ్యం చేయొచ్చనీ అనీ తెలుసుకున్నాడు.ఇంకేముంది అంతర్జాతీయ స్థాయిలో తన ఖ్యాతి నీ ప్రతిబింబించటానికి, తయారయ్యాడు, తన తల్లీ దండ్రులు ఇద్దరు కడు బీదవారు, కూలీ నాలి చెసి బ్రతికుజీవనం సాగిస్తున్నారు.ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన,మోడెం వంశి,పదవ తరగతి వరకూ తన విద్యా అభ్యాసం కొనసాగింది.ఆ పై చదేవే స్థోమత లేదు,8 సంవత్సరాల క్రితం ఇబ్రహీంపట్నం లోనీ నర్సిరీ యజమాని ఐన అబ్దుల్ ఫరూఖ్ అనే వ్యక్తి వద్ద కూలి వాడిగా పనికి కుదిరాడు. ఆ సమయంలోనే తనలి దాగి ఉన్నా ప్రతిభను ఆ యజమాని, గుర్తించాడు. అక్కడే మొదలు అయన తన ప్రయాణం, అప్పటికే అబ్దుల్ ఫరూఖ్ భద్రాద్రి కొత్తగూడెం పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ లో ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. అబ్దుల్ ఫరూఖ్ ప్రోత్సాహం తో భద్రాచలంలోని ఒక వ్యాయామ శాలలో చాలా కష్టబడి ఓర్పుతో కోచింగ్ తీసుకున్నాడు. 2021 సంవత్సరంలో గోవా లో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకంతో పాటు ఆయనలో దాగి ఉన్నా ప్రత్యేకమైన శైలిని, గుర్తించి బెస్ట్ లిఫ్టర్ అవార్డు కూడా అందుక్కున్నాడు. మరియు 2022 వ సంవ్సరములో కేరళ హైదరాబాదు లో జరిగిన జాతీయ స్థాయి సౌత్ ఇండియా స్థాయి పోటీలు,2023 వ సంవ్సరములో జరిగిన జాతీయ స్థాయి పోటీలు లో 2024 వ సంవ్సరములో ఇండోర్ మరియు పంజాబ్ రాష్ట్రాలలో జరిగిన పోటీలలో పలు పథకాలు సాధించాడు.

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక ..

పవర్ లిఫ్టింగ్ లో, ప్రతిభ కనబర్చుట వలన పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా సభ్యులు ఈ 2024 సంవ్సరములో యూరప్ దేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక కావటం జరిగింది. ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నా తరుణంలో, ఆర్థిక స్థోమత లేక ఎదురుచూస్తున్నా వైనం,పోటీలలో పాల్గొన్నల్లంటే , ముందుగా విమాన ప్రయాణం, వీసా, బస చేయటానికి నివాసం మొదలైన ఖర్చులు ఉంటాయి. బృందం సభ్యులకు 2.10.లక్షలు ఖర్చు అవుతుంది అని తెలిపారు. అన్ని లక్షలు ఖర్చు పెట్టలేని స్థితిలో ఉన్నా వంశి భద్రాచలం పట్టణానికి చెందిన కొంత మంది సాహాయకులతో,మరియు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి చొరవతో, భద్రాచలం పట్టణంలోని ఐటిడిఎ అధికారులను సంప్రదించి, ట్రైబల్ వెల్ఫేర్ సహాయంతో ఐటిడిఎ పిఓ. బి . రాహుల్ అంతర్జాతీయ పోటీలకు వెళ్ళటానికి ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలు సమకూర్చారు. తన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్ళుటకు దాతల ఎవరైనా ఉంటే తనకు సాయం చేయాలని, ములుగు జిల్లా మంత్రి అయన శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ గారు మరియు తెలంగాణ ప్రభుత్యం ఆదుకోవాలని కోరుకుంటున్నాడు.వచ్చిన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పోటీలలో గెలుస్తానని చెప్పుతున్నాడు. ఈ గిరిపుత్రుడు తనలో ఉన్నా ప్రతిభను గుర్తించి నన్ను ప్రోత్సహించి నందుకు ధన్యవాదాలు చెపుతున్నాడు, సాయం చేసేవారు,మీ వంతుగా తన నెంబర్ కు8074581584 ఫోన్ పే మరియు గూగుల్ పే చేయవచ్చు అని తెలిపారు.

లక్ష్మీ మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

- మహిళా సమస్యలపై క్రియాశీల పోరాటంలో లక్ష్మీది కీలకపాత్ర.

- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.

- చల్లగొల్ల లక్ష్మీ అంత్యక్రియలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకం.

కురవి,నిజంచెపుతాం,జూలై,23:మహిళా సంఘం జిల్లా నాయకురాలు, సిపిఎం కురవి మండల కమిటీ సభ్యురాలు చెల్లగొల్ల లక్ష్మి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని,పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజా శ్రేణులే దానికి నిదర్శనం అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నేరడ గ్రామంలో కరెంట్ షాక్ తో మృతి చెందిన లక్ష్మి అంత్యక్రియలు మంగళవారం జరిగాయి.ఈ అంత్యక్రియలకు మండలంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు గ్రామంలోని, కూలీలు, పేదలు, హమాలీలు జిల్లాలోని సిపిఎం శ్రేణులు తరలివచ్చి చివరి చూపును చూసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి జంగం ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్మి పేదలు బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను ఎంచుకొని అనేక పోరాటాలు ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించిందని తెలిపారు. ప్రధానంగా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలుగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని ఆయన అన్నారు. లక్ష్మి మరణం ప్రజా పోరాటాలకు తీరని లోటని రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించడమే లక్ష్మికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు మాట్లాడుతూ గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు,ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను గుర్తించి పోరాటంలో పాల్గొన్న దీరవనితని లక్ష్మి అని అన్నారు.మంచినీటి సమస్య, రోడ్ల సమస్య,మహిళల ఇల్లు ఇళ్ల స్థలాల సమస్యపై రోడ్డెక్కి ధర్నాలు,రాస్తారోకోలు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.వారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీవ్రమైన నష్టమని రాబోయే కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే లక్ష్మికి అందించే నిజమైన నివాళి అని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సభలో గొర్ల మేకల పెంపకం దారుల రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న,ఆకుల రాజు, గుణగంటి రాజన్న,అల్వాల వీరయ్య,మండల కార్యదర్శి మలేడి కోటయ్య,టిఆర్ఎస్ నాయకులు తేళ్ల శ్రీనివాస్,ప్రజా సంఘాల నాయకులు మాలోతు కిషన్ నాయక్,ఉప్పనపెల్లి నాగేశ్వరరావు, కావటి యాదగిరి,గాడి పల్లి ప్రమీల,కందునూరి కవిత,కుంట ఉపేందర్,కుర్ర మహేష్,డి.రామ్మూర్తి,అశోక్ గ్రామ సిపిఎం పార్టీ నాయకులు దుస్సా వెంకన్న, జక్కుల మల్లయ్య కొండ బత్తుల వెంకన్న కడియం సత్యం,కృష్ణమూర్తి,గండి వెంకన్న,మట్టి ఉపేందర్,నీరుడి సామిల్,తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున సిపిఎం కార్యకర్తలు తరలివచ్చి లక్ష్మీ కి నివాళులర్పించారు.

ప్రతి నెల కావలసిన రేషన్ అందిస్తాం

- పోలీసులు ఓచ్చే.బియ్యం ఓచ్చే.ఇంటికి కరెంటు ఓచ్చే.

- డోర్నకల్ సీఐ ఉపేందర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 23,(నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామం లో నివాసం ఉంటున్న సూరబోయిన రాములమ్మ (80) ఎవరు పట్టించుకోని పరిస్థితి లో ఉందని తెలుసుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు డోర్నకల్ సీఐ ఉపేందర్, ఎస్.ఐ సంతోష్ తనకు ఒక నెలకు సరిపోయే విధంగా బియ్యం,రేషన్ అందించడం జరిగింది.అదే విధంగా కరెంటు లేక చీకటిలో ఇబ్బంది పడకుండా కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.రెండు రోజుల్లో పూర్తి కరెంటు కనెక్షన్ ఇప్పిస్తామన్నారు.ప్రతీ నెల కావలసిన రేషన్ అందిస్తాం .

కవిసింహం దాశరథికి జేజేలు

- లీడ్ లైబ్రరీలో ఘనంగా దాశరథి జత జయంతి వేడుక.

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 23(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని లీడ్ గ్రంథాలయంలో దాశరథి శతజయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్వర్, ఉపాధ్యాయులు రఘుపతి, రమేష్, రాజు, వీరన్న హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని ప్రకటించి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ నిచ్చిన గొప్ప కవి దాశరథి అని అన్నారు. ఈ సందర్భంగా లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు, కవి కాసుల రవికుమార్ మాట్లాడుతూ నిజాం ప్రభువును ఎదిరిస్తూ ఎన్నో గొప్ప రచనలు చేయడంతో పాటు తెలంగాణ విముక్తికై కృషి చేసిన మహనీయుడు దాశరథి అని, అభ్యుదయ కవిసామ్రాట్, కవి సింహంగా తెలుగు సాహిత్య చరిత్రలో చెరగని ముద్రవేసిన మహనీయుడని అన్నారు. లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఏడాది పొడుగునా దాశరథి సాహిత్యంపై వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కాసుల రవికుమార్ తెలిపారు.

కేంద్ర బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు గుండు సున్న ఇచ్చారని పేర్కొన్న ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్

వరంగల్ ప్రతినిధి జిల్లా 23 నిజం న్యూస్ తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఆరుగురు ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మరోసారి గుండుసూన దక్కింది 16 స్థానాలు ఉన్న ఏపీ బీహార్ కు నిధులు దక్కాయి తెలంగాణలో మాత్రం ఏం జరిగిందో ప్రజలు గమనించాలి ఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు మాకు బాగాలేదు సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటున్నాము కానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధాకరం ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పారు కానీ తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు తెలంగాణకు గాడిద గుడ్డు అనే చందంగా కేటాయింపులు ఉన్నాయని వద్దన్నపేట శాసనసభ్యులు విశ్రాంతి ఐపిఎస్ అధికారి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు ప్రధాని మోడీకి ఆదాని అంబానీ ల మీద ఉన్న ప్రేమ తెలంగాణపై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీ లను ప్రోత్సహించాలి

డోర్నకల్ లో ఆకస్మిక పర్యటన.

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, జూలై 23,(నిజం న్యూస్).డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాల, అంగన్వాడి సెంటర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వర్షాకాలం సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పిహెచ్ సి పరిధిలోని (13) సబ్ సెంటర్స్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారు లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు ఏమైనా విష జ్వరాలు వచ్చాయా అనే విషయమై సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, గ్రామాల వారి గా వైద్య సేవలు అందించే నివేదికను ప్రతిరోజు సమర్పించాలన్నారు,కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలో ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ తన ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు,రాజు తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ను సందర్శించారు, దరఖాస్తులను వెంటనే నమోదు చేయాలన్నారు, అనంతరం స్థానిక తహసిల్దార్ , ఎంపీడీవో, వైద్యాధికారు, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులతో వర్షాకాలం (యాక్షన్ ప్లాన్) అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, గ్రామాలలో సానిటేషన్ పక్కగా నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య సిబ్బంది ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రణాళిక ప్రకారం సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేయాలని, ఆదేశించారు,అనంతరం చింతల్ తండాను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ సానిటేషన్, వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారినీ డాక్టర్ సాధ్విజ, ఎంపీఓ మీర్జా, సిహెచ్ఓ వీరబాబు, తదితరులు ఉన్నారు.

ప్రతి నెల కావలసిన రేషన్ అందిస్తాం

- పోలీసులు ఓచ్చే.బియ్యం ఓచ్చే.ఇంటికి కరెంటు ఓచ్చే

- డోర్నకల్ సీఐ ఉపేందర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 23,(నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామం లో నివాసం ఉంటున్న సూరబోయిన రాములమ్మ (80) ఎవరు పట్టించుకోని పరిస్థితి లో ఉందని తెలుసుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు డోర్నకల్ సీఐ ఉపేందర్, ఎస్.ఐ సంతోష్ తనకు ఒక నెలకు సరిపోయే విధంగా బియ్యం,రేషన్ అందించడం జరిగింది.అదే విధంగా కరెంటు లేక చీకటిలో ఇబ్బంది పడకుండా కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.రెండు రోజుల్లో పూర్తి కరెంటు కనెక్షన్ ఇప్పిస్తామన్నారు.ప్రతీ నెల కావలసిన రేషన్ అందిస్తాం అని సీఐ ఉపేందర్ హామీ ఇచ్చారు.ప్రజలపై చూపిస్తున్న ప్రేమభిమానాలా పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు.

ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ

- డార్మెటరీ వంట చేసే స్థలం భోజన స్టోర్ రూమ్ బాత్ రూమ్ లో పరిశు శుభ్రం గా ఉండాలి.

- ఏఎన్ఎం పిల్లలు ఎవరైనా ఆరోగ్యం బారిన పడితే వెంటనే యూపీ హెచ్ సి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తీసుకెళ్లాలని సూచనలు చేసిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్.

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై23, (నిజం న్యూస్)జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్, మహబూబాబాద్ లోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలోని పిల్లల డార్మెటరీలను, వంట చేసే స్థలం, బోజనశాల, స్టోర్ రూమ్, బాత్రూములు మంగళవారం పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారం తప్పనిసరిగా స్థానిక మున్సిపాలిటీ వారితో, రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేయించుకోవాలని, పిల్లలు తిన్న తర్వాత మిగిలిన అన్నం డస్ట్ బిన్ లో వేసి, దానిని కూడా మున్సిపాలిటీ వారు రోజు తీసుకుపోయే విధంగా చూడాలని హెడ్మాస్టర్, వార్డెన్ సూచనలు చేశారు. బాలికలు రుతుక్రమ పరిశుభ్రతను పాటించాలని , భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవాలని అన్నారు. హెడ్మాస్టర్, వార్డెన్ పాఠశాలలో ఉన్న ఏఎన్ఎం పిల్లలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వెంటనే యు.పి.హెచ్సికి లేదా ప్రభుత్వ జనరల్ హాస్పటల్ కు తీసుకొని వెళ్లాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ మంగమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసయ్య వార్డెన్ అనిత, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, అనుష ఉపాధ్యాయులు హాజరు అయ్యారు.

తెలంగాణ అసెంబ్లీ లో రామగుండం ఎమ్మెల్యే స్పందన

రామగుండం జులై 23, నిజం న్యూస్.లాస్య నందిత మరణం కంటోన్మెంట్ ప్రజానీకానికి తీరని లోటు,యువ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం కంటోన్మెంట్ ప్రజానీకానికి యువ నాయకత్వానికి తీరని లోటు.సాయన్న ముగ్గురు కూతుర్లలో చిన్నవారైనా లాస్య మొదటగా 2015లో, టికెట్ నుంచి వార్డ్ నెంబర్ గా పోటీ చేయడం ,2016 లో కవాడీ గూడ కార్పొరేటర్ గా పోటీ చేసి వారి ప్రజాజీవనాన్ని మొదలుపెట్టడం జరిగింది.తదనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సాయన్న కి వారి కుటుంబ సభ్యుల ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు సేవలందించాలని భావించి చాలా చురుకుగా ఆ ప్రాంత ప్రజలకు సేవలందించిన వ్యక్తిగా పేరు గాంచారు.కంటోన్మెంట్ ప్రజలకు సేవలందించాలని ఆలోచనలో భాగంగా నందిత సాయన్న వారసులుగా.. ముందుకు సాగాలని ఆ పార్టీ ఆలోచన చేయడం,సాయన్న అనారోగ్యంతో మరణించడం,రెండు సంవత్సరాల కంటే ముందేలాస్య తండ్రి సాయన్న కోరిక మేరకు ఇంకా ప్రజా జీవితంలో ఇంకా వేగంగా మెరుగైన రీతిలో పనిచేయడానికి సాయశక్తుల పని చేశారు.స్థానికంగా గొప్ప గుర్తింపు కూడా సాధించడం జరిగింది.అనారోగ్యంతో సాయన్న మృతిచెందగా.. ఆయన వారసులుగా లాస్య కుటుంబ పరంగా మరి వారందరూ ఆలోచన చేసి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేసి చిరుప్రాయంలోనే పెద్ద మెజారిటీతో గెలుపొందారు. దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదంలోనే వారు మన%శీ%దరి దగ్గర నుంచి దూరం కావడం చాలా విషాదకరం.సాయన్న వారసత్వాని కొనసాగిస్తూ కుమారి లాస్య నందిత కంటోన్మెంట్ ప్రజలు మన్నానలు పొందుతున్న తరుణంలో ఆకస్మికంగా మరణించడం వారి కుటుంబానికి కాకుండా కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు. ఈ సందర్భంగా.. వారి కుటుంబ సభ్యులకి వారి అభిమానులకు ,ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

రామన్నగూడెం సీసనల్ హెల్త్ క్యాంప్

ఏటూరునాగారం జూలై 23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: వర్షాకాలం సీసనల్ వ్యాధులను ముందస్తుగా గుర్తించడానికి రామన్నగూడెం గ్రామంలో డాక్టర్ ఏ ఎన్ ఎమ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టర్ సూచరిత చే హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వానాకాలం లో డెంగ్యూ,చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్ లాంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున జ్వర లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలను సేకరించి పరీక్ష కేంద్రానికి తరలించారు. అనంతరం భాదితులకు మందులు అందించి దోమల నివారణ,వాటి వలన వచ్చే వ్యాధుల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ సూచరిత మాట్లాడుతూ దోమల నివారణకు ఇంట్లో కాలిగా ఉండే డ్రంబుల్లో,టైర్లలో, నీటిని నిల్వ ఉంచడం వలన దోమలు పెరిగే అవకాశం ఉందని, వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని, వేడి చేసిన నీటినే త్రాగాలని, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి నగర మేయర్

రామగుండం జూలై 23, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా : రామగుండం కార్పొరేషన్ లోని,ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ సూచించారు . కరీ%శీ%నగర్ కేంద్రంగా పని చేస్తున్న ప్రతిష్టాత్మక వైద్య సంస్థ మెడికవర్ ఆద్వర్యంలో మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో .. మున్సిపల్ కార్మికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీ కాంత్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నలభై సంవత్సరాల వయస్సు దాటిన వ్యక్తులు కనీసం ఏడాదికి ఒక సారి అన్నిరకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చాలా మందికి హృద్రోగ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ శిబిరంలో గుండె జబ్బులపై ప్రధానంగా దృష్టి సారించి బీపీ , షుగర్ పరీక్షలతో పాటుగా, ఇ సి జి , 2 డి ఎకో పరీక్షలు కూడా ఉచితంగా చేస్తుండడం పట్ల మెడికవర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ను అభినందించారు. నగర పాలక సంస్థ కార్మికులు , ఉద్యోగులతో పాటు కార్పొరేటర్లు,వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మెడి కవర్ ఆసుపత్రి సిబ్బందిని కోరారు. వైద్య పరీక్షల కోసం వివిధ ఆసుపత్రుల చుట్టూ తిరిగి డబ్బు , సమయం వృధా చేసుకోకుండా నగర పాలక సంస్థ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. వ్యాధుల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో గ్లౌజులు,మాస్కులు, షూలు ధరించాలని కోరారు. నిరంతరం నగర పారిశుద్ధ్య నిర్వహణలో పాలు పంచుకునే కార్మికులు జబ్బుల బారిన పడే అవకాశం ఎక్కువ ఉంటుందని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత పరీక్షలతో పాటు, ఉచిత మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలడానికి ఎక్కువ అవకాశం ఉన్న నేపథ్యంలో వ్యాధి లక్షణాలు ఉన్నా , లేక పోయినా మెడి కవర్ ఆసుపత్రి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకొని ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉన్నాయని మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు గుర్రం కిరణ్ తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 300 మంది మున్సిపల్ ఉద్యోగులు , కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ నాగ రాజు , ఆర్థో పెడిక్ వైద్య నిపుణులు వేణుగోపాల్ ,వైద్యులు హర్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కన్సల్టేషన్ సేవలు అందించారు. మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ , హరీష్ , యూనస్ , మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని సమన్వయం చేశారు.

అంతరాష్ట్ర సరిహద్దు సిర్వాంచ బ్రిడ్జ్ మరియు అర్జున్ గుట్ట ఫెర్రి పాయింట్ ను సందర్శించి ప్రాణహిత వరద ఉధృతి పరిశీలించిన సీపీ

- భారీ వర్షాల వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

రామగుండం జూలై 23, నిజం న్యూస్.భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణహిత,గోదావరి వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తుంది కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) ఆదేశించారు. మంచిర్యాల జోన్ కోటపల్లి మండలం లోని అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్, అర్జున్ గుట్ట వద్ద ఉన్న ఫెర్రి పాయింట్ సందర్శించి ప్రాణహీత వరద ఉధృతి ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రాణహిత వరదల వలన తలెత్తిన పరిస్థితులను పర్యవేక్షించి పరివాహక ప్రాంత చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయి. ఎలాంటి అవసరమైన సహాయ చర్యలు అందించేందుకు తెలుసుకోవడం కోసం ఈ ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు.వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు,ఒక వాటర్ బోటు,వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల ఫై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు.భారీ వర్షాల,వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. అత్యవసరమ యితే తప్ప బయటకి రావద్దని ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని,జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ తదితరులు ఉన్నారు.

బదిలీ పై వచ్చిన యస్. ఐ ని, మర్యాదపూర్వకంగా కలసిన బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు

బయ్యారం:జులై.23.(నిజం చెపుతాం)మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బదిలీపై వచ్చిన ఎస్సై కె. తిరుపతిని మంగళవారం ప్రెస్ క్లబ్ బయ్యారం (రిజిస్ట్రేషన్ 348/2021) వారు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి మాట మంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జర్నలిస్టులు, పోలీసులు పరస్పర సత్సహకారంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఎప్పుడు అందుబాటులో ఉంటూ మండల ప్రజలకు మంచి సర్వీసును ఇచ్చేందుకు ప్రెస్ క్లబ్ వారు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ ,ఇతర కార్యవర్గ సభ్యులు, నాయిని ఇంద్రారెడ్డి, షేక్.జిలాని, వినయ్, వెంకట్రావు ,మునేందర్ ,కపిల్ ప్రకాష్ రెడ్డి ,స్వామి, సంపత్, చంద్రమౌళి,వెంకటేశ్వర్లు ,మంగు ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన మంత్రి కొండ సురేఖ

వరంగల్ ప్రతినిధి జులై 23 నిజం న్యూస్ తెలంగాణ శాసనసభ సమావేశాల ప్రారంభ సందర్భంగా శాసనసభ సమావేశాలకు శాసనసభకు చేరుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసిన అటవీ పర్యావరణ దేవాదయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజల క్షేమం కోసం రాష్ట్ర ప్రజల కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ శాసనసభ సమావేశాలు మరియు బడ్జెట్ తెలంగాణ ప్రజలకు అభివృద్ధి చెందే దిశగా ముఖ్యమంత్రి శాసనసభ సమావేశాలు జరుగుతాయి అన్నారు

దళిత గిరిజన సమస్యలపై అసెంబ్లీలో రెండు రోజులు చర్చించాలి

- దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని కేటాయించాలి.

- దళిత, గిరిజనులకు అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి.

మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగారావు.

చెన్నరావుపేట రిపోర్టర్ జూలై 23(నిజం న్యూస్) దళిత గిరిజనుల సమగ్ర అభివృద్ధిపై రెండు రోజులు అసెంబ్లీలో చర్చించి కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని యుద్ధ ప్రాతిపదికన అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే దళిత అభివృద్ధి శాఖకు వెంటనే మంత్రిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కేటాయింపు చట్టం 2017 దళితుల జనాభా 18 శాతం ప్రకారం నిధులు కేటాయించాలని కోరుతున్నాము. దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలను అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలన్నారు ఎస్సీ అభివృద్ధి శాఖకు మరియు ఎస్సీ గురుకుల సొసైటీలకు తగినన్ని నిధులను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజా సమస్యలను సజావుగా తీరుస్తున్న కోయగూడా గ్రామ పంచాయతీ

ఏటూరునాగారం జూలై 23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కోయగూడా ఎల్లపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పంచాయతీ ఆధీనంలో ఉన్న ప్రతి గ్రామ సమస్య ను సకాలంలో తీరుస్తున్న కోయగూడా ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది. రోడ్ల మీద ఉన్న వర్షపు నీరు, మురికి కాలువలు, దోమల నివారణ పిచికారీ మందు,హెల్త్ క్యాంపు, మిషన్ భగీరథ పైపు లైన్లు లేకేజ్ ఉన్న చోట మరమ్మత్తులు,వీధి లైట్ల వెలుగులు, నిర్వహిస్తూ నెలకొన్న ప్రతి పనిని పూర్తి చేసి గ్రామ ప్రజల సమస్యలు తీరుస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని మెచ్చుకుంటున్నారు.

జిల్లా మరియు మండల సమగ్ర అభివృద్ధిపై నిరంతర పోరాటం

తొర్రూరు జూలై 23(నిజం న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్లో జిల్లా సమితి పిలుపుమేరకు ఈరోజు జిల్లా సమగ్ర అభివృద్ధికై మరియు మండల సమగ్ర అభివృద్ధికై పట్టణ కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న సమస్యలు రైతుగా కార్మికుల సమస్యలు కొత్త రేషన్ కార్డ్స్, ఒంటరి మహిళ వృద్ధాప్యం పెన్షన్స్, ఆకాంక్షలు లేకుండా రుణమాఫీ,పోడు భూములు,ఇందిరమ్మ ఇండ్లు తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూములు పేదలకు ఇవ్వాలని అంతర్గత రోడ్లు,డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డంపింగ్ యాడును ఏర్పాటు చేయాలని గ్రీన్ ల్యాండ్ లా పరిరక్షణకై మరియు మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులకు విధులు విడుదల చేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడలని వారు కోరారు అలాగే ఈనెల 31న జిల్లా సమగ్ర అభివృద్ధికై చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిపేరబోయిన కిరణ్ కుమార్, వ్యవసాయ కార్మిక జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, సిపి పట్టణ నాయకులు ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, బిక్షపతి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ లో సమస్యలను పరిష్కరించాలని ఆర్డివో కి వినతి

గార్ల, జులై 23, నిజం న్యూస్:- గార్ల ప్రభుత్వం సిహెచ్ సి హాస్పిటల్ లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు లు కోరారు. స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ ను మంగళవారం పరిశీలించడానికి వచ్చిన ఆర్డివో ఎల్.అలివేలు, జిల్లా పంచాయతీ అధికారి జె.హరిప్రసాద్ లకు సిపిఎం, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో హాస్పిటల్ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 50 వేల మంది కి పైగా ఉన్న ఏజెన్సీ మండలం లో ప్రధానంగా ఉన్న సిహెచ్ సి హాస్పిటల్ లో అన్ని వసతులు ఉన్నప్పటికి వైద్యులు, మరియు సిబ్బంది లేకపోవడం వలన రోగులకు వైద్యం అందక ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. 5 కోట్ల వ్యయంతో అన్ని రకాల వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలతో హాస్పిటల్ నిర్మాణం చేసిన జిల్లా వైద్య అధికారులు వైద్యులు, సిబ్బందిని నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వైద్యులు లేక ఖమ్మం, మానుకోట జిల్లా కేంద్రాలకు వెళ్ళి ప్రాణాలు కాపాడు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా కలెక్టర్ అద్వైత్వ కుమార్ సింగ్, డి యం అండ్ హెచ్ వో లు స్పందించి వైద్యులని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు భూక్య హరి నాయక్, కందునూరి ఈశ్వర్ లింగం, సంగు నాగరాజు, యం.శాంతి కుమార్, ప్రవీణ్, కోటయ్య, సత్యనారాయణ రెడ్డి, జి.మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎం రఘునందన్ రావు ఐఏఎస్ ను కలిసిన మార్నేని రవీందర్ రావు

వరంగల్ ప్రతినిధి జూలై 23 నిజం న్యూస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ లో తెలంగాణ వ్యవసాయ సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం రఘునందన్ రావు ఐఏఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ రుణమాఫీ అమలుపై మరియు కొత్త పంట రుణాలపై చర్చించడం జరిగింది. మార్నేని రవీందర్ రావు తో పాల్గొన్న వారు అదిలాబాద్ డిసిసిబి చైర్మన్ బొజారెడ్డి ఆత్మకూరు ఫాక్స్ చైర్మన్ రవీందర్ రావు పాల్గొన్నారు

బయ్యారంలో వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన

- రైతులకు సలహాలు,సూచనలు.

బయ్యారం :జులై.23.(నిజం చెపుతాం)మండలంలోని బయ్యారం గ్రామంలో పశుల వెంకన్న వెదజల్లే పద్ధతిలో నాటిన పొలాన్ని కె.వి.కే మల్యాల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు,బి.క్రాంతి,రాంబాబు,నీలం కిషోర్ మండల వ్యవసాధికారి బానోతు రాంజీ సందర్శించడం,జరిగినది .విత్తనాలు వెదజల్లే 30 రోజులు కావస్తుంది రైతు దగ్గర నుంచి పూర్తి వివరణ తీసుకొని వారికి ముఖ్యంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.ఇందులో ముఖ్యంగా కలుపు నివారణకు సమస్య ఎట్లా అధికమించవచ్చో రైతులకు శాస్త్రవేత్తలు తెలపడం జరిగింది.కలుపు యజమాన్యం, ఎరువుల యజమాన్యాన్ని ఎలా చేపట్టాలో రైతులకు వివరించడం జరిగినది. అలాగే బంజర తండాలో అజ్మీర సక్రు మిర్చినారును పరిశీలించడం జరిగినది. గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు మిర్చినారు బాగా చనిపోవడం జరుగుతుందని, రైతులు చెప్పుకోవడం జరిగినది. దీనికి బ్లూ కాపర్ లీటర్ నీటిలో శాస్త్ర వేత్తలకు రైతులకు మూడు గ్రాముల చొప్పున ,లేదా రీడో మిల్ లీటర్ నీటిలో రెండు గ్రాముల చొప్పున . లేదా ప్లాంటోమైసిన్ పంపుకు పది గ్రాముల చొప్పున కలిపి తడిచేటట్లు పీచికారి చేయవలెనని సూచించారు. బయ్యారం మండలంలో దాదాపుగా వెదజల్లే పద్ధతి 3 వేల ఎకరాలకు సాగవుతుందని శాస్త్రవేత్తలతో వ్యవసాయ అధికారి చెప్పడం జరిగినది . అజ్మీర సక్రు వేసిన జీలుగ , వరి నారుని,క్షేత్రాలను,సందర్శించడం జరిగినది . రైతులు అజ్మీర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ మాట -అంగన్వాడీ బాట

బయ్యారం :జులై.23.(నిజం చెపుతాం)రామచంద్రాపురం అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం రామచంద్రపురం వన్, టూ కొత్త తండా సెంటర్లలో ఘనంగా అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులకు మీటింగ్ నిర్వహించి, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ పిల్లలకు ఆటపాటలతో విద్యను అంగన్వాడీ కేంద్రంలో అందిస్తారు కాబట్టి అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ స్వామి ,ఏఎన్ఎం సుజాత, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మబాట కార్యక్రమం

- ఏ సి డి పి ఓ జి .ఇందిరమ్మ

తొర్రూర్ జులై 23(నిజం న్యూస్) మాటేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం లో ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ. జి . ఇందిరమ్మ మాట్లాడుతూ పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తల్లిదండ్రులను మరియు గ్రామస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రీ స్కూల్ కార్యక్రమాలను వినియోగించుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించడమే అంగన్వాడి యొక్క లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ జి. సునీత గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు బొంతుపల్లి అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రీ స్కూల్ యూనిఫార్మ్స్ ఇవ్వడం జరిగింది.

కురవి ఆశ్రమ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోతు కిషన్ నాయక్ డిమాండ్.

కురవి,నిజంచెపుతాం,జూలై, 23: కురవి ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది., సర్వేలలో అనేక సమస్యలు బయటకు వచ్చాయి ఇరుకు గదిలో విద్యార్థులు నిద్రిస్తున్నారు,ఆశ్రమ పాఠశాల నూతన భవనం వెంటనే పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసి ఆశ్రమ పాఠశాల బిల్డింగ్ ని పూర్తి చేసి విద్యార్థులకు అప్పగించాలని,గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో అత్యధికంగా గిరిజనులు నివసిస్తా ఉన్నారు అని అన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్నట్టువంటి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేని యెడల గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసనఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారన్నారు.ఇప్పటికైనా సంబంధించిన అధికారులు గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు బానోత్ దేవా నాయక్,ప్రజా సంఘ నాయకులు కట్ల కృష్ణయ్య,రాజా, తదితరులు పాల్గొన్నారు.

చెరువులను తలపిస్తున్న ఫిరోజ్ నగర్ నుండి ముద్విన్ ప్రధాన రహదారి

- చెరువులను తలపిస్తున్న ఫిరోజ్ నగర్ నుండి ముద్విన్ ప్రధాన రహదారి

మాడ్గుల జూలై 23 (నిజం చెపుతాం) మాడ్గుల మండలంలోని ఫిరోజ్ నగర్,నాగిళ్ళ ప్రధాన రహదారి నుండి కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామానికి నిత్యావసర వస్తువులు తెచ్చుకోవాలంటే ఇరు గ్రామాల ప్రజలకు చినుకు పడిందంటే తప్పని తిప్పలని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.గత ప్రభుత్వంలో ఇదే రోడ్డుని మరమ్మతులు చేసిన సంవత్సర కాలంలోనే మరల గుంతల మాయంగా మారిందనిఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మాడ్గుల మండలం,కడ్తాల్ మండలాలకు మార్గ మధ్యలో ఉన్న ఈ రోడ్డు వెంట రోజుకు వందల సంఖ్యల వాహనాలు నడుస్తుంటాయి.మండలానికి అన్ని వసతులు ఉన్న ముద్విన్ గ్రామానికి నాగిలను ఫిరోజ్ నగర్ నుండి పోయే ప్రధాన రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులకు చినుకు పడితే ఆ రాహదారి వెంట వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఇరు గ్రామాల ప్రధాన రహదారితో వాహనదారులు,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించి బీటీ రోడ్డు నిర్మించాలని ఇరు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

కార్మికుల్లో కొత్త వెలుగు నింపిన కేంద్ర బడ్జెట్.

- బి.ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి పి మోహన్ రెడ్డి.

సంగారెడ్డి జూలై 23 (నిజం చెపుతాం)మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్మిక లోకానికి కొత్త వెలుగు నింపిన విధంగా ఉందని బీ.ఎం.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.మంగళవారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 500 పెద్ద తరహా పరిశ్రమల్లో కోటి మందికి ఉద్యోగాల కల్పన వల్ల దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన కల్పించినట్లు అయిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.వంద నగరాలలో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు విస్తృతస్థాయి పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మాణం పి.పి.పి విధానంలో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం,నిరుద్యోగుల కోసం మూడు పథకాలు పీఎం ప్యాకేజీ లో భాగంగా మూడు ఉద్యోగ అనుసంధాన ప్రోత్సాహకాలు ప్రశంసించే విధంగా ఉన్నాయన్నారు.ఈ.పీ.ఎఫ్ నమోదు ఆధారంగా వీటి అమలు తీరు సంఘటిత రంగంలో చేరిన తొలిసారి ఉద్యోగులకు ఒక నెల జీతం మూడు వాయిదాలలో చెల్లింపు కార్మికులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను శక్తినిచ్చే బడ్జెట్ గా ఉందని అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా చిరు వ్యాపారుల ఎం.ఎస్.ఎం ఈ ల భివృద్ధికి కొత్త బాటలు వేశారని అన్నారు.మౌలిక తయారీ రంగాల్లో బలోపేతం చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయడం కార్మిక రంగానికి సంతోషకరమైన బడ్జెట్ అని ఆయన అన్నారు. బడ్జెట్ అంతా బాగున్నా పన్ను రాయితీని ఐదు లక్షలకు పెంచకపోవడం కార్మికులోకానికి నిరాశపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మొత్తానికి మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్మికుల్లో కొత్త ఆశ చిగురించే విధంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు ఐటీ ఉద్యోగులకు పనిగంటలను 14 గంటలకు పెంపును

- వెంటనే ఉపసంహరించుకోవాలిని భారతీయ మజ్దూర్ సంఘ్:తెలంగాణ రాష్ట్ర
- అధ్యక్షులు కలల్ శ్రీనివాస్ డిమాండ్

సంగారెడ్డి జూలై 23 (నిజం చెపుతాం)మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మండలంలో ఉన్న ఎంఆర్ఎఫ్, బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో నంది కంది పరిశ్రమల లో బి ఎం ఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా జండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కర్ణాటక ఐటీ సంస్థలయాజమాన్యాలు ప్రభుత్వానికి, 14 పనిగంటలు ప్రతిపాదనలను పంపగానే కాంగ్రెస్ ప్రభుత్వంవెంటనే మరో ఆలోచన లేకుండానే వాటి అమలుకు సిద్ధమైందిని విమర్శించారు. ఈ సవరణ బిల్లుచట్టమైతే మూడు షిఫ్టుల స్థానంలో రెండు షిఫ్టుల విధానం వస్తుందని దీనితో ఐటీ రంగంలో పనిచేసే 20 లక్షల మంది ఉద్యోగుల్లో మూడో వంతు మందిని తీసేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులపై పనిఒత్తిడి పెరుగుతుందని, రోజు అదనంగా పనిచేస్తేపలు అనారోగ్యసమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు కార్మికుడి వ్యక్తిగత జీవితాన్ని హరించేలా, ప్రాథమిక హక్కులను కాలరాసేలా కర్ణాటక ప్రభుత్వం నిబంధనలు తేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగులపై పనిఒత్తిడి పెరుగుతుందని, పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని దీనితో ఉద్యోగ కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల గురవుతారని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా బి.ఎం.ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని కర్ణాటక ప్రభుత్వాన్ని చూసి మిగతా ప్రభుత్వాలు కూడా ఈ విధానాన్నితీసుకువస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ ప్రదీప్కుమార్, యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో యూనియన్ ప్రధానకార్యదర్శి నరసింహులు ప్రభాకర్, నర్సింగరావు, ఆంజనేయులు, కాశీనాథ్ రెడ్డి, అబ్దుల్లా, లక్ష్మణ్,అంజిరెడ్డి, అంబదాస్, శంకర్, యాదగిరి మరియు ఎంఆర్ఎఫ్ బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో, ఎంఆర్ఎఫ్ అంకెనపల్లి పరిశ్రమల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా బొగత లో విషాదం

వాజేడు (ములుగు) జూలై/23 మండలంలో బొగత జలాశయంలో పడి వరంగల్,ఎనామాముల ప్రాంతా నికి చెందిన యువకుడు దుర్మరణం చెందాడు. భారీ వర్షాల వాగు ఉధృతం అధికంగా ఉంది. ఎంత కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నా సందర్శకులు కాపలా వారి కళ్ళు గప్పి నీటిలో దిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఎవరో ఒకరు మృతి చెందుతున్నారు.

ఇది కుర్చీ బడ్జెట్ బచావో బడ్జెట్

- ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి జూలై 23 నిజం న్యూస్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్ అని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఎన్ డి ఏ ప్రభుత్వం నిలవడానికి బీహార్ ఏపీ లకు థాయిలాలు అన్నారు. తమకూటమి నిలిపెందుకే సంతృప్తి బాధ రాజకీయాలు అనవసరిస్తున్నారని విమర్శించారు ఇదంతా బిజెపి క్విడ్ ప్రో కో వ్యవస్థను నడుపుతున్నట్లు ఉందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేకపోవడం బాధాకరమని గత పది హేళ్లలో బిజెపి బీఆర్ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఓవర్ ఆల్ యూనిట్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇక్కడి ప్రాజెక్టులకు జాతీయ హోదా బిజెపికి పట్టవని విమర్శించారు తెలంగాణ పుట్టుకను ఇష్టపడని ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలంగాణపై వివక్ష కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు నిర్మల్ సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మరోసారి తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించారని ప్రతిసారి లాగే ఈసారి కూడా కేంద్రం తెలంగాణ పట్ల సాధించిందని పేర్కొన్నారు తెలంగాణ ప్రజలకు బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లతో పాటు ఇక్కడ గెలిచిన బిజెపి ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు గత పది ఏళ్లలో బిజెపి బీఆర్ఎస్ లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసి ఉన్నారని దీనిని తాము ప్రతి పట్టిస్తామని పార్లమెంటులో మా వాని వినిపిస్తామని కడియం కావ్య అన్నారు

అమ్మ మాట అంగన్వాడి బాట

కేశంపేట జూలై 23 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలో వేముల నర్వ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ టీచర్ భారతమ్మ మాట్లాడుతూ ఆటపాటలతో విద్యను అందించడానికి పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రసన్న లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్ భారతమ్మ, అంగన్వాడి సహాయకురాలు శ్రీలత ,తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ఉందాం

- శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి

కేశంపేట జులై 23(నిజం చెపుతాం)కేశంపేట మండలంలోని అర్హులైన దివ్యాంగులందరికీ సుమారుగా 400 బస్సు పాసులు ఉచితంగా అందజేసిన శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ కేశంపేట్ మండల ఇంచార్జ్ సూరమొని యాదయ్య, విహెచ్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, విహెచ్పిఎస్ మండల మహిళా ఇంచార్జ్ మమత, హైదరాబాద్ టిఎస్ఆర్టిసి వన్ డిపో పి.హెచ్.సి బస్సు పాస్ ఇంచార్జ్ శ్రీరామ్, మాజీ సర్పంచ్ శివయ్య, నర్సింలు, యాదయ్య, బాబయ్య, సత్యం, లక్ష్మయ్య, టైలర్ యాదయ్య, శంకర్, రామచంద్రయ్య, రామచంద్ర, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి లక్ష వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం:ధర్మశెట్టి రవీందర్

జిన్నారం జులై 23 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని మంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఎల్లమ్మ గూడెం గ్రామ మాజీ సర్పంచ్ ధర్మశెట్టి రవీందర్ ఒక లక్ష వెయ్యి రూపాయల చెక్కును ఈరోజు శివాలయ గుడి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను.. జయప్రదం చేయండి

- చర్ల శబరి ఏరియా కమిటీ.. కార్యదర్శి అరుణ

చర్ల జూలై 23(నిజం న్యూస్) జూలై 8 నుండి ఆగస్టు 3 వరకు గ్రామ గ్రామాన పట్టణాల్లో శృత కొనసాగిస్తున్న నిర్బంధ క్యాంపియన్ " ఆపరేషన్ కగార్ " దాడుల మధ్యనే జయప్రదం చేయండని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు సమ సమాజ స్థానం కోసం అమూల్యమైన ప్రాణాలను అర్పించిన వీర యోధులు జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఉదయం బరువెక్కుతుంది అదే సమయంలో శత్రువుపై వర్గ కసి పెరుగుతుందని పేర్కొన్నారు ప్రజా యుద్ధంలో ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడం హిమాలయ పర్వతాల కన్నా గొప్పది అదే దోపిడి వర్గాల కోసం చావడం కోడి ఈక కన్నా హీనమైనది. రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న ప్రతిఘాతుక కుండ్ వ్యూఆత్మక దాడుల్లో భాగమై న ఆపరేషన్ కగార్ ఎదిరిస్తూ ఓడిస్తూ నింగికేగిన ధ్రువతారల స్మృతిలో ప్రతి సంవత్సరం జూలై ఆగస్టు 3 వరకు అమరవీరుల సంస్మరణ సభల్ని జరిపి వారి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిభ ను భూను తాం. ఈ వారాన్ని కూడా విప్లవ దృఢ సంకల్పంతో జరపాలని కోరుతున్నాం. పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి శత్రువు ఎక్కువ పెట్టిన విప్లవ ప్రతి ఘాతుక వ్యూహాత్మక సూరజ్ కుండ్ ఆపరేషన్ కగార్ దాడులను తిప్పికొడుతూ ప్రజా యుద్ధాన్ని రోగమింపజేస్తున్న గ్రామంలో దేశవ్యాప్తంగా గత సంవత్సర కాలంలో దాదాపు 200 మంది కామ్రేడ్స్ తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు.ఇందులో డి ఆర్ సి 2 కంపెనీ కమాండర్. ఆర్ సి ఎం కామ్రేడ్ శ్రీధర్. కామ్రేడ్ శంకర్. డీవీసీఎం కామ్రేడ్ వర్గేష్. సి.వి.సి.విఎం కామ్రేడ్ మంగు. డివీ సీఎం.కామ్రేడ్ జోగన్న ఆర్.సి.యం కామ్రేడ్ వినయ్.సి వై పిసీఎం. కామ్రేడ్ మణిరాం. పీసీ సీఎం కామ్రేడ్ రజిత. ఏసియన్ కామ్రేడ్ బుదురాం. పి ఎం. కామ్రేడ్ రాజు. పీఎం కామ్రేడ్. మా డవి చిత్రు. ప్రజా సంఘం కామ్రేడ్ పాలి(విప్లవ. మహిళా సంఘం)లు ఉన్నారు తెలంగాణ ప్రజలను నయవంచనకు గురిచేసిన విఆర్ఎస్ పార్టీ అధికారాన్ని మార్చి బుద్ధి చెప్పారు ఆరు గ్యారెంటీలతో పోయి 7 గ్యారెంటీ ప్రజాస్వామ్యం అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు నెలలు గడవకుండానే ప్రజాస్వామ్యాలపై అవినీతి అక్రమాలపై బ్రాహ్మణీయం హిందుత్వం మతోన్మదంపై పోరాడుతున్న వారిపై ప్రభుత్వం నియంతృత్వ పాచిజాన్ని ప్రశ్నిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామిక లౌకిక శక్తులపై దాడులు చేస్తున్నారు సభలు సమావేశాలు నిర్వహించకుండా నిషేధాజ్ఞలు విధిస్తున్నారు మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపి ఎన్కౌంటర్లకు పాల్పడుతున్నారు అమాయక ప్రజలను మావోయిస్టులకు పేరుతో అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు అని పేర్కొన్నారు ఈ పాసిస్టు ఆపరేషన్ కగారును ఓడించడమే అమరులకు నిజమైన నివాళి అని పత్రిక ప్రకటన విడుదల చేశారు

వృత్తికి న్యాయం చేసిన ఎమ్మెల్యే

- ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీ కి ఆపరేషన్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం జూలై 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ డాక్టర్ కొరత ఉండడంతో గర్భిణీ స్త్రీ పురిటినొప్పులతో ఇబ్బంది పడుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వెళ్లి గర్భిణీకి సంబంధించి రిపోర్ట్స్ పరీక్షించి వారికి ఆపరేషన్ చేయాలని డ్యూటీ డాక్టర్ తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆపరేషన్ చేసి పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. ఎమ్మెల్యే నన్న హోదా మరిచిపోయి తను చదువుకున్న చదువుకి నమ్ముకున్న వృత్తికి గౌరవిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించిన శాసనసభ్యులు వెంకట్రావు ని పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో వైద్యుల కొరత ఉన్న విషయాన్ని ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లామని వీలైనంత త్వరగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నియామకం పూర్తిచేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అవకాశం ఉన్న మేరకు తన జీవితం ఏ రూపాలోనైనా ప్రజాసేవకే అంకితం ఇచ్చేందుకు సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యేగా ఉన్న ఇంకా ఉన్నత పదవిలో ఉన్న ప్రజలకు సేవలు అందించడం కోసమేనని ఆయన స్పష్టం చేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలి

భద్రాచలం జూలై 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి ముంపు పరివాహక ప్రాంతాలలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు, స్థానికతను పాటించి అప్రమత్తంగా ఉండి 24 గంటలు ముంపునకు గురి అయ్యే ప్రజలకు సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు (మలేరియా మరియు ఫైలేరియా) గోదావరి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అమర్ సింగ్, వైద్యులకు సూచించారు. మంగళవారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని అదనపు వైద్య శాఖ అధికారి చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా ముంపు ప్రాంతాలలో పనిచేసే డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తాకిడికి మరియు ముంపునకు గురి అయ్యే గ్రామాల గిరిజన ప్రజలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది కలగకుండా వారిని ముందుగానే గుర్తించి, దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేర్పించి డెలివరీ అయ్యే వరకు తగు జాగ్రత్తలు తీసుకొని వైద్య పరీక్షలు చేస్తూ ఉండాలని అన్నారు. అలాగే గ్రామాలలోని గిరిజన ప్రజలకు వైరల్ ఫీవర్ పట్ల అలసత్వం వహించకూడదని, అందరికీ రక్త పరిక్షలు చేసి తగినన్ని మందులు అందించాలని, పునరావాస కేంద్రాలలో ఉండే కుటుంబాలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన డాక్టర్లకు ఆదేశించారు. వరద తాకిడికి గురి అయిన గ్రామాలలో తప్పనిసరిగా బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, అలాగే దోమల మందు పిచికారి చేయాలని, గ్రామాలలో మురికి నీరు నిలువ ఉండకుండా చూసే విధంగా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్

- ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం జూలై 23(నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలకు గోదావరి వరదకు సంబంధించిన హెచ్చరికలను తెలియజేయడానికి, ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తున్నది, లేనిది ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ ఆదేశానుసారం పరిశీలించడం జరిగిందని డీఎస్ఓ ప్రభాకర్ రావు అన్నారు.మంగళవారం నాడు ఉదయం ఐటీడీఏ కార్యాలయంలో ని వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ లోని సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ కు గోదావరి వరదల హెచ్చు,తగ్గుల వివరాలు తెలుసుకోవడానికి ముంపునకు గురి అయ్యే వివిధ మండలాలు, గ్రామాలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద తాకిడి గురి అయ్యే జిల్లాల ప్రజలు ఫోన్ ద్వారా తెలుసుకుంటూ ఉంటారని, సిబ్బంది ప్రతీది వారి యొక్క ఫోను నంబరు, సమయము, వారి యొక్క పేర్లు, గ్రామము, మండలం, జిల్లా, తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని, వారు కోరిన గోదావరి యొక్క హెచ్చు,తగ్గుల వివరాలు తప్పనిసరిగా వారికి తెలపాలని, అలా చేస్తున్నది లేనిది రిజిస్టర్ ను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. సిబ్బంది మాత్రం ఫోన్ చేసిన ప్రతి ఒక్కరికి ఓపికతో గోదావరి యొక్క హెచ్చు,తగ్గుల సమాచారము తెలియజేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విధులలో ఉన్న సిబ్బంది రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాస్, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

గత పాలకులని పచ్చి అబద్ధాలు

- గోదావరి ముంపుకు శాశ్వత పరిష్కారం చూపుతామని మోసం
- కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కార మార్గాలు చూపాలి
- పెద్దవాగు ప్రాజెక్టు గండి బిఆర్ఎస్ తప్పిదమే
- వరదలు, వర్షాలతో నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకోవాలి
- కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాచలం జూలై 23 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పదేళ్లపాటు పరిపాలన సాగించిన గత పాలకులు పచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ప్రధానంగా గోదావరి ముంపు ప్రాంతాలకు ప్రత్యేక కాలనీలు కట్టించి శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని హామీ ఇచ్చి వంచనకు గురిచేశారని, 2022 గోదావరి వరదల సమయంలో వరదబాధితులనుపరామర్శించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ తన నోటిద్వారా ఇచ్చిన వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేకపోయారని సిపిఐ జిల్లా కార్యదర్శిఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గోదావరి వరదలు, వర్షాల కారణంగా ఇబ్బందుల్లో పడిన భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన సిపిఐ ప్రతినిధి బృంధంతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సుభాష్నగర్ కాలనీ శివారు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పలువురు ప్రజలు వచ్చి సమస్యలను ఎకరవు పెట్టారు. వరదలు, వర్షాలు వచ్చి ఈ ప్రాంతం బురదమయంగా, రాత్రిపూట భయానకంగా మారుతోందని, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు ఎవ్వరూ గా పట్టించుకోవడం లేదని వా పోయారు. దీంతో స్పందించిన పాషా అక్కడి నుండే నేరుగా గ్రామపంచాయితీ ఇఓ శ్రీనివాసరావుకు ఫోన్ చేసి డ్రైన్లు, రోడ్లు, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో త్వరలో నివేదికలు తయారు చేసి పనులు ప్రారంభిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి ముంపుకు గురయ్యే కాలనీలను మెరక ప్రాంతంలో అత్యుధునిక జం హంగులతో నిర్మిస్తామని చెప్పారని, ఆ మాట వారు అధికారంలో ఉన్నంత కాలం నెరవేర్చలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శివారు ప్రాంతాల్లోనికి నీరు వస్తుందని, స్లూయూస్ల లీకుల వల్ల నీరు కాలనీల్లోకి ప్రవేశిస్తుందని చెప్పారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మీ ప్రభుత్వానికి కోరారు. ముంపు కాలనీల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కార మార్గాలు చూపాలన్నారు. బూర్గంపాడు, అశ్వాపురంతో పాటు దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో వరదలు, వర్షాల వల్ల పత్తి, వరి పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతాంగాన్ని, ఇళ్లు దెబ్బతిన్న పేద 1. ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టు గండి పడిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని సరైన పద్ధతిలో నిర్వహణ చేయక పోవడంతోనే ఈ దుస్థితి ఎదురైంది. వారి తప్పిదం వల్ల కోట్లాది రూపాయల నష్టం వాటిల్లడంతో పాటు ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం పెద్దవాగు ప్రాజెక్టు మరమ్మత్తులు చేయించి తిరిగి ఉపయోగం లోనికి మీ తేవాలని పాషా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, ముత్యాల విశ్వనాధం, జిల్లా సమితి సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు, పేరాల శ్రీనివాస్, నలజాల సత్యనారాయణ, ఎస్ సుబ్బారెడ్డి, పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, సాధనపల్లి సతీష్, గా చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనస్సే, కొక్కిరేణి అశోక్, శ్రీను, మహేష్, శంకర్,పాల్గొన్నారు.

రైతు భీమా దరఖాస్తు చేసుకోండి

పెనుబల్లి : జూలై 23 (నిజం చెపుతాం) భూమి పాస్ పుస్తకాలు ఉన్న రైతులు రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఎడిఏ నరసింహారావు అన్నారు. మంగళవారం పెనుబల్లి లోని రైతు వేదిక లో జరిగిన వ్యవసాయ శాఖ సిబ్బంది తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28 జూన్ 2024 లో పాస్ పుస్తకం ఉండి 14 ఆగస్టు 1965 లో జన్మించిన రైతులు అర్హులు అని ఏడిఏ అన్నారు. రుణమాఫీ కి సంబంధించి రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు. రైతు బీమా వలన అకాల మృతి. ప్రమాదం, సహజ మరణం జరిగిన ఆ కుటుంబానికి ఐదు లక్షల భీమా వస్తుందని నరసింహారావు అన్నారు. రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, భూమి పాస్ పుస్తకం నకలు చూపించి నమోదు చేసుకోవాలన్నారు.ఆగస్టు రెండు లోపు మాత్రమే అవకాశం ఉన్నది అన్నారు.

భద్రాచలం రైల్వే లైన్ విస్మరించిన కేంద్ర బడ్జెట్

- పోలవరం నిర్వాసితులను పట్టించుకోని కేంద్ర బడ్జెట్.

భద్రాచలం జూలై 23 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం పరిగణలోకి తీసుకోలేదని, కేంద్రం వివక్షతో కూడిన రాజకీయ బడ్జెట్టు ప్రవేశపెట్టిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. గత అనేక బడ్జెట్లో అన్యాయం చేసినట్టుగానే, కేంద్ర బీజేపీ సారధ్యంలో ప్రవేశపెట్టిన ఈ మూడవ యూనియన్ బడ్జెట్ లో కూడా భద్రాచలం కొవ్వూరు రైల్వే లైను పట్టించుకోకపోవడం దురదృష్టమని, పక్షపాతానికి నిదర్శనం అని అన్నారు.అలాగే పోలవరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న నిర్వాసితుల గురించి ఎటువంటి స్పష్టమైన, నిర్దిష్టమైన హామీ లేకపోవడం నిర్వాసితులకు అన్యాయం చేయడమేనని అన్నారు. పోలవరానికి కొన్ని నిధులు కేటాయించడం స్వాగతించ తగిన పరిణామం అన్నారు. అలాగే పోలవరం జాతీయ ప్రాజెక్టుగా గతంలోనే నిర్ణయం జరిగిందనీ, ఆ నిర్ణయంలో భాగంగా కొన్ని నిధులను విడుదల చేయటం అర్హించదగ్గ పరిణామం. కానీ పోలవరం నిర్మాణంలో అత్యంత కీలకమైనటువంటి సమస్య పోలవరం పరిధిలో నిర్వాసితులుగా ఉన్న వారికి నష్టపరిహారం ఇవ్వటంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్టమైన హామీ ఇవ్వలేదని అన్నారు . ఈ సమస్యతో గతం నుండి పోలవరం నిర్వాసిత బాధితులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే పోలవరం బ్యాక్ వాటర్ వలన భద్రాచలం నియోజకవర్గం, పినపాక నియోజకవర్గం పరిధిలోని మండలాలు, గ్రామాలు ముంపుకి గురవుతున్నాయని, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం ఎటువంటి సూచనలు గాని, సలహాలు గాని పాటించలేదని అన్నారు. ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చర్చల సందర్భంగా భద్రాచలాన్ని ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ రాష్ట్రం భద్రాచలానికి అనుసంధానం చేసే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తామని వచ్చిన వార్తల్లో ఎటువంటి స్పష్టత లేదన్నారు.ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రెండు తెలుగు ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని ఆయన కోరారు. అలాగే ఈ బడ్జెట్ పేదలను కొట్టి పెద్దలకు పెట్టేదిగా ఉన్నదని విమర్శించారు.లాభాలన్నీ కార్పొరేట్ సంస్థలకు.భారాలన్నీ పేద, మధ్యతరగతి ప్రజానీకం పైన వేసేదిగా ఉన్నదని అన్నారు.విభజన చట్టంలో ఉన్న హామీలను పట్టించుకోలేదని విమర్శించారు. పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండో రాష్ట్రాల్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి ప్రయత్నాలను ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదనివిమర్శించారు.తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు బడ్జెట్లో నిధుల కేటాయింపుకి, పక్షపాతానికి ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు.

సత్తుపల్లి నియోజకవర్గం వర్గంలో ప్రతి ఇంటికి పథకాలు చేరవేస్తాము -దయానంద్

పెనుబల్లి, జులై 23(నిజం చెపుతాం)ఎన్నికల సమయం లోఇచ్చిన హామీలకు పరిమితం కాకుండా వానిటీ నిలబెట్టుకుంటూ ,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతి ఇంటికి చేరవేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్అన్నారు,మంగళ వారం దయానంద్ పెనుబల్లి మండలపరిధి లొ లంకపల్లి పరిసర ప్రాంత పొలాలు, లంకపల్లి ప్రాంతం లో వరి నాట్లు వేస్తున్న మహిళా రైతు కూలీలను కలుసుకొని వారి రోజు వారి పని వేతనాలు, కుటుంబ ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన తరువాత రాష్ట్ర%శీ% లో ప్రవేశ పెట్టిన గ్యారంటీ పథకాలుఅమలు చేస్తున్నామన్నారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎవరికి ఏ పథకం అందుతుందో, వాటి వల్ల గ్రామస్థాయిలో మహిళకు ఎటువంటి ఉపయోగాలు అందుతున్నాయి అని స్వయంగా ప్రభుత్వ లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు, లక్ష రూపాయలు రైతు రుణమాఫీ ప్రయోజనం గురించి అడిగి తెలుసుకున్నారు,త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు గురించి మహిళలకు వివరించారు,తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు అందిస్తుంద అని రైతులకు, రైతు కూలీలకు అన్ని విధాలా సహకరిస్తుంద అని తెలిపారు, కార్యక్రమం లొ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాల సంఘాలజె.ఎ.సి.ఆధ్వర్యంలో హలో మాల ఛలో ఢిల్లీ

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల మహాధర్నా

భద్రాచలం జూలై23(నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అన్ని మాల మరియు మాల ఉపకులాల సంఘాల ఐక్యతతో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జె.ఎ.సి. ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాము. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మరియు ఇతర రాజకీయ పార్టీల విధానంనుతీవ్రంగాఖండిస్తున్నాము.గతంలో జస్టిస్ రామచంద్రరాజు కమీషన్ నివేదిక మరియు ఉషా మెహర్ కమీషన్ నివేదికలను తిరస్కరిస్తూ 2004లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 5 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనము ఎస్సీ వర్గీకరణను కొట్టివేసి చారిత్రక తీర్పును ఇచ్చినది. ఇది ప్రపంచానికి విదితమే. 30 సంవత్సరాల తర్వాత రాజకీయ లబ్దికొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సాధ్యపడని ఎస్సీ వర్గీకరణ అంశంను భుజాన వేసుకుని ఎస్సీలను విభజించి రాజ్యాధికారణనకు దూరం చేయడానికి కుట్ర పన్నుతున్న రాజకీయ పార్టీలను మాలలు ముక్తకంఠంతో ఎస్సీ వర్గీకరణను ఖండిస్తూ మరియు వర్గీకరణకు మద్దతు తెలిపే రాజకీయ పార్టీలను హెచ్చరిస్తున్నాము.సామాజిక న్యాయం పేరుతో కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం 22% ఉన్న ఎస్సీలను విడగొట్టి విచ్ఛినం చేస్తే ఎస్సీలు బలహీనులు అవుతారనే అగ్రవర్ణకుట్రలను అర్థం చేసుకోలేని మాదిగ సోదరులు మాలలను మాత్రం శత్రువులుగా చూడడం శోచనీయం. ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ విధానాలను చూస్తుంటే అసలు ప్రభుత్వ సంస్థలను మొత్తంగా ప్రైవేట్ యాజమాన్యంకు ధారాదత్తం చేస్తున్న తరుణంలో, రాజ్యాంగం కల్పించిన హక్కులు రిజర్వేషన్లు ఎక్కడ ఉంటాయి విద్యా విధానం, పారిశ్రామిక రంగాలు, పరిపాలన వ్యవస్థ మొత్తం ప్రైవేట్ వ్యక్తుల మరియు సంస్థల చేతుల్లోకి మారుతుంటే మొత్తం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలు నిశ్చేష్టులై ఉన్న ఈ నాటి పరిస్థితులలో ఉన్న రిజర్వేషన్స్ కే దిక్కులేకుండా పోతుంటే వర్గీకరణను ఉసికొలిపి మన హక్కులను రాజకీయ పార్టీలు మరియు ప్రభుత్వాలు పక్కన పెడుతున్నాయి.కార్యక్రమంలోజయమ్మ రాణి సత్యవతి సామెలు, సుజాత అరుణ దేగల రాజు సుజాతరాణి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఏ ఎస్సై నుంచి ఎస్సైగా దారెల్లి బాలస్వామికి పదోన్నతి

బోనకల్: జులై 23 నిజం చెపుతాం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గత రెండు సంవత్సరాలుగా ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న దారెల్లి బాలస్వామి ఎస్సైగా పదోన్నతి పొందారు. పదోన్నతి పై ఎస్ఐ గా కొత్తగూడెం జిల్లాకు వెళు న్నట్లు అయన తెలిపారు. గత 41 సంవత్సరాలుగా పోలీస్ విధుల్లో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాలస్వామి స్వగ్రామం మండలానికి పక్కనే ఉన్న చింతకాని,తనకి పదోన్నతి కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి,జిల్లా పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.బి బాలస్వామి ఎస్సై గా పదోన్నతి పొందడం పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

మణుగూరు ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి కాంటాక్ట్ కార్మికుల నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలి

- ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు

జిల్లా ప్రతినిధి: జులై 23 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి కాంటాక్ట్ కార్మికుల నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కోట. సునీల్ కి మంగళవారం నాడు ఆసుపత్రి ఆవరణలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి గత నాలుగు నెలలుగా సంబంధిత కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని వేతనాలు అందక కాంటాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు, దీంతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఈపిఎఫ్ అమలు చేయాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా ఐదో తేదీ నాటికి సంబంధిత కాంట్రాక్టర్ చే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం వేతన బకాయిలు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని, యూనిఫామ్ కూడా ఇప్పించాలని,ఆసుపత్రి సూపర్డెంట్ ని కోరానని ఆయన కూడా సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికులు మణి, రమణ, రాణి, ప్రమీల, అన్నపూర్ణ, నాగమణి, హరిబాబు, ముత్తయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ లోవిద్యార్థినులకు నాసిరకం ఆహారం అందించడం పట్ల దయానంద్ సీరియస్

- నాసిరకం ఆహార పదార్థాలు,
- స్వయంగా పరిశీలించిన దయానంద్
- - బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాము

పెనుబల్లి, జులై 23(నిజం చెపుతాం పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం లో మహాత్మా జ్యోతి బాపూలే (బాలికల) తెలంగాణ వెల్ఫేర్ గురుకుల పాఠశాల లొ బాలికలకు నాసిరకం ఆహారం అందించడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ఆగ్రహంవ్యక్త పరిచారు ,వెంటనే బాధ్యులపై కఠిన చ్యర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ,మంగళవారం దయానంద్ లంకపల్లి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను, విద్యార్థినుల విద్యా విధానం ఆహార%శీ%, పరిశుభ్రత లను పరిలించిచారు, హాస్టల్ లో చిన్నారులను స్వయంగా కలుసుకొని రోజు వారి చర్య ప్రకారం ఆహారం అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా విద్యార్థినులు ఆహార నాణ్యత లోపాలు, నాసిరకం ఆహారం గురించి వివరించారు,గుడ్డు అందించటం లేదని, ఉప్మా, పులిహోర,చారు, సాంబారు, కూరలు నాణ్యత ఉండటం లేదు అని, చికెన్ టేబుల్ ప్రకారం ఇవ్వటం లేదు అనితెలిపారు,మధ్యాహ్న భోజనం ఆలస్యం గా అందిస్తున్నారు అని, నీళ్లు నీళ్లు గా వుండే మజ్జిగ అందిస్తున్నారు అని తెలిపారు,విద్యార్థిను ల సమాచారం ప్రకారం స్వయంగా గా కిచెన్ రూమ్ ను పరిశీలించగా నాణ్యత లేని కూరగాయలు ను, నాణ్యత లేని వంట సరుకులను పరిశీలించారు,కాంట్రాక్టర్ రాజు కు ఫోన్ చేసి మాట్లాడి, నాణ్యత లేని ఆహారంఅందిస్తున్నందుకు తీవ్రంగా మందలించారు, నివ్యావహారం,విద్యార్థి నుల పట్ల నిర్లక్ష్య వైఖరిని జిల్లా కలెక్టర్,రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తాననితీవ్రంగా మందలించారు,ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాఠశాలల విద్య,ఆహారం,భద్రత. విషయాలలో ఎంతో ఖర్చు చేస్తున్న తరుణంలో కాంట్రాక్టర్లు వారి నిర్లక్ష్య వైఖరితో, ఆర్థిక స్వలాభాలతో చిన్నారులకు ఆకలి కడుపు నింపుతున్నారని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చిన వారిని ఎవరినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు,గురుకుల పాఠశాలలో చదువుకొని హాస్టల్లో ఉండే చిన్నారులకు నాణ్యత లేని ఆహారం అందించిన సంఘటనలు నా మనసు ను కలిచివేసింది, మెస్ కాంట్రాక్టర్లు పాఠశాల చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించాలని లేని పక్షం లొ అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దయానంద్ వెంట కాంగ్రెస్ నాయకులు అలుగోజు చిన్న స్వామి, పసుమర్తి విశ్వనాథ్, బొర్రా కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ టు తెలంగాణకు మొండి చెయ్యి

- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ బిజెపి ఎంపీలు అంత వెంటనే రాజీనామా చేయాలి.
- బలహీన ప్రధానమంత్రి ఏపీ, బీహార్ సీఎం లకు భయపడి అధిక నిధులు.
- బిజెపి పక్షపాత వైఖరిని ఖండించండి.
- జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా

భద్రాచలం జూలై 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశ పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపినందుకు, విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ,మరియు అధిక నిధులు రాబట్టడంలో విపులమై నందుకు వెంటనే కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి బండి సంజయులతోపాటు బిజెపి పార్లమెంటు సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని దేవా డిమాండ్ చేశారు.దేశములో అన్ని ప్రాంతాలను రాష్ట్రాలను సమానంగా, సమపాళ్లలో చూడవలసిన దేశ ప్రధాని ఆర్థిక మంత్రులు ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భయపడి పదవి కాపాడుకోవడానికి, వారు కోరిన కోరికలు అన్నింటిని బడ్జెట్లో పెద్ద సంఖ్యలో నిధులు కేటాయిందాన్ని, విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడన్ని, బిజెపి రాష్ట్ర నాయకుల తెలంగాణ వ్యతిరేక వైఖరిని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామిక వాధులు అర్థం చేసుకోని ఖండించాలని, నిరసన తెలిపాలని ఆయన కోరారు.

నైపుణ్యానికి పెద్దపీట పేరుతో కార్పొరేట్ల అవసరాలను తీర్చే కుట్ర

- 3.06 శాతం నిధులు విద్యారంగానికి సరిపోవు
- ఉన్నత విద్యను అభ్యసించే వారికి 3 శాతం వడ్డీని ఎత్తివేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి.
- జిల్లా ఉపాధ్యక్షులుయస్. భూపేందర్

భద్రాచలం జూలై 23 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ రేపు జిల్లా వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్. భూపేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు విద్యార్థి లోకానికి తీవ్ర నిరాశ మిగిల్చాయనీ, యువతకు ఉపాధి, నైపుణ్యానికి పెద్ద పీట పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది, వృత్తి విద్యా కోర్సులను ప్రోత్సహించడం నూతన జాతీయ విద్యా విధానంలో భాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశంలో 1000 ఐటీఐ లను అభివృద్ధి చేసి, కోర్సుల కంటెంట్ కార్పోరేట్ అవసరాలకు తగ్గట్టుగా మార్చి,కార్పోరేట్ కంపెనీల సహకారంతో రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల మంది యువతను నైపుణ్యవంతులుగా చేసి ఉపాధి కల్పిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. 3 శాతం వడ్డీతో ఉన్నత విద్యను అభ్యసించే వారికి 10 లక్షల రూపాయలు, లక్ష మంది విద్యార్థులకు ఇ-వోచర్లు అందించనున్నట్లు చెబుతున్న ప్రభుత్వం రుణాలకు అర్హత సాధించేందుకు నిర్దిష్టమైన ప్రమాణాలేంటో తెలిపాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వారికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటి మంది యువతకు 500 టాప్ మల్టీ నేషనల్ కంపెనీలలో ఇంటర్నిప్ లకు సిఎస్ఆర్ నిధుల నుండి 5000 నెలవారీ స్టైఫండ్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని ఇది కార్పోరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను సమకూర్చే కుట్ర అన్నారు. ఉద్యోగాలే ఆర్థికాభివృద్ధికి పునాది అంటూనే ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ప్రైవేటును ప్రోత్సహించడం సరైంది కాదన్నారు.బడ్జెట్ కేంద్ర విశ్వవిద్యాలయాలు, ఐటీలు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ పూర్తిగా విద్యార్థులు, యువత భవిష్యత్తును కార్పోరేట్లకు తాకట్టు పెట్టే విధంగా ఉందన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్....

- తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



టేకులపల్లి జూలై 23 (నిజం చెబుతాం న్యూస్)పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అన్నారు. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను , విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్పదేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు.ఆహార ఉత్పత్తి ధరలు3.8 నుండి7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్ లో ఆహార భద్రతకు 2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లో 2000 వేల కోట్ల రూపాయలు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తేఆహార భద్రతను పూర్తిగావిస్మరించినట్టుగా ఉందన్నారు.నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారంరైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు.గ్రామీణ ప్రాంతంలో70% గా ఉన్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్లో 86 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, ఈ సంవత్సరం కూడా86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉపాధి హామీకిరెండు లక్షల కోట్లరూపాయలుకేటాయించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటిప్రతిపాదనలు బడ్జెట్ లో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వృద్ధులు వితంతువులు, వికలాంగులకు 96 00కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించిన ప్రభుత్వం స్వల్పంగా 9652 కోట్ల రూపాయలుకేటాయించిందన్నారు.విద్య,వైద్యానికి నిధుల కేటాయింపుల విషయంలోనిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కిందగత సంవత్సరం 54 వేలకోట్లు కేటాయించారని, ఖర్చు మాత్రం 32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏళ్ల తరబడి వరద పడుతున్న సుందరయ్య నగర్, వినాయక నగర్,మరో 6 కాలనీలు

- వరదలు వస్తే తప్ప అటువైపు చూడని పాలకులు ,అధికారులు
- ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వేలాదిమంది ప్రజలకు అవస్థలు
- వారి కష్టాలు ఎవరికి పట్టేను?
- ఇకనైనా పాలకులు సింగరేణి యాజమాన్యం పట్టించుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జూలై 23:నిజం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నెలా కాదు %%రెండు నెలలు కాదు.. సంవత్సరం కాదు రెండు సంవత్సరాలు కాదు%% ఏళ్ల తరబడి వర్షాకాలం వచ్చిందంటే చిన్న పెద్ద తేడా లేకుండా గజ,గజ వణకాల్సిందే. వందల కోట్ల రూపాయల ఆదాయం పొందుతూ మణుగూరు సింగరేణికి మాత్రం వీరి కష్టాలు పట్టవు. మణుగూరు పట్టణంలో ని సింగరేణి ఉపరితల గనుల మూలంగా వర్షాకాలం వేలాది ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు.మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలోని విప్పల సింగారం,మెదర బస్తీ, గాంధీ నగర్,పైలట్ కాలనీ, వివేకానంద నగర్ సుందరయ్య నగర్,వినాయక నగర్ భగత్ సింగ్ నగర్,కాళీ మాత ఏరియా ఈ ప్రాంతాలకు వర్షాకాలం వచ్చిందంటే గజగజ వణకాల్సిందే. మణుగూరు సింగరేణి ఉపరితల గనుల నుంచి వచ్చే వరద నీరు సింగారం చెరువులో చేరుతుంది. ఆయా ఓసీల నుండి అధిక ప్రవాహం రావడంతో ప్రతి సంవత్సరం చెరువు తెగడం అక్కడి నుండి వరద నీరు మణుగూరు పట్టణంలోని ఫైర్ స్టేషన్ లో కి మరియు ప్రధాన ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. ఈ సమస్య గత కొన్ని సంవత్సరాల నుండి ఉన్న పట్టించుకునే నాథుడు మాత్రం కరువయ్యారు. ఈ వరదలతో ఆయా ప్రాంతాలలో వృద్ధులు పిల్లలు మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇళ్లలోకి నీళ్లు చేరడంతో ప్రతి సంవత్సరం లక్షల్లో నష్టం వాటిల్లుతుంది. అలాగే నీరు నిల్వ ఉండడంతో అంటివ్యాధుల భారిన పడుతున్నారు. వేలాదిమంది ప్రజలు అవస్థలు పడుతున్న అందుకు కారణమైన సింగరేణికి మాత్రం ఎలాంటి సోయి లేకుండా పోయింది. మండల అధికార యంత్రాంగం మాత్రం వర్షాలు కురిచే సమయంలో చూపిన హడావుడి అనంతరం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే వారి కష్టాలు దేవుడు ఎరగాల్సిందే. ఇకనైనా పాలకులు దృష్టి సారించి ఆ యా కాలనీలోకి వరద ప్రవాహం రాకుండా కరకట్ట నిర్మాణం చేపట్టాలని మణుగూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు సింగరేణి అధికారులు ఎలా స్పందిస్తారో ఎదురుచూడాల్సిందే.

ఇంటర్నేషనల్ కరాటే పోటీలో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

MASTER KESHAV SHOTOKAN KARATE ACADEMY, INDIA
マスターケシャフ松涛館空手アカデミー、インド
Affiliated to: ACADEMY OF OKINAWA MARTIAL ARTS INTERNATIONAL
Approved by: KARATE ASSOCIATION OF INDIA
Recognized by : Govt. of India (Ministry of Youth & Sports Affairs)
Certificate Of Official Recognition Of Dan Grade
Certificate No: 00184
Date: 21.07.2024
This is to certify that
G. RISHIKA
Has in recognition of his / her achievements in Karate - do been recognised as a SHODAN and include into the records of the
MASTER KESHAV SHOTOKAN KARATE ACADEMY, INDIA
Sri Suman Talwar Chairman MASTER KESHAV SHOTOKAN KARATE ACADEMY
Hanshi. Benedict Raymond Gabriel
V. Keshav Goud Founder & Director MASTER KESHAV SHOTOKAN KARATE ACADEMY
Incharge Instructor MASTER KESHAV SHOTOKAN KARATE ACADEMY

జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జూలై 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారం శ్రీ చైతన్య పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రిషిక మణుగూరు కి చెందిన కే పద్మ అనే మాస్టారు దగ్గర కరాటే నేర్చుకుని ఆదివారం హైదరాబాదులో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీలో మొదటి బహుమతిని అందుకున్నారు అదే పాఠశాలకు సంబంధించిన రక్షిత్ అనే విద్యార్థి ద్వితీయ బహుమతిని అందుకున్నాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి పోటీలలో కూడా ముందుంటారని దానికి కావలసిన అవగాహన మా ఉపాధ్యాయులు అందిస్తారని ఈ కాలంలో ఆడపిల్లలకి కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని దాని యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఇంకా ఇలాంటి బహుమతులు మరెన్నో గెలుచుకోవాలని ఈ సందర్భంగా ట్రోఫీ బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఎకడమిక్ డీన్ ఎం నరేష్ సి బ్యాచ్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

కామన్ సర్వీస్ సెంటర్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ

టేకులపల్లి జూలై 23(నిజం చెబుతాం న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో కామన్ సర్వీస్ సెంటర్లు ప్రతి గ్రామంలో గాని పట్టణంలో గాని ఇంతకీ ముందు నుంచే నడుస్తున్నాయి. సరైన ఆదరణ లేక సెంటర్లు నడవక చాలా మంది ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు. వి ఎల్ ఈ మిత్రుల కుటుంబాల పోషణ భారమైన పరిస్థితి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టి సారించి రాష్ట్రానికి సంబందించిన ఆన్లైన్ సేవలు వి ఎల్ ఈ లకు కేటాయించి మా వి ఎల్ ఈ ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ఉంటారని తెలియ పరుస్తూ వారి కుటుంబాలకి న్యాయం చేస్తాను. కామన్ సర్వీస్ సెంటర్ వి ఎల్ ఈ ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. సిఎస్సి లో రాష్ట్ర సర్వీసులు అనుసంధానం చేసే విధంగా రాష్ట్ర కమిటీ భాగస్వామ్యంలో ముందుకు వెళ్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కామన్ సర్వీస్ సెంటర్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ తెలిపారు.

కేంద్ర బడ్జెట్లో బిజెపి. తెలంగాణ ప్రభుత్వం కి ఆశాజనకంగా లేదు

- మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావులి

బోనకల్ జూలై 23 నిజం చెపుతాంతెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మరోసారి గుండు సున్నా దక్కింది16 స్థానాలు ఉన్న ఏపీ, బిహార్‌కు నిధులు దక్కాయి తెలంగాణలో మాత్రం ఏం జరిగిందో ప్రజలు గమనించాలిఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు మాకు బాధలేదు సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటున్నాం.కానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధాకరం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపేరు చెప్పారు కానీ..తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు. తెలంగాణ కు "గాడిద గుడ్డే" అన్న చందంగా కేటాయింపులు ఉన్నాయని కలకోట సొసైటీ చైర్మన్ లి కర్నాటి రామ కోటేశ్వరరావులి కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోదీకి ఆదాని ,అంబానీ ల మీద ఉన్న ప్రేమ "తెలంగాణ" పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని బదులిచ్చారు....

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నిజం న్యూస్) రేవల్లి మండలం జులై 23 బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా నాయకుడు వనపర్తి నియోజకవర్గం ముద్దుబిడ్డ శ్రీ గౌరవనీయులు తుడి మెగా రెడ్డి ఎమ్మెల్యే గారి సౌజన్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పరిశ రాములు, రామకృష్ణ, పగుడాల రవి, కాసిం, గ్రామ యూత్ అధ్యక్షులు రాజేష్, సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరిగింది. లబ్ధిదారులు నరసమ్మ ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఊర్కొండ మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

ఊర్కొండ న్యూస్ జులై 21 నిజం చెబుదా నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. మండలంలోని వివిధ గ్రామాలలో పాత ఇల్లు పాత గోడలు కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుకముందే ఉరుకొండ మండల ప్రజలు ముందస్తుగా సాధ్యమైనంత వరకు అప్రమత్తంగా ఉండాలని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు మనోహర్ రెడ్డి అన్నారు. ఉరుకొండ మండల ఉరుకొండ పేటలో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. పాత ఇండ్లలో పాత గోడల వద్ద ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆ యొక్క గ్రామాలకు సంబంధించిన రైతు వేదిక లో ఉండాలని సూచించారు

కోటిలింగాల వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించిన జడ్పీ డిప్యూటీ సీఈఓ

వెల్గటూర్ జులై 23(నిజం చేపుతాం) వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామం లో స్థానిక తహసీల్దార్ శేఖర్ తో కలిసి గోదావరి ప్రవాహాన్ని పరిశించిన జడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్ నీటి ఉధృక్తిత దృష్ట గోదావరి పరివాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు ఎవరు కూడా చేపలు పట్టేందుకు వెళ్లకూడదని సూచించారు. అనంతరం శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఇట్టి కార్యక్రమాల్లో ఆర్.ఐ రాజేశ్వరి,అర్చకులు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

భూములు కొనేముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- సిర్గాపూర్ ఏస్ ఐ వెంకట్ రెడ్డి

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జులై 23(నిజం చెపుతాం)సిర్గాపూర్ మండలము లో ఎక్కడో గుట్టల మీద ఉన్న భూమి నీ,పనికి రాని భూమినీ , ప్రాజెక్టు లో మునిగినా భూములకు ఉన్న పట్టా పాస్ బుక్కు ద్వారా మధ్యవర్తులు,దళారులు,గ్రామ మనిషి ఒక టీం గా ఎర్పడుతారు.ఎవరైనా కొనడానికి వచ్చినపుడు కొనేవారితో పట్టదారుడు హాస్పిటల్ లో ఉన్నాడు అర్జంట్ గా డబ్బులు అవసరం ఉన్నవి అని నమ్మిస్తారు, తర్వాత రోడ్ పక్కన ఉన్న భూమినీ చూపించి ఇదే భూమి అని ఇదే సర్వే నంబర్ అని చెప్పుతారు మరియు పక్క భూమి వాళ్ళు కూడా డమ్మి వాళ్ళను ఉంచుతారు, సర్వే కూడా చేస్తున్నట్లు నటిస్తారు.బయట హైదరాబాద్ , వివిధ జిల్లాల నుండి కొనడానికి వచ్చినవారిని రోడ్ పక్కనే ఉంది. తక్కువకు వస్తుంది అని చెప్పి అంత డమ్మీ వాళ్ళతో మాట్లడిస్తారు.మరియు ఓనర్ కి అర్జంట్ ఉంది అని తొందరగా డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తాం అని చెప్పుతారు. మరియు ఆ టైమ్ లో ఓనర్ నీ పరిచయం చేయరు కొన్ని డబ్బులు ఓనర్ కి ఇచ్చి పంపించేస్తారు. అది నమ్మి కొనేవారు వాళ్ళు మాయ లో పడి డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని తీరా ప్లేస్ మీదకు వెళ్ళేసరికి మాది అని అసలు పట్టదారుడు వస్తాడు. అమ్మిన భూమి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో ఉన్న భూమి లేదా గుట్టల మీద పనికి రాని భూమి ఉంటది. గతం లో సిర్గాపూర్ పి ఏస్ లో కేసు కూడా నమోదు అయింది. సిర్గాపూర్ మండలము లో ఎవరైనా బయటనుంచి భూమి కొనడానికి వస్తె ఫిజికల్ గా ఉన్న భూమి రెవెన్యూ రికార్డు లో ,మ్యాప్ లో కరెక్ట్ ఉందా! మధ్యవర్తులను కాకుండా గ్రామం లో వ్యక్తుల ద్వారా తెలుసుకోవాలి, టిపన్ కూడా చెక్ చేసుకోవాలి.చుట్టూ బౌండరీల సర్వే నెంబర్లు కూడా తెలుసుకోవాలి. అన్ని తెలుసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని విజ్ఞప్తి చేస్తున్నాము అని ఏస్ ఐ తెలిపారు..

రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్.

కల్వకుర్తి తలకొండపల్లి జులై 23 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం):-తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదలు పెట్టానున్న రైతు బీమా పథకం లో భాగంగా ఈ నెలాఖరి 30 - 08-2024వ తేదీ లోగా అర్హులైన రైతులందరూ రైతు భీమా కోసం నమోదు చేయించుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్ తెలిపారు.అర్హులైన రైతులు రైతు బీమా పథకానికి కావాల్సిన వివరాలు :- (1) తేదీ 14-08-1965 నుండి14-08-2006 వరకు పుట్టిన వారై ఉండాలి.(2) తేదీ 28-06-2024 లోపు పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు.(3) 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన, మరియు కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు.(4) ఇదివరకు రైతు భీమా నమోదు చేయని రైతులు,వారి యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు నామిని పేరు నామిని ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు బీమా నమోదు చేయించుకోవాలి.

బిసి డిక్లరేషన్ పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందే

- ఓబిసి మండల అధ్యక్షులు సంగోజు బ్రహ్మచారి.

- మండల పార్టీ అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు డిమాండ్.

నిజం చెప్తాం జులై 23(ఊరుకొండ) ఉరుకొండ మండలంలోని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో ఊర్కొండ మండల తాహసిల్దార్ కు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ పెరుమీద ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎమ్మార్వో కు ఓబీసీ మండల అధ్యక్షులు సంగోజు బ్రహ్మచారి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో బాగంగా కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పెరుతో మీరు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలకు దిక్కులేదని ఋణ మాఫీ పేరుతో రైతులను మోసం చేసేందుకు మరొక్కసారి ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. వెంటనే రైతులకు రైతు భరోసా చెల్లించాలని కోరారు. అదే విధంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా ను రైతులకు వర్తించేలా చెయ్యాలని ఆలస్యమైతే కటాఫ్ టైమ్ ఐపోతుంది అని కాబట్టి ఆగస్టు 15వరకే పంటల బీమా కటఫ్ టైమ్ ఉంది కాబట్టి తొందరగా పంట సర్వే చేయించి భీమా అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివ,బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు శివ శంకర్, బీజేవైయం మండల అధ్యక్షులు గణేష్, భూత్ అధ్యక్షులు లక్ష్మణ్,పయ్యావుల శ్రీకాంత్, ఆవుల ముత్యాలు, జంగయ్య, మరియు సందీప్, గోపి, కొమ్ము శ్రీను, బండి మల్లేష్, లక్ష్మణ్ కుమార్, కిట్టు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్కేసర్ గవర్నమెంట్ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్ పోట్రు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23,(నిజం న్యూస్)మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకి ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ (తెలంగాణ వైద్య విధాన పరిషత్ (పీ హెచ్ సి)ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు చైర్-పర్సన్ ముల్లి పావని కమీషనర్ యం.డి సాబేర్ అలీ కలిసి అకస్మిక తనిఖీ చెయ్యడం జరిగింది. ఆసుపత్రిలోని అన్ని వార్డు లను, ప్రతి ఓపిలను, ల్యాబ్, ఐ సియూ యూనిట్, ఆక్సిజన్ యూనిట్, ఎక్స్ రే, ప్రసూతి రూమ్, ప్రత్యేక నవజాత శిశు కేంద్రం, సునిశితంగా పరిశీలించి, అక్కడ పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య సదుపాయాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నయి. ఈ ప్రాణంతరకరమైన డెంగ్యూ మలేరియా వ్యాధులు దోమల వల్ల వస్తాయి. జ్వరం, జలుబు, తలనొప్పి లాంటి లక్షణాలు ఉంటె నిర్లక్ష్యం చెయ్యకుండా వెంటనే డాక్టర్ ని సంప్రదించండి. వాటి నివారణ తమ ఇంటి పరిసరాల్లో ఎక్కడ మురికి నీరు నిలవకుండా చూసుకోండి. తమ ఇంటి పరిసరాల్లో పిచ్చి మొక్కలను శుభ్రం చేసుకోండి. తొట్లు, పుల కుండీలు, పాత బకేట్లులో నీరు లేకుండా చుడండి శుభ్రం చేసుకోండి. పడుకునేటప్పుడు మస్కిటో కాయిల్స్ వేపరైజర్లు వాడండి. దోమకాటుకు గురి కాకుండా చూస్కోండి. పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోండి. దోమల వ్యాప్తిని అరికట్టండి అంటూ మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ . టి రఘునాథ్ స్వామి తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఘటకేసర్ సూపరింటెండెంట్ కొట్య నాయక్ ఘట్కేసర్ మండల రెవెన్యూ అధికారి ఘట్కేసర్ ఎంపీడీఓ హాస్పిటల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,

బి.యన్ రెడ్డి నగర్, జూలై 23,(నిజం న్యూస్) మంగళవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ ని జిహెచ్ఎంసి క్యాంపు కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఉప్పల్ డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23,(నిజం న్యూస్)ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే మంగళవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ శ్రీరమణపురం కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈఈ నాగేందర్ వాటర్ వర్క్స్ అధికారి రజనీకాంత్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.శ్రీరమణపురం కాలనీ లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కొత్త తాగునీటి పైపు నిర్మాణం పనులు చేయిస్తున్నారు. తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులతో పాటు సీసీ రోడ్డు పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో శ్రీరమణపురం కాలనీ అధ్యక్షులు రాములు రాఘవేందర్ ,సాయిలు లూకాస్ ,సత్తి రెడ్డి సందీప్పొక్క సురేష్ , సీతారామ శర్మ నరసింహారెడ్డి బాబురావు సురేష్ యాదగిరి పాండు సాయిబాబా శ్రీనివాస్ సంతోష్ సోమశేఖర్ అప్ప యాదమ్మ శ్యామల మల్లమ్మ నక్షత్రమ్మ పావని వెంకట్ పాతర్కర్మ తదితరులు పాల్గొన్నారు

సిపిఐ శిక్షణా తరగతులను విజయవంతం చేయండి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 23, (నిజం చెబుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఆగస్టు 4 5 తేదీల్లో సిపిఐ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపఐ జిల్లా నాయకులు వై ఓమయ్య, కె రాజన్న రంజిత్, నర్సింగ్ రావు, ఆనంద్ పాల్గొన్నారు.

దేశం అభివృద్ధే లక్ష్యంగా మోడీ 3.0 మొదటి బడ్జెట్

కల్వకుర్తి జులై 23 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం):- వికసిత్ భారత్ నిర్మాణమే ధ్యేయంగా ప్రతి ఒక్కరికీ ఉపాధి, అంత్యోదయ అభివృద్ధే లక్ష్యంగా మోడీ 3.0 మొదటి బడ్జెట్ అని పద్మ అనిల్ ముదిరాజ్ బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ పెద, మధ్య తరగతి ప్రజలకు పెద్దపీట.మహిళ, రైతు, నిరుద్యోగ యువతకు అండగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్.గ్రామీణాభవృద్ధికి మరింత ఉతం.ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించాలని పిఎం - అవాస్ యోజన పథకానికి భారీ ఎత్తున నిధులు కేటాయించినందుకు మోడీ కి కృతజ్ఞతలు.కేంద్రంలో ఎన్డీయే నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వారికి పన్ను ఆదా ప్రకటించింది. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్.సబ్ కే సాథ్ సబ్ కా వికాస్ లో భాగంగా పేదలను శక్తివంతం చేయడం, రైతుల ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేదల కోసం: 1 కోటి పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలను తీర్చడ.

రాత పరీక్ష లేకుండానే కొలువు

నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి సిద్ధిక్ జులై 23 (నిజం చెపుతాం):- గ్రామీణ డాగ్ సేవ (జి.డి.ఎస్) శాఖ విభాగంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు రాత పరీక్ష లేకుండా కొలువులకు భర్తీ చేస్తామని 10వ తరగతి మార్కుల మెరిట్‌తో ప్రభుత్వ ఉద్యోగం చేసుకునే అవకాశం వచ్చింది అని గ్రామీణ డాక్ సేవక్ (జి.డి.ఎస్) ఒక ప్రకటన లో వెలువడింది. దేశ వ్యాప్తంగా 44228 ఖాళీలున్నాయి. అవకాశం వచ్చిన వారు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్ హోదాలతో విధులు నిర్వర్తించవచ్చు. పోస్టును బట్టి రూ.15,000కు తగ్గకుండా రూ.20,000 జీతం పొందవచ్చు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఉద్యమకారులను ఆదుకోండి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23,(నిజం న్యూస్) తెలంగాణ ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహచర మంత్రులకు పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వడం చాలా సంతోషమని రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్ అన్నారు, అలాగే తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం కష్టపడిన ఉద్యమకారులను కమిటీ వేసి వారిని గుర్తించి, 250 గజాల స్థలమును పింఛను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా గరిక సుధాకర్ విజ్ఞప్తి చేస్తున్నారు,

కాప్రా గాంధీనగర్ లో ఫలహారం బండి ఊరేగింపు కు హాజరైన మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23,నిజం న్యూస్) బోనాలను పురస్కరించుకొని సత్యనారాయణ ,అద్వర్యం లో ఫలహారం బండి ఊరేగింపు లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,మల్ల రెడ్డి ,బాబు రావు ,రాకేష్ ,పూర్ణ యాదవ్ ,పవన్ శ్రీహరి ,విట్టల్ నాయక్ , లింగం , అజీజ్ ,భూపాల్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,శివ,సురేందర్ రెడ్డి ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు

ప్రజలతోనే పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లాప్రతినిధి, జూలై 23, (నిజం న్యూస్)ప్రభుత్వ పథకాలు అందక కొందరు... నెలల తరబడి పరిష్కారం కానీ పనులతో మరి కొందరు... సర్కార్ సాయం కోసం ఇంకొందరు... సమస్యలేవైనా గీ పని చేసి పెట్టు బిడ్డా అని వచ్చిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా. ప్రజా సమస్యలను ప్రతి రోజూ పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా. ప్రజా పాలనలో సత్వరమే సమస్యల పరిష్కారం కోసం నిత్యం మీతోనే ఉంటానని మరోసారి మాటిస్తూ... సీఎం రేవంతన్న సహకారంతో ముందడుగు వేద్దాం అని అన్నారు,

నిజామాబాద్ జిజిహెచ్ ను సందర్శించిన ప్రత్యేక కేంద్ర బృందం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 23, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మంగళవారం ప్రత్యేక కేంద్ర బృందం సందర్శించారు. కేంద్రం నుంచి వచ్చిన డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 185 క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రాలలో నిజామాబాద్ ఒకటని గాలి ద్వారా సంక్రమించే వ్యాధులలో ప్రధానంగా క్షయ(టి. బి) ముఖ్యమైనదని దానిని నిర్మూలించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రతిమరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికుల బదిలీలు ఆపాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 23, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ నిజామాబాద్ నగరపాలక సంస్థ లో పారిశుద్ధ్య విభాగంలో పనిచే స్తున్న కార్మికుల బదిలీల పేరుతో ఆందోళన గురిచేస్తున్నారని ఆ ప్రయత్నాన్ని ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నర్సింగరావు, నరసయ్య, ఒడ్డెమ్మ, చిన్న సాయమ్మ, రజిని, రాజేందర్ పాల్గొన్నారు.